ఆదివారం

వార్త

4 డిసెంబరు 2016



గానమే యోగముని..

సంగీతాన్ని శ్వాసించి.. స్వరాన్ని శాసించి!

తారాతీరం

న్యూ ఇయర్ ప్లాన్స్ రెడీ



మహేష్‌బాబు, కుటుంబానికి ఏ స్థాయిలో ఇంపార్టెన్స్ ఇస్తారో చూస్తుంటే ఏ స్టార్‌కైనా ఆశ్చర్యం వేయకమానదు. ఇయర్ అంటే వెకేషన్స్, టూర్లు, ఎంజాయ్‌మెంట్స్ కంపల్సరీ. ఈసారి ఎక్కడికో తెలుసా? కొత్త ఏడాదిలో భార్య నమ్రత, కొడుకు గౌతమ్, కూతురు సితారతో కలిసి టూర్ వెళ్తున్న మహేష్ ఈసారి యూకె ట్రిప్ ప్లాన్ చేశారట! లండన్‌తోపాటు పలు కంట్రీస్ చుట్టేయనున్నారట. క్రిస్మస్ నాటికి లండన్ చేరుకోనున్న మహేష్ న్యూ ఇయర్ డే కంప్లీట్ అయ్యేవరకూ అక్కడే ఉంటారట.. తిరిగి వచ్చీరాగానే మురుగదాస్‌తో తీస్తున్న మూవీని ఫినిష్ చేసే పనిలో దిగిపోతారు.

కోరిక తీరింది



తెలుగులో 'అవును', 'సీమటపాకాయ్' చిత్రాల్లో గుర్తింపు తెచ్చుకుని, మంచి నటిగా ప్రశంసలందుకున్న హీరోయిన్ పూర్ణకు ఇప్పటివరకు కెరీర్ మామూలుగానే సాగుతోంది. ఆమె తాజాగా ఎవ్వరూ చేయలేని ఓ పెద్ద సాహసం చేసింది. కమెడియన్ శ్రీనివాస్‌రెడ్డి హీరోగా నటించిన లోబడ్జెట్ చిత్రం 'జయమ్ము నిశ్చయంబురా'లో హీరోయిన్‌గా నటించింది. పూర్ణకు ఓ అద్భుతమైన అవకాశాన్ని సాధించిపెట్టింది. ఆమెకు చిన్ననాటినుంచి అరవింద్ స్వామి అంటే భలే ఇష్టమట. కానీ ఆయన సినిమాలు చేయటం మానేశాడని తెలిసి బాధ పడ్డదట. కానీ తాజాగా ఆమెకు, ఆయన హీరోగా నటిస్తున్న ఓ చిత్రంలో అరవింద్ స్వామి భార్యగా నటించే అవకాశం వచ్చింది. దాంతో ఆమె ఆనందంతో మునిగి తేలుతోందట. తమిళ దర్శకుడు నిర్మలకుమార్ దర్శకత్వంలో 2014లో వచ్చి హిట్టయిన 'శత్రజ్ఞ వెట్టై'కి సీక్వెల్ అరవింద్ స్వామితో రూపొందుతోంది.



బబ్లీ బ్యూటీకి కీలకం

మంచు మోహన్‌బాబు పెద్ద కుమారుడు మంచు విష్ణుతో హన్సిక 'లక్కున్నోడు' చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. అతడితో మూడోసారి జత కడుతోంది. ఇంతకు ముందు ఆమె విష్ణు సరసన 'దేనికైనా రెడీ', మంచు ఫ్యామిలీ చిత్రం 'పాండవులు పాండవులు తుమ్మెద' చిత్రాల్లో కలిసి నటించింది. దీంతో 'దేనికైనా రెడీ' మంచి హిట్ అయింది.. ఇపుడు లక్కున్నోడులో కూడ హన్సిక నటించటంతో వీరిద్దరి కెమెస్ట్రీ బాగానే వర్కవుట్ అయినట్టు కన్పిస్తోంది. ఈ చిత్రం విజయం విష్ణుతోపాటు హన్సికకు కూడ ఎంతో కీలకంగా మారిందని అంటున్నారు.



వాళ్లు గుర్తుంచుకుంటారు

టాలీవుడ్ బ్యూటీస్‌లో రెజీనాకి స్పెషల్ గుర్తింపు ఉంది. తాజాగా రెజీనా హాట్ ఫొటో షూట్ చేసేసింది. తన అందాలను వేడివేడిగా కెమెరా ముందు వడ్డించేసింది.. ఇదిలా ఉండగా ఆమె ఆశ్చర్యకరమైన వ్యాఖ్యలు చేసింది.. 'వారానికో అమ్మాయి పరిచయం అవుతూ ఉంటుంది. అందుకే హీరోయిన్స్‌ను తెలుగు ఆడియన్స్ తొందరగా మర్చిపోతారు. అదే తమిళ్‌లో టాలెంట్‌ను గుర్తు పెట్టుకుంటారు' అంటూ దారుణమైన స్టేట్మెంట్స్ ఇచ్చింది రెజీనా..

కె.సురేష్ బాబు

ఆదివారం వార్త

4 డిసెంబరు 2016

మంచి ముత్యాలు

మానవత్వంలేని మేధస్సు కంటే, మేధస్సు లేని మానవత్వం ఎంతో మంచిది.
రస్సెల్

విషయ విశేషం



శ్రేషు

సమకాలీనాంశంపై చక్కని కవర్ కథనం..

నవంబరు 20 వార్త ఆదివారం అనుబంధంలో ప్రచురించిన ముఖచిత్ర కథనం 'నోట్లు-పాట్లు..నకిలీకి చెక్' ప్రస్తుతం దేశమంతా ఎదుర్కొంటోన్న సమస్యను చక్కగా చర్చించింది. నిజమే, నోట్ల రద్దువల్ల సామాన్యులు బాధలుపడుతుంటే నల్ల ధనస్వాములు మాత్రం హాయిగానే ఉన్నారు. గతంలో నోట్లరద్దు ఉదంతాలను తెలియజేశారు. అలాగే ఏఏ నోట్లను ఎప్పుడు ప్రవేశపెట్టారో తెలుసుకోగలిగాం. నకిలీనోట్లు విదేశాలనుండి ఎలా చేరుతున్నది, ఎక్కడెక్కడికి చేరుతోందో తెలుసుకున్నాం. నల్లధనాన్ని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తి సఫలత సాధించినప్పుడే సామాన్యులు ఊపిరిపీల్చుకుంటారు.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం; డి.వినయ్, విజయవాడ; కె.రమ, కడప.

అంతులేని నోట్లపాట్లు..

నవంబరు 20 వార్త ఆదివారం అనుబంధంలో 'నోట్లు-పాట్లు..నకిలీకి చెక్' వ్యాసం చదివాము. మోడీ తొందరపాటు నిర్ణయం వల్ల మధ్య తరగతి, పేద ప్రజానీకం పడిన, పడుతున్న పాట్లు అంతులేకుండా ఉన్నాయి. నా అనుభవంలోనే అటువంటి పరిస్థితి ఎదురైంది. నవంబర్ 18న మా మనవరాలి వివాహం నిర్ణయించారు. అదే సమయంలో కరెన్సీ కష్టాలు. ఎన్నో ఇబ్బందులకు గురయ్యాం. ఎందరో అభాగ్యులు ఆత్మహత్యలకు లోనుకావటం, గుండెపోట్లతో మరణించడం కడు హృదయ విదారకం. జనం పనిపాటలు మానేసి బ్యాంకుల వద్ద, ఎటిఎమ్‌ల వద్ద పడిగాపులు పడవలసిరావడం శోచనీయం. **-కైప నాగరాజు, అనంతపురం.**

చక్కటి సంచిక..

నవంబరు 20 వార్త ఆదివారం అనుబంధంలో 'భావవీచిక' వేదన-వేడక..చేదు నిజాన్ని కళ్లకు కట్టింది. సంఘీభావం ఆదర్శప్రాయంగా ఉంది. కవర్‌స్టోరీ నోట్ల రద్దు అంశంపై పాఠకులకు అవగాహన కలిగేలా వివరంగా తెలియజేశారు. వెల్లూరు కోట విశేషాలు అలరించాయి. 'అమ్మ'కం..కథాకర్త తంగిరాల చక్రవర్తికి అభినందనలు. కార్టూన్స్ భలేనవ్వించాయి. డా.సినారె కవిత భావగర్భితంగా ఉంది. చిత్రభారతిలో అజయ్‌దేవగణ్ గురించి విలువైన విషయాలు తెలియజేశారు. 'ఇదోరకం ప్రేమకథ'లో అదోరకం నూతనత్వాన్ని రంగరించిన రచయిత్రికి అభినందనలు.రాగద్వేషాలెరుగని తరులు..ఆర్టికల్ చెట్లు మనకు చేస్తున్న సేవ గురించి చక్కగా తెలియజేసింది. లక్కీనాట్ బ్రిడ్జి ఎంతో ఆసక్తికరంగా ఉంది. బ్యాక్ కవర్ ఆహ్లాదకరంగా ఉంది.


-నేమాన సుభాష్‌చంద్రబోస్, విశాఖపట్టణం; డా.శివభూషణం, కర్నూలు.


భావ వీచిక




నగదు రహితానికి నాంది..

నోట్లు లేక పాట్లు పడుతోన్న ప్రజానీకం ఇప్పుడు నగదురహితంవైపు దృష్టి సారించవలసిన సమయం ఆసన్నమైంది. మొట్టమొదటగా గోవా డిసెంబరు 31 నుంచి నగదు రహిత రాష్ట్రంగా మారనుంది. త్వరగా పాడైపోయే కూరలు, చేపలు, మాంసం వంటివి నగదులేకుండా కొనుక్కోవటమెలాగా అని బాధపడనక్కర్లేదు. మొబైల్ ఫోన్లో బటన్‌ను నొక్కితే చాలట. కొనుగోలు వ్యవహారం ముగిసిపోతుంది. కాబట్టి మనీ పర్స్ దగ్గరుంచుకోవలసిన అవసరంకానీ, పట్టుకెళితే జేబు దొంగలు కాజేస్తారన్న బెంగకానీ ఇకపై ఉండవన్నమాట. మొబైల్ ఫోన్ ద్వారానే తమ బ్యాంక్ అకౌంట్‌నుంచి కొనుగోళ్లకు డబ్బు చెల్లించవచ్చు. స్వైప్ మెషిన్లు లేని చిన్న వ్యాపారుల వద్ద కొనుగోళ్లుచేసినప్పుడు ఇలా మొబైల్‌నుండే డబ్బు చెల్లింపు చేయవచ్చు. సదుపాయం ఉన్న పెద్ద షాపుల్లో, మాల్స్‌లో ఎటిఎమ్, క్రెడిట్ కార్డ్ల స్వైపింగ్ మామూలుగానే కొనసాగుతుంది. నగదురహిత చెల్లింపుల విషయమై ప్రజలను చైతన్యపరిచేందుకు గోవాలోని మపుస, పనాజీలలో అవగాహన కార్యక్రమాలను ఆరంభిస్తున్నారు. నగదు రహిత డబ్బు బదలాయింపులో కనీస పరిమితి అంటూ ఏమీలేదు. మొబైల్ ఫోన్‌కు కూడా ఈ చెల్లింపులకోసం అదనంగా చెల్లించేదేమీ ఉండదు. గోవా చిన్న రాష్ట్రం. జనాభా 15 లక్షలుంటే, మొబైల్ కనెక్షన్లు 17 లక్షలున్నాయి. బ్యాంకు అకౌంట్లు 22 లక్షలున్నాయి. అంటే ఒక్కోమనిషికి ఒకటికంటే ఎక్కువ అకౌంట్లున్నట్లే. గోవా ప్రజలు చాలావరకు కొనుగోళ్లకు డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డులే వాడుతుంటారు. కాబట్టి నగదు రహిత రాష్ట్రంగా రూపొందటంలో పెద్ద ఇబ్బందేమీ ఉండదు. బ్యాంకులో రిజిస్టర్ చేసుకున్న ప్రతి వ్యాపారికి ఎమ్ఎమ్ఐడి కోడ్ ఇస్తారని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శ్రీవాస్తవ వెల్లడించారు. మొత్తానికి గోవా దేశమంతటికీ ఆదర్శంగా నిలవబోతోంది. మిగతా రాష్ట్రాలు సైతం కాస్త ముందు, వెనుకగా గోవా బాట పట్టవలసిందే. నగదుతో కొనుగోళ్లు అలవాటైన సామాన్యులకు మొదట్లో కొంత కొత్తగా, ఇబ్బందిగా ఉండటం సహజం. ఏమైనా దేశ ప్రజ మార్పుకు మానసికంగా సిద్ధపడటం ముఖ్యం.



ATM
ATMని ఇంతమంది రోజు చూసుకొంటుండగా ఈమధ్య నాపని తగ్గింది
Vath..


ఒకప్పుడు కళ్ళకద్దుకొన్నారు డబ్బుని ఇప్పుడు కుప్పతొట్లో పారేస్తున్నారా తుచ్ఛమానవులు...
Vath..

ఈ కా రం కా ర్టూ న్స


ATM కి వెళుతున్నట్లున్నారు క్యారియర్ పెట్టేస్తానుండండి.
Vath..


9-11-2016 వతేది
500లకు 400 రూపాయలు 500 రూపాయాలకు 400 రూపాయలు అవసరపడుండా..
అవసరపడుంటే.. బాబు
Vath..


ఏరా చెల్లని బ్లాక్ మని కాలుస్తున్నారా.... నిజంచెప్పండి
చలికి సస్తాంవుంటే ఈ నోట్లు గాలపండి సారు...
Vath..

‘సంఘీ’భావం

వనాల పెంపకమే భూమాతకు శ్రీరామరక్ష!



దేశంలో నాగరికత పెరిగేకొద్దీ చెట్లను నరకడం, పచ్చదనాన్ని మానవ స్వార్థంకోసం మటుమాయం చేయడం ఆందోళనకరంగా పెరుగుతున్నది. మానవ నాగరికత ప్రారంభమైన పదకొండువేల ఏళ్ల నుంచి వర్తమానం దాకా పరిశీలిస్తే ప్రపంచంలో 46శాతం దాకా పెరిగిన వనాలు మానవ స్వార్థానికి బలయ్యాయనే ఓ అధ్యయనం దిగ్భ్రాంతికి గురిచేస్తున్నది. మానవ నాగరికత ప్రారంభంలో ప్రపంచంలో 6 ట్రిలియన్ల (6లక్షల కోట్లు) చెట్లు ఉంటే, 2015 నాటికి వాటి సంఖ్య 3 ట్రిలియన్లకు పడిపోయిందంటే మనం భూమాతకు, మానవాళికి ఎంత చేటు చేస్తున్నామో ప్రతిఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలి.

ప్రపంచమే నివ్వెరపోయేలా వెల్లడయిన ఈ చేదునిజం ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిన అమెరికాలోని యేల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫారెస్ట్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ ద్వారా బయటపడింది. ఈ అధ్యయనానికి థామస్ క్రౌతర్ అనే పోస్ట్ డాక్టరేట్ నాయకత్వం వహించారు. ప్రపంచంలోని అన్ని దేశాల వన సంపదను ఉపగ్రహాల ద్వారా, నాలుగు లక్షలకు పైగా ఉన్న ఫారెస్ట్ ప్లాట్స్, సూపర్ కంప్యూటర్ ద్వారా గుర్తించి సమగ్ర అధ్యయనాన్ని ప్రపంచానికి క్రౌతర్ అందించారు. ప్రపంచంలోని అన్ని దేశాలు తరిగిపోతున్న వన సంపదను ఆందోళనకర అంశంగా గుర్తించి వనాలను ప్రజా ఉద్యమంలా పెంచకపోతే భూమి పర్యావరణ వ్యవస్థే ప్రమాదంలో పడుతుందని క్రౌతర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలో వివిధ దేశాల వనసంపద కూడా ఈ అధ్యయనంలో సాధికారికంగా వెల్లడయింది. రష్యాలో 642 బిలియన్ చెట్లద్వారా ఆ దేశం వనసంపదలో అగ్రస్థానంలో ఉండగా, కెనడాలో 308, బ్రెజిల్‌లో 302, అమెరికాలో 228, చైనాలో 140, ఆస్ట్రేలియాలో 77 బిలియన్ల చెట్లు ఉంటే ఇండియాలో 70 బిలియన్ల చెట్లు కూడా లేవని క్రౌతర్ తన నివేదికలో వెల్లడించారు.

ఈ వివరాలన్నీ ప్రపంచ ప్రసిద్ధ జర్నల్ నేచర్ అనే పత్రికలో వెల్లడైన తరువాత ప్రపంచవ్యాప్తంగా వనసంపదను పెంచడంపై పాలకుల్లో పర్యావరణవేత్తల్లో విధాన నిర్ణేతల్లో చర్చలు సాగుతున్నాయి. అయితే మానవ పురోగతికి, మానవ ఆరోగ్యానికి, స్వచ్ఛమైన వాతావరణానికి కీలకమైన చెట్ల పెంపకంపైన, పచ్చదనంపైన పాలకుల్లో మాటలకు, చేతలకు పొంతన ఉండకపోవడమే బాధాకరం. ప్రస్తుతం ప్రపంచంలో ఒక్కో వ్యక్తికి 422 చెట్లు ఉండగా, చెట్ల కొట్టివేతను ఆపకపోతే ఇది మరో వందేళ్లలో 214 చెట్లకు పడిపోయే ప్రమాదం ఉందని ఆ నివేదిక వెల్లడించింది.

ఏ దేశమైనా, ఏ నాగరికత అయినా పురోగమించాలంటే ముందు నీరు, పచ్చదనమే అత్యవసరమన్నది నిర్వివాదాంశం. చెట్లు ఉంటేనే వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను తొలగించి స్వచ్ఛమైన వాయువు ప్రజలకు, పశు పక్ష్యాదులకు అందుతుంది. కానీ అభివృద్ధి క్రమంలో ప్రతి పనికీ చెట్లను తొలగించడమే తప్ప కొత్తగా నాటడం లేదా తొలగించిన చెట్లను వేర్లతో సహా తొలగించి మరోచోట నాటే టెక్నాలజీని మనం ఇంకా అభివృద్ధి చేసుకోలేకపోతున్నాం. అభివృద్ధి పేరిట చెట్లను నరికినా ఆ మేరకు ప్రత్యామ్నాయంగా సామాజిక వనాలను పెంచడంలో అంతటా నిర్లక్ష్యమే కనిపిస్తున్నది. దీంతో వాతావరణాన్ని పరిశుభ్రం చేసే చెట్లు లేక స్వచ్ఛమైన గాలిని పీల్చుకోలేక జనం రకరకాల రోగాలతో సగం ఆయుష్షును హరింపచేసుకుంటున్నారు. వాతావరణానికి మానవ ఆరోగ్యానికి చెట్లను మించిన ఔషధం లేదు. మనం ఒక ఇంట్లో చెట్లు లేని ఇంటి జీవనాన్ని చెట్లు ఉన్న ఇంటి జీవనాన్ని బేరీజు వేస్తే చాలు చెట్ల ప్రాముఖ్యత ఏంటో తేలిపోతుంది. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా అంతటా చెట్లు లేకుండానే అభివృద్ధిని కొనసాగిస్తూ ఇదే గొప్ప అని అంతా జబ్బలు చరుచుకుంటున్నారు. ప్రతి ఏటా 15 బిలియన్ల (వెయ్యి లక్షలు) చెట్లను నరుకుతున్నామనేది ఒక అంచనా. నాగరికత ప్రారంభమైన పదకొండు వేల ఏళ్లకే 46 శాతం అడవులను కోల్పోతే ఇక ముమ్ముందు భవిష్యత్ తరాలకు మిగిలేది ఏంటో ప్రతిఒక్కరు అత్యవసరంగా ఆలోచించుకోవాల్సిన అవసరాన్ని నివేదిక తెలియచేస్తున్నది. కొన్ని దేశాలు సామాజిక వనాల విషయంలో, అభివృద్ధికి చెట్లను తొలగించే విషయంలో అభ్యుదయ విధానాలను అనుసరిస్తుండగా కొన్ని దేశాలలో ముఖ్యంగా భారతదేశంలో పచ్చదనం విషయంలో నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తున్నది. ఎక్కడో ప్రపంచందాకా ఎందుకు? మనం నివసించే ప్రదేశంలోనే పదేళ్ల క్రితం పచ్చదనం ప్రస్తుత పచ్చదనాన్ని పరిశీలిస్తే మనం వాతావరణానికి ఎంతగా తూట్లు పెడుతున్నామో అర్థం అవుతున్నది.

భూ వైశాల్యం లేని చోట చెట్లను నాటలేకపోతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. కానీ సువిశాల భూమి ఉండి, దానికి అనుగుణమైన నీటి వనరులు ఉన్న భారత్‌లాంటి దేశం కూడా పచ్చదనాన్ని నిర్లక్ష్యం చేస్తున్నది. సామాజిక అడవుల పెంపకాన్ని నినాదానికి పరిమితం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలు ఇటీవల చెట్ల పెంపకాన్ని ఓ ప్రాధాన్యతా అంశంగా గుర్తించి పెద్ద ఎత్తున ప్రచారోద్యమాన్ని చేశాయి. ఆ మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో మొక్కలు పెద్ద ఎత్తున నాటారు. కానీ ఆ తరువాత వాటి పెంపకాన్ని, నిర్వహణను విస్మరించారు. దీంతో అవి అంతటా మొక్కల దశలోనే ఎండిపోతున్నాయి. ఇలాంటి మొక్కుబడి మొక్కల పెంపకాన్ని పాలకులు చేపట్టడంవల్లే పచ్చదనం నూటికి నూరు శాతం ధ్వంసమవుతున్నది. భూమి వేడిని తగ్గించడానికి వాతావరణాన్ని ఆరోగ్యహితంగా మార్చడంలో చెట్ల పాత్ర కీలకమైనదని అంతా గుర్తించినా ఆ మేరకు చిత్తశుద్ధితో కూడిన కృషి జరగకపోవడమే ఇక్కడ బాధపడాల్సిన విషయం. పచ్చదనం పరిఢవిల్లిన చోట ఆరోగ్యం ఉరకలు వేస్తుంది. భూమాత చల్లదనంతో అందరినీ ఆహ్లాదకరంగా మారుస్తుంది. కానీ పచ్చదనం అభివృద్ధి పేరిట రోజురోజుకు మటుమాయం అవుతుండడంతో మానవాళికే ఆందోళనకర అంశంగా మారింది. చెట్లు ఉన్న చోట నివాసం అక్కడి ప్రజలకు ఉత్తేజాన్నిస్తుంది. అంతులేని శక్తినిస్తుంది. కానీ కాంక్రీట్‌గా మారిన ఆధునిక యుగంలో చెట్టు జాడ లేక వాటి గురించి పట్టించుకునేవారు లేక భూమాత విలపించాల్సిన పరిస్థితి ఇప్పుడు నెలకొన్నది. ఇప్పటికైనా పాలకులు, పర్యావరణవేత్తలు మేల్కొని వనాల పెంపకమే భూమాతకు మానవాళికి శ్రీరామరక్షగా గుర్తించి చర్యలు చేపడితే మంచిది.

– డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ

మూడో కన్ను

దొరకునా ఇటువంటి..!

– ఎ.వి.వి. ప్రసాద్

రాగములను వేసి, రోగముల్ సరిచేసె,
స్వర జగత్తుకతడె చక్రవర్తి;
మరల కానలేము బాలమురళికృష్ణ
విశ్వవినుత నామ! వినురవేమ!!

వినిపించే రాగానికి కనిపించే రూపంకోసం వెదికితే అది బాలమురళిలా ఉంటుందేమో! స్త్రీ రూపమైతే ఎం.ఎస్.సుబ్బులక్ష్మిలా కనిపిస్తుందేమో! వారిద్దరి పేర్లు వినని వారు సంగీత ప్రపంచంలో, ప్రపంచ సంగీతాభిమానుల్లో బహుశా ఉండరేమో! వారి గానామృతంలో ఓలలాడనివారు కూడా బహుశా ఉండకపోవచ్చు. సరిగ్గా పన్నెండేళ్ల క్రితం 2004 డిసెంబర్‌లో ఆ విదుషీమణి భౌతికంగా తనువు చాలిస్తే, ఈ విద్వన్మణి ఇప్పుడు అశేష రస హృదయులందరిని ఒంటరిని చేసి వెళ్లిపోయారు. కానీ నాటికి... నేటికి ఏదో ఒక సంగీతం పెట్టె (మ్యూజిక్ సిస్టం)లోంచి ఎమ్మెస్ భజగోవిందమో, విష్ణుసహస్రనామమో, మీరా భజనలో మన చెవుల్లోంచి గుండెలోకి ప్రవహించి నవనాడులను సుతారంగా స్పృశిస్తూనే ఉంటాయి. అలాగే బాలమురళి (86) బ్రహ్మ కడిగిన పాదమో, సీతమ్మకు చేయిస్తి చింతాకు పతకమో, గీతగోవిందమో మన హృదయాంతరాళంలోకి ప్రవేశించి రసప్లావితం చేస్తుంటాయి. ఒక గొప్ప రాగాన్ని ఆలపించడానికి ఎంతటి పూర్వజన్మ సుకృతం కావాలో, దానిని వినడానికీ అంతటి అదృష్టం కావాలి. అటువంటి 'స్వర'స్వతీ పుత్రులిద్దరినీ ప్రత్యక్షంగా చూడగలిగామంటే జీవితానికి అంతకు మించిన ధన్యత ఏముంటుంది?



ఎన్ని వేల కచ్చేరీలు చేశారన్నది ముఖ్యం కాదు. ఎందుకంటే కళలో శిఖరాగ్రానికి చేరినవారు వేల కచ్చేరీలే చేస్తారుగనుక. చిన్నారి పొన్నారి చిరుతకూకటి నాడే అంటే ఇంకా ఏడేళ్లు కూడా దాటని వయసు లోనే బాలమురళి వయొలిన్, వయోలా రెండింటి వాదనంలోను శిక్షణ పూర్తి చేయగలిగారంటే, తొమ్మిదేళ్లకే మృదంగం, కంజీర, వీణలపై అధికారం సాధించగలిగారంటే ఆ సంగీత సరస్వతిని బాల్యంలోనే ప్రసన్నం చేసుకొనగలిగినవారికిగాని ఇంకెవరికి సాధ్యమవుతుంది? 1939లో అంటే తొమ్మిదేళ్ల వయసులో మొదటిసారి 'ఆకాశవాణి' లో కచ్చేరి చేసింది మొదలు రెండేళ్లక్రితం గోదావరి పుష్కరాల సందర్భంగా రాజమహేంద్రవరంలో చేసిన ఆఖరి కచ్చేరి వరకు ఖండ, ఖండాంతరాలలో ఆయన గాత్రం వినిపించిన వేదికలు దాదాపు 26 వేలంటే అది సంగీత స్రష్టలకుగాక వేరెవరికి సాధ్యమవుతుంది? అంటే 77 సంవత్సరాల కాలంలో అన్ని వేల కచ్చేరీలు చేశారన్నమాట. సగటున రోజుకో కచ్చేరి చేస్తేనే అంత సుదీర్ఘకాలం అన్ని అసంఖ్యాక కచ్చేరీలు సాధ్యమవుతాయి. అవికూడా సాధారణ కచ్చేరీలుకావు, విద్వత్సభలు. శాస్త్రీయ సంగీతాన్ని ఔపోసన పడితేనే సాధ్యమయ్యే తపస్సు అది. నిజానికి ఒక జీవితం చాలదు. కానీ కొన్ని జీవితాల కాలాన్ని ఒకేసారి మనముందు నిలిపిన మహా తపస్వి ఆయన.

కర్ణాటక సంగీతమంటే అదేదో అర్థంకాని స్వర సముదాయమను కొనేవారిని సైతం కొన్ని గంటలసేపు కదలకుండా కట్టిపడేసినట్లు సమ్మోహితులను చేసే స్వర రాగఝరి ఆయన గళం, ఆయన గానం, గళం కదిపితే అది రాగం. కరం కదిలితే అది తాళం. అదే బాలమురళీ స్వర సలలితరాగ సుధారసగానం. 'ఎందరో మహానుభావులు' అంటూ త్యాగయ్యను కనులముందు నిలిపినా, అన్నమయ్యను ఆవాహన చేసినా, రామదాసును మన చెంతకు రప్పించినా, 'పాడనా వాణి కల్యాణిగా' అంటూ సినీ సంగీతాభిమానులనూ రంజిల్లచేసినా బహుముఖ ప్రజ్ఞతో సంగీత విరాట్ స్వరూపాన్ని ప్రదర్శించిన బ్రాహ్మీమయమూర్తి బాలమురళి. అటు పండితులనేగాక, ఇటు సాధారణ సంగీతాభిమానుల ఆదరణ సైతం అపారంగా సాధించిన విద్వాంసుడాయన. సకల సమ్మోహనమైన సంగీతంలో ఆఖరి అంచువరకు వెళ్లిన అలాంటి రాగబ్రహ్మలు మళ్లీ కనిపించగలరా?

గానం ఒకటే సంగీతజ్ఞుని లక్షణం కాదు. గొంతు ఉన్నవారంతా వివిధ ఛానెళ్లలో పాడే పాటలన్నీ సంగీతమూ కాదు. స్వరభేదాలు తెలియాలి, రాగస్వరూపం తెలియాలి, కృతుల అంతరార్థంపై అవగాహన ఉండాలి. మేళకర్తల జీవలక్షణాన్ని ఆసాంతం ఆస్వాదించగలగాలి. ఆ తర్వాతే గొంతు కదిలించాలి. అప్పుడే ఆ గానం రసహృదయాలను చేరుతుంది. కీర్తిశిఖరాలకు చేర్చుతుంది. ఈ లక్షణాలన్నీ పోత పోసిన సంగీత మూర్తులు బాలమురళి, ఎం.ఎస్.లు. ఇంకా ఎందరో గొప్ప గాయనీ గాయకులు ఉన్నారు. శాస్త్రీయ సంగీత యుద్ధంలో ఎంతో కొంత మునిగినవారూ ఉన్నారు. డికె పట్టమ్మాళ్, ఎం.ఎల్.వసంతకుమారి మొదలైన వారంతా తక్కువవారేమీకాదు. కానీ వారిని గొప్ప గాయనీ మణులు గానే సంగీతజ్ఞులు భావిస్తారు. ఆ స్థాయినిదాటి, వాగ్గేయకార స్థాయికి చేరింది బాలమురళీకృష్ణుడే. 25 కొత్త రాగాలను సృష్టించడ మంటే మాటలా! అందుకే త్యాగయ్య, అన్నమయ్య, పురందరదాసు, ముత్తుస్వామి దీక్షితులు తర్వాత– ఆ కోవలో చెప్పుకోవలసిన మన కాలపు పేరు బాలమురళి ఒక్కరే. సందేహం లేదు.

గానం ఒకటే సంగీతజ్ఞుని లక్షణం కాదు. గొంతు ఉన్నవారంతా వివిధ ఛానెళ్లలో పాడేపాటలన్నీ సంగీతమూ కాదు. స్వరభేదాలు తెలియాలి, రాగస్వరూపం తెలియాలి, కృతుల అంతరార్థంపై అవగాహన ఉండాలి. మేళకర్తల జీవలక్షణాన్నిఆసాంతం ఆస్వాదించ గలగాలి. ఆ తర్వాతే గొంతు కదిలించాలి. అప్పుడే ఆ గానం రస హృదయాలను చేరుతుంది. కీర్తిశిఖరాలకు చేర్చుతుంది. ఈ లక్షణాలన్నీ పోతపోసిన సంగీత మూర్తులు బాల మురళి, ఎం.ఎస్.లు. ఇంకా ఎందరో గొప్ప గాయనీ గాయకులు ఉన్నారు. శాస్త్రీయ సంగీత యుద్ధంలో ఎంతో కొంత మునిగినవారూ ఉన్నారు. డికె పట్టమ్మాళ్, ఎం.ఎల్.వసంత కుమారి మొదలైన వారంతా తక్కువవారేమీకాదు. కానీ వారిని గొప్ప గాయనీమణులుగానే సంగీతజ్ఞులు భావిస్తారు. ఆ స్థాయినిదాటి, వాగ్గేయకారస్థాయికి చేరింది బాలమురళీకృష్ణుడే. 25 కొత్తరాగాలను సృష్టించడమంటే మాటలా! అందుకే త్యాగయ్య, అన్నమయ్య, పురందరదాసు, ముత్తుస్వామి దీక్షితులు తర్వాత– ఆ కోవలో చెప్పుకోవలసిన మన కాలపు పేరు బాలమురళి ఒక్కరే. సందేహం లేదు.

****

వైవిధ్యభరితమైన విద్వత్తు బాలమురళి సొంతం. అన్ని పూలూ పుట్టగానే పరిమళించకపోవచ్చు. కానీ బాలమురళి వంటి జాతిపుష్పం

ఆ పరిమళాలను దశ దిశలా వెదజల్లుతుంది. కోనసీమలో జన్మించినా, తన గాన పరిమళాలను సీమాంతరాలకు వ్యాపింపచేసిన ఆయన వైదుష్యం గురించి ఎంత చెప్పినా అది తక్కువే అనిపిస్తుంది. అమెరికా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్, కెనడా, ఇటలీ, సింగపూర్, మలేషియా, శ్రీలంక- ఇవన్నీ వట్టి దేశాల పేర్లు కాదు. ఆయన ఎన్నో సార్లు కచ్చేరీలు చేసిన అసాధారణ వేదికలు. ఏ దేశమేగినా, ఎందుకాలిడినా అక్కడల్లా తెలుగు వెలుగులు విరజిమ్మడమేగాక, కర్ణాటక సంగీతం, భారతీయ సంగీతం ఎంత గొప్పవో ప్రపంచానికి చాటిచెప్పినవాడాయన. సంగీతానికి ఎల్లలు లేవని నిరూపించిన వాడాయన. ఆయన గాన ప్రతిభ గురించి ఎన్నిపేజీలైనా రాయవచ్చు. కానీ తప్పనిసరిగా మళ్లీ మళ్లీ గుర్తు చేసుకోవలసిన విషయాలు ముఖ్యంగా రెండు కనిపిస్తాయి. అవి ఆయన సృష్టించిన కొత్త రాగాలు, పరిశోధించిన మ్యూజిక్ థెరపీ.

'మహతి'.... నారదుని వీణ పేరు. సంగీతంలో నారదునికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. (భక్తప్రహ్లాదలో ఆ పాత్రను కూడా ఆయన పండించారు). ఆ విశిష్టమైన వీణ పేరుతో ఆయన సృష్టించిన 'మహతి' (చెన్నైలోని ఆయన నివాసం, కుమార్తె పేరు కూడా అదే). ఒక కొత్తరాగంగా తర్వాత అంతటి వైశిష్ట్యాన్ని పొందింది. ఆరాగంతో ఆయన అనేకానేక కృతులు కూడా రచించి 'అపర అన్నమయ్య' అనే కీర్తిని కూడా సాధించారు. రాగ, తాళ, లయ విన్యాసాల్లోని కిటుకులన్నీ ఎరిగిన రాగమాంత్రికుడుగా ఆయన నిలిచారంటే, 72 మేళకర్తలపై గల సాధికారం వల్లనే, దానిని బాల్యంలోనే సాధించగలిగిన ఆయన వయసు గడిచేకొద్దీ రాగసాధనకే పరిమితం గాక రాగశోధనలో కూడా ఆరితేరారు. దాని ఫలితంగానే సూర్యకాంతి, సుముఖం, చంద్రిక, రోహిణి, మోహనాంగి, గురుప్రియ, లవంగి- వంటి నవరసాలను చిందించగలిగిన మేలిముత్యాలనదగిన రెండు డజన్ల కొత్త రాగాలను ఆయన సృష్టించగలిగారు. మొత్తం 72 మేళకర్తల్లోనూ కృతులల్లగలిగారు. తాను సృష్టించిన 'సూర్యకాంతి' (తల్లి పేరుతో) అన్నమయ్య కీర్తనలను ఆయన ఆలపిస్తూంటే కచ్చేరి అయిన తర్వాత కూడా అక్కడినుంచి శ్రోతలు వెళ్లలేకపోయేవారంటే దానిలోని మహత్తును ఎలా చెప్పాలి? సంగీత ద్రష్ట, సంగీత స్రష్ట రెండూ ఆయనే. అందుకే అంతటి విరాట్ స్వరూపాన్ని ఆవిష్కరించారు. గాయకుడు, వాద్యకారుడు, నటుడు, స్వరకర్త, సాహితీవేత్త, సంగీత దర్శకుడు, బహుభాషావేత్త. చెప్పడానికి ఇంకేమీ మిగలలేదు. అన్నిటా ఆయన అందెవేసిన చేయి. ప్రపంచవ్యాప్తంగా 72 వర్సిటీలు ఆయనకు గౌరవ డాక్టరేట్లు ఇచ్చినా, కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ నుంచి పద్మవిభూషణ్ వరకు అన్ని అత్యున్నత సత్కారాలతో గౌరవించినా, ఫ్రెంచి ప్రభుత్వం 'షెవాలియర్'గా కీర్తించినా అన్నీ ఆయన కీర్తిచంద్రిక ముందు దివిటీల వంటివే.



మనవడితో సంగీ'తాత'గారు

'రోగాలు నయం చేయడానికి నేను రాగాలు సృష్టించడం లేదు. నాకు తెలిసిన రాగాలతో రోగాలు నయం చేసే ప్రయత్నం చేస్తున్నాను. అదే నా మ్యూజిక్ థెరపీ' అని ఈ రచయిత 1991లో ఒకసారి చేసిన ఇంటర్వ్యూలో 'డాక్టర్ ' బాలమురళి చెప్పారు. ఆ సంవత్సరం జూలై 6న షష్టిపూర్తి సందర్భంగా (ఆ ఏడాదే ఆయనను పద్మ విభూషణ్‌తో కేంద్రం సత్కరించింది) 'ఆంధ్రప్రభ' కోసం ప్రత్యేక ఇంటర్వ్యూ చేసినపుడు చాలా విషయాలను ఆయన ప్రస్తావిస్తూ 'అనేక రుగ్మతల నివారణకు నా మ్యూజిక్ థెరపీని ఉపయోగిస్తున్నాను. కొన్ని రాగాలు నాడులపై వివిధ స్పందనలు కలిగిస్తాయి. ఆ స్పందనలే సాంత్వనను చేకూరుస్తాయి. నా మ్యూజిక్ థెరపీలోని రహస్యం అదే' అని వివరించారు. ఆ తర్వాత ఆయన చేసిన ప్రయోగాలు, అందించిన ఫలితాలు చాలా మందికి తెలిసినవే. వాగ్గేయకారుడైన సంగీతమూర్తిత్రయంలోని త్యాగయ్యకు శిష్య ప్రశిష్య క్రమంలో డాక్టర్ బాలమురళి ఐదవ వారనే విషయం చాలా మందికి తెలియకపోవచ్చు. ఆ ఇంటర్వ్యూలో ఆయనే స్వయంగా దీనిపై వివరించారు. బాలమురళి గురువు పారుపల్లి రామకృష్ణయ్య పంతులు కాగా, వారికి దక్షిణామూర్తి శాస్త్రి గురువు. వారి గురువులైన వెంకటసుబ్బయ్య సాక్షాత్తు త్యాగయ్యకు శిష్యుడు. అలా బాలమురళి త్యాగయ్య శిష్య పరంపరలోనివారు కావడం ఆయన పూర్వజన్మ సుకృతమే మరి. 'ఆ శిష్య క్రమంలోని వాడిని కావడం నేను చేసుకున్న అదృష్టం. 1938లో మా గురువు గురువుగారయిన దక్షిణామూర్తి శాస్త్రిగారి ఆరాధనోత్సవాలు జరిగాయి. నేనప్పటికి సంగీతాన్ని శాస్త్రీయంగా ఇంకా అభ్యసించలేదు. పాడాలనే ఉత్సుకతతో కొన్ని పాటలు పాడాను. అది చూసిన రామకృష్ణయ్య పంతులుగారు నన్నెంతో ఆశీర్వదించారు. దాని ఫలితమే కావచ్చు... ఇప్పటిదాకా ఇన్ని మెట్లు అధిరోహించాను' అని గురువుపట్ల ఎంతో కృతజ్ఞతతో బాలమురళి తెలిపారు.

భక్తి, రక్తి, అనురక్తి..ఈ మూడు విశిష్ట లక్షణాలు ఏ గానంలో ఉంటాయో దాని శక్తి అపారం. అది హృదయాన్ని నేరుగా తాకుతుంది. ఏ స్వరంలో ఆర్తి కనిపిస్తుందో అది మనసును ఊపేస్తుంది. ఇది బాలమురళీ కృష్ణ ప్రతి కృతిలోనూ కనిపిస్తుంది. నవరసాలు నాట్యమాడే రసన ఆయనది. అన్నమయ్య కీర్తనల్లోని భక్తిని, జయదేవుని కృతుల్లోని రక్తిని, క్షేత్రయ్య పదాల్లోని అనురక్తిని సమతుల్యంగా పలికించగలిగిన గాత్రం ఆయనది. 'జగమేలే పరమాత్మ...' అంటూ కృతిని ఆలపించేటప్పుడు ఆయన గాలిలోకి చేతినెత్తి రాగాన్ని అందుకుంటే ఆ దేవుడు కిందకు దిగివస్తున్నాడన్న తాదాత్మ్యాన్ని శ్రోతలు పొందగలిగేవారు. అలాంటి ఆయన శుద్ధ సంగీతాన్ని దేనితో తూచగలం!

ఆధునిక సాహిత్యంలో శ్రీశ్రీని ఒక యుగానికి కర్తగా ఎలా భావిస్తామో, శాస్త్రీయ సంగీతాన్ని ఆధునిక పద్ధతుల్లో సర్వజనామోదం చేసిన ప్రయోగశాలిగా బాలమురళిని అలా యుగకర్తగా కీర్తించవలసి ఉంటుంది. ముఖ్యంగా కర్ణాటక సంగీతం, హిందుస్థానీ సంగీతం రెండిటిని జోడించి 'జుగల్‌బందీ' జరపడంలో బాలమురళి ప్రదర్శించిన చొరవను ఎవరైనా ప్రశంసించవలసిందే. ఉత్తరాది ప్రముఖ సంగీత విద్వాంసులైన భీమ్‌సేన్‌జోషి, పండిట్ హరిప్రసాద్ చౌరాసియా, గాన విదుషీమణి కిశోరీ అమోన్‌కర్ తదితరులతో కలిసి బాలమురళి నిర్వహించిన జుగల్‌బందీలు అభిమానుల స్మృతులలో అజరామరంగా నిలిచిపోతాయి. అలాగే రవీంద్ర సంగీతాన్ని కూడా తన కచ్చేరీలలో దక్షిణాది అభిమానులకు రుచిచూపడమేగాక బెంగాలీ వేదికలపై త్యాగరాజ కృతులను ఆలపించి 'భళీ' అనిపించుకున్న సంగీత శిల్పి ఆయన.

అక్షరాలకు అందని అ-క్షర వైదుష్యం, ఆ మహత్తులో అనితర సాధ్యమైన మార్గం బాలమురళీ ప్రత్యేకత. ఎన్నిసార్లు విన్నా, మరోసారి వినాలనిపించే 'సలలితరాగ సుధారసగానం' బాలమురళి స్వరూపం. మన మధ్య నిన్నటిదాకా ఉన్న 'పద్మవిభూషణు'డైన ఆ మహా విద్వాంసుడు నవంబర్ 21న కన్ను మూయగా, కనీసం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించాలనే ఇంగిత జ్ఞానం మన అధికార పార్టీలకు, రాజకీయ నేతలకు లేకపోవడం నిజంగానే మన దురదృష్టం. 'భారతరత్న' ఇవ్వడంలో చూపిన నిర్లక్ష్యమే ఆయన ఆఖరి క్షణాల్లోనూ అధికార నేతలు చూపారు. రాజకీయ నాయకులకు ఇంతకుమించిన నేరం ఏముంటుంది? మళ్లీ మళ్లీ దొరుకుతారా అటువంటి మహాత్ములు? ■

గానమే యోగముని..

సంగీతాన్ని శ్వాసించి..స్వరాన్ని శాసించి!

కవర్ స్టోరీ

ఎం.వేదాంతాచార్యులు
సీనియర్ రిపోర్టర్, స్టేట్‌బ్యూరో.

సమకాలీన కర్నాటక సంగీత జగత్తులో ఎందరో ఉద్దండులుండవచ్చు. కానీ అందరూ ఒక ఎత్తు, మంగళంపల్లి మరో ఎత్తు. ఎలాగంటే అలనాటి వాగ్గేయకారులు త్యాగయ్య, అన్నమయ్యల మాదిరి బాలమురళీ కృష్ణ స్వయంగా కృతులు రచించారు, కొత్త రాగాలను సృజించారు, సంగీతపు రహస్యాలను ఔపోసన పట్టి, 72 మేళకర్తల రాగాలలో ప్రావీణ్యం సంపాదించి, వాటికి కృతులను సమర్పించారు. ఎనిమిదవ ఏటనే కచేరీ చేసిన బాలమేధావి ఆయన. చిత్రసీమలో సైతం బాలమురళి తమదైన ముద్రను వేశారు. అనేక చిత్రాలకు సంగీతదర్శకత్వం నిర్వహించటమేకాదు, ఆబాలగోపాలాన్ని అలరింపజేసి అసంఖ్యాక అవార్డులు అందుకున్నారు. ఆయన పాడిన పాటలన్నీ ఆణిముత్యాలే, చిరకాలం శ్రోతల నాల్కలపై నర్తించేవే. భక్తిపాటలు పాడినా, ఆధ్యాత్మిక గీతాలు ఆలపించినా, కీర్తనలు గానం చేసినా, యుగళ గీతాలకు స్వరమందించినా సంగీతపరంగానే కాదు, భావపరంగా కూడా ఆయనకు ఆయనే సాటి. జుగల్బందీలు సైతం చేసి శ్రోతలను రంజింపజేశారు. సంగీతమే తన జీవితంగా చేసుకున్న విశిష్ట సంగీతజ్ఞుడు. సంగీత జ్ఞానము..భక్తివినా..అన్న త్యాగయ్య చూపిన సన్మార్గాన్ని మనసారా నమ్మి, సంగీతపథంలోనే చరించారు, తరించారు. దాదాపుగా ఎనిమిది దశాబ్దాలపాటు తన అమృత గానంతో జాతీయ, అంతర్జాతీయ సంగీత ప్రియుల్ని అలరించారు. తన సుస్వరసుధాభాండాన్ని మనకందించి తిరిగిరాని లోకాలకు తరలివెళ్లారు. ఆ సంగీత స్రష్టకు నివాళిగా ఓ గుప్పెడు అక్షరసుమాలు..



సలలిత రాగ సుధారస సారం... సర్వ కళామయ నాట్యవిలాసం అన్న కళాభినివేశం ... మౌనమే నీ భాష ఓ మూగ మనసా... అంటూ ఎదను కదలించిన విషాదం... నీవూ నేనూ వలచితిమి... నందనమే ఎదురుగా చూసితిమి అంటూ ప్రేమావేశం... సిరిసిరి లాలి చిన్నారి లాలి...నోముల పంటకు నూరేళ్లలాలీ అన్న మాతృ హృదయ మమకారాన్ని సినీ సంగీతంతో రంగరించిన రసగుళికలన్నీ...ఆ గాన గాంధర్వుడి గళం పలికిన నవరసాలు...ఆయన స్వరం కురిపించిన అమృత వర్షిణులు.. .ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన జీవితమే సంగీత మురళీ రవళి...రాగాల రసఝురి. సంగీతాన్ని శ్వాసించి... స్వరాన్ని శాసించిన ఈ ఆధునిక వాగ్గేయ కారుడు అపార స్వరరాగ సంపదను ఇక్కడే వదిలేసి గంధర్వలోకానికి తిరిగి వెళ్లిపోయారు.

సంగీత కుటుంబంలో విరిసిన బాలమురళి

సంగీత విధ్వాంసుడైన పట్టాభిరామయ్య, సూర్యకాంతం దంపతులకు తూర్పుగోదావరి జిల్లా రాజోలు సమీపంలోని శంకరగుప్తంలో 1930 జూలై 6న బాలమురళీ కృష్ణ జన్మించారు. పుట్టిన 15వ రోజునే తల్లిని కోల్పోయారు. గుడిమెళ్లంకలో తండ్రి లాలనలో పెరిగారు. ఎనమిదో ఏటనే విజయవాడలోని త్యాగరాయ ఆరాధన మండపంలో సంగీత కచేరి చేసి బాల మేధావిగా అందరి దృష్టినీ ఆకర్షించారు. తండ్రి పట్టాభి రామయ్య వద్ద సంగీత స్వర సాధనకు శ్రీకారం చుట్టి కేవలం 8 ఏళ్ల చిరుప్రాయం లోనే తొలిసారిగా విజయవాడ లోని త్యాగరాయ ఆరాధనలో కచేరిచేశారు. సుసర్ల దక్షిణామూర్తి, పారుపల్లి రామకృష్ణయ్య వరకూ కొనసాగిన గురుపరంపరాదత్త సంగీత సంప్రదాయానికి వారసుడు. చిరుప్రాయం లోనే తానం, పల్లవితో పూర్తిస్థాయి కచేరి చేసి సంగీతజ్ఞులను మంత్ర ముగ్ధులను చేసిన ఆయన ఆ తరువాత వర్ణాలు, కృతులు, జావళీలు, థిల్లానాలు, కీర్తనలను తనదైన శైలిలో రాగసంపన్నం చేశారు. ప్రముఖ హరికథా విద్వాంసులు ముసునూరి సత్యనారాయణమూర్తి నుంచి 'బాలమురళీ కృష్ణ' పేరును అందుకున్నారు. చదివింది మూడో తరగతే అయినా ఇంగ్లీష్, తెలుగు, సంస్కృతం, తమిళం భాషలలో పండితుడు.

1939 నుంచి ఆయనపూర్తి స్థాయిలో సంగీత కచేరీలు ఇవ్వడం ప్రారంభించారు. పదిహేను సంవత్సరాల వయసులో బాలమురళీకృష్ణ సంగీతంలోని 72 మేళకర్తల రాగాలలో ప్రావీణ్యం సంపాదించి వాటికి కృతులను సమర్పించారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. తెలుగు, సంస్కృతం, ఆంగ్లం, తమిళం, మలయాళ భాషల్లో ఎన్నో అద్భుత గీతాలను అందించారు. వయోలిన్, వీణ, మృదంగం, కంజీర వాదన లో ఆయన నిష్ణాతులు. వివిధ సంగీత రూపకాలకు, నాటికలకు స్వర సారథ్యం వహించడంతో పాటు పాత్ర ధారిగా, గాత్ర వైవిధ్యంతో ప్రేక్షకులను అలరించా రు. ఎక్కడా ఏ గురువు వద్దా నేర్చుకోకుండానే, ఇవన్నీ తనకు సహజసిద్ధంగానే అబ్బాయనీ, అది దైవానుగ్రహమని బాలమురళీకృష్ణ అనేక సందర్భాలలో పేర్కొన్నారు.



బాల్యమంతా సంగీత సాధనలోనే..

మంగళంపల్లి బాలమురళీకృష్ణ పుట్టింది తూర్పు గోదావరి జిల్లాలోనే అయినప్పటికీ ఆయనకు విజయవాడతో విడదీయరాని సంబంధం ఉంది. చిన్నతనం నుంచి చదువు, సంగీత సాధన అంతా విజయవాడలోనే సాగాయి. తన తొలి కచేరీని ఇక్కడే నిర్వహించారు. విజయవాడ లోని ఘంటసాల సంగీత కళాశాలకు మొదటి ప్రధానో పాధ్యాయుడుగా రెండేళ్ల పనిచేశారు.



బాలమురళీకృష్ణ మూడేళ్ల వయసులోనే తండ్రి పట్టాభి రామయ్య విజయవాడకు తీసుకువచ్చి త్యాగరాయ స్వామికి మూడోతరం శిష్యుడైన పారుపల్లి రామకృష్ణయ్య పంతులు వద్ద శిష్యుడిగా చేర్చారు. ఆయన వద్దే సంగీత సాధన చేస్తూ నగరంలోని గవర్నర్‌పేటలో ఉన్న నగరపాలక సంస్థ పాఠశాలలో ఆరో తరగతి వరకు చదువుకున్నారు.

బాలమురళీకృష్ణ తన ఎనిమిదేళ్ల వయసులో ఇక్కడి నుంచే సంగీత కచేరి నిర్వహించారు. ఆ కచేరికి అప్పట్లో ప్రముఖ సంగీత కళాకారులైన ముసునూరి సూర్యనారాయణ భాగవతార్ హాజరయ్యారు. కచేరీ విని బాలుడి గాత్రానికి మంత్ర ముగ్ధుడైన భాగవతార్ అప్పటి వరకూ మురళీకృష్ణగా ఉన్న పేరును బాలమురళీకృష్ణగా మార్చారు. అప్పటికే పేరమోసిన సంగీత విద్వాంసుడైన రామకృష్ణయ్య పంతులుకు అత్యంత ప్రియమైన శిష్యుడు బాల మురళీకృష్ణ. ఆయన ప్రోత్సా హంతోనే చిన్నతనంలోనే ఎన్నో కచేరీలు చేశారు.



కర్నాటక సంగీతానికి ఆత్మబంధువు

సంగీత సరస్వతి మంగళంపల్లి బాలమురళీకృష్ణ కర్నాటక సంగీతానికి ఆత్మ బంధువు అన్న పేరు సంపాదించారు. పలు కన్నడ సినిమాలకు ఆయన అందించిన సంగీత, గాత్రదానం నిరుపమానం. మైసూరుకు చెందిన విఖ్యాత వయోలిన్ విద్వాంసులు మైసూరు నాగరాజు-మైసూరు మంజునాథ్ సోదరులు మంగళంపల్లి కచేరీల్లో వయోలనిస్టు లుగా పక్క వాద్య సహకారులుగా పేరొందారు. దేశ, విదేశాల్లో ఈ ఇద్దరితో కలసి మంగళంపల్లి వేలాది కచేరీలు ఇచ్చారు. 1975లో నంజనగూడలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో నాగరాజు ప్రతిభను గుర్తించిన మంగళంపల్లి జీవిత కాలం ఆయన సేవలను ప్రోత్సహించారు. 'మంగళంపల్లి మరణం మమ్మల్ని కలచి వేసింది. ఆయనతో సంగీత జీవన పథం ప్రతి క్షణం మననంలోనే ఉంటోంది' అని నాగరాజు నివాళులు అర్పించారు. పలు దఫాలుగా మైసూరులోని గణపతి సచ్చిదానంద మఠం, సుత్తూరు మఠం, బెంగళూరులోని రామగాయన మందిరంలో కర్నాటక సంగీత కచేరీలు నిర్వహించి ఆ వేదికలకు నిండుతనాన్ని తీసుకొచ్చారు.

మధ్యమావతిలో వినూత్న ప్రయోగం..


అది ఓ సంగీత కచేరి. సంగీత జ్ఞులెందరో శ్రోతలుగా ఆసీనులై ఉన్నారు. కచేరి చేస్తున్నది ప్రసిద్ధ సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ. మధ్యమావతి రాగంలో పాట పాడటానికి ఉపక్రమిం చారు. మధ్యమావతి ప్రధానంగా రాత్రివేళ పాడే రాగం. జోల పాటలు ఎక్కువగా ఈ రాగం లోనే ఉంటాయి. ఈ రాగంలో మధ్యమం ప్రధాన స్వరం. ఐతే, సంగీతంలో రెండు మధ్యమాలు న్నాయి. ఒకటి శుద్ధ మధ్యమం. రెండోది ప్రతి మధ్యమం. మధ్యమావతి రాగంలో శుద్ధ మధ్యమం పాడాలి. కానీ, మంగళంపల్లి అంతటి వ్యక్తి పెద్ద పొరపాటు చేశారు. శుద్ధ మధ్యమం బదులు ప్రతి మధ్యమం పాడేశారు. ఒక్క క్షణంలోనే ఆయన తన పొరపాటు ను గ్రహించారు. కానీ, ఏం చేయాలి పాడింది వెనక్కి తీసుకో లేరుకదా. తక్కున సమయస్ఫూర్తి తో ఆలోచించి ఒక పని చేశారు. ఆ పాటలో శద్ధ మధ్యమం వచ్చే ప్రతీ చోటా ప్రతి మధ్యమం పాడుకుంటూ వెళ్లారు. అంటే గణిత శాస్త్ర సమీకరణం లో ఎక్స్ వచ్చినచోట ఒక అంకెను ప్రతిక్షే పించి నట్లుగా మరో ఫ్రీక్వెన్సీ ధ్వనిని ప్రతిక్షేపించుకుంటూ వెళ్లడం అన్నమాట.

కంప్యూటర్లు తప్ప మిగతా మానవ మాత్రులు ఎవరూ ఈ పని చేయలేరు. కానీ మంగళంపల్లి పావు గంట సేపు సునాయాసంగా ఈ విన్యాసం చేసి చూపించారు. చేసిన పొరపాటును దిద్దుకోవడమే కాకుండా దానిని వినూత్న ప్రయోగంగా మలచారు. ఓ కొత్త రాగాన్ని అక్కడికక్కడే సృష్టించారు. విన్న వారంతా ఆనందపరవశులై హర్ష ధ్వానాలు చేశారు. అదీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గొప్పతనం.



ఎల్లలు దాటిన బాలమురళి గాన కౌశలం

బాల మురళీ గాన కౌశలం ఎల్లలు దాటింది. దేశీయ భాషలైన తెలుగు, తమిళం, హిందీ, బెంగాలీ, మలయాళ భాషల్లో పాటలు పాడటంతో పాటు దాదాపు 400 చిత్రాలకు గాత్రదానం చేశారు. భారత దేశంతో పాటు అమెరికా, కెనడా, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, శ్రీలంక, మలేషియా, సింగపూర్ వంటి దేశాలలో దాదాపు 25 వేల సంగీత కచేరీలు నిర్వహించి కర్నాటక సంగీతానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారు. సంగీతంలో వినూత్న ప్రక్రియగా ప్రసిద్ధి చెందిన జుగల్బందీ తరహా సంగీత కచేరీ రూపకల్పనకు బాలమురళీకృష్ణ ఆద్యుడు. అలాగే, వ్యాధులతో బాధపడుతున్న వారిని సంగీతం ద్వారా చికిత్స అందించే మ్యూజిక్ థెరపీకి శ్రీకారం చుట్టింది కూడా బాలమురళీకృష్ణనే.



సంగీతంతో కోమాలోంచి రోగులను బయటికి తెచ్చిన సంగీత వైద్యుడు బాలమురళి. ఈ తరహా సంగీతంతో వ్యాధులతో బాధపడు తున్న వారు ఉపశమనం పొందు తారని శాస్త్రీయంగా కూడా నిరూపితం కావడం ఆయన సంగీత ప్రతిభకు నిదర్శనం. ఆయన థిల్లానాలు ప్రపంచ వ్యాప్తంగా సుప్రసిద్ధం. ఏమీ సేతురా లింగా అంటూ ఆయన వేదాంత ధోరణితో పాడిన పాట పండిత పామరులను విశేషంగా రంజింపజేసింది. భద్రాద్రి సీతారామ చంద్రస్వామి సుప్రభాతాన్ని ఆయన ఆలపించారు. నాటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ బాలమురళీకృష్ణ ఆ రికార్డులు తెప్పించుకుని వినేవారు. ఎన్నో ఏళ్ల క్రితం స్విట్జర్లాండ్‌లో కచేరి ఇవ్వడానికి వెళ్లిన ఆయనకు ఫ్రాన్స్‌కు చెందిన ఓ వయోలిన్ విద్వాంసుడు ఫ్రెంచ్ పాటను చెప్పి దానిని ఆలపించి చూపాలంటూ బాలమురళిని అడిగారట. ఓ రకంగా చెప్పాలంటే సవాలు విసిరారు. బాలమురళి ఆ పాటను తీసుకుని స్వరాలు రాసుకుని అరగంట సాధన చేశారంతే. ఆ తరువాత వయోలిన్ సహకారంతో ఆ పాటను అద్భుతంగా ఆలపించారు. మంత్రముగ్ధులైన శ్రోతలంతా ఒక్కసారిగా లేచి నిలుచుని కరతాళ ధ్వనులతో తమ ఆనందాన్ని ప్రకటించారు. సవాలు విసిరిన ఫ్రాన్స్ దేశస్థుడు తన వయోలిన్‌ను బాలమురళికి కానుకగా అందించారు.

బాలమురళిని వరించిన జాతీయ, అంతర్జాతీయ అవార్డులు


వివిధ భాషా చిత్రాలలో బాలమురళీకృష్ణ ఆలపించిన అనేక గీతాలు సినీ, సంగీతాభిమానుల విశేష మన్ననలు చూరగొన్నాయి. ఆది శంకరాచార్య, భగవద్గీత (సంస్కృతం), హంసగీతే, మధ్వాచార్య (కన్నడ), లాంటి చిత్రాలకు స్వర సారధ్యం వహించి జాతీయ స్థాయిలో ఉత్తమ గాయకుడు (హంసగీతె), ఉత్తమ సంగీత దర్శకుడు (మధ్వా చార్య), పురస్కారాల్ని కూడా బాలమురళీకృష్ణ పొందారు. వీటితో పాటు వివిధ భాషల్లో రాష్ట్ర స్థాయి చలనచిత్ర పురస్కారాలూ అందుకున్నారాయన.

ఆయన సంగీత రంగానికి చేసిన విశేష సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ బిరుదు లతో సత్కరించింది. తిరుమల తిరుపతి దేవ స్థానం, శృంగేరీ పీఠా లకు ఆస్థాన విద్వాంసుడిగా విశేష సేవలు అందిం చారు. అలాగే, దేశ, విదేశాల్లోని ఎన్నో విశ్వవిద్యా లయాలు ఆయనకు గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేసి తమను తాము గౌరవించుకున్నాయి. మాతృభాష తెలుగు తోపాటు కన్నడం, సంస్కృతం, తమిళం, హిందీ, బెంగాలీ భాషల్లో పాటలు పాడారు. భారత దేశంతోపాటు అమెరికా, కెనడా, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, శ్రీలంక, మలేషియా, సింగపూర్ వంటి దేశాలలో దాదాపు 25 వేల సంగీత కచేరీలు నిర్వహించి కర్నాటక సంగీతానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారు. ఫ్రెంచ్ ప్రతిష్ఠాత్మక పురస్కారమైన షెవాలియర్ అవార్డుతో ఫ్రాన్స్ ఆయనను సత్కరించింది. ఈ పురస్కారాన్ని అందుకున్న తొలి కర్నాటక సంగీత విద్వాంసుడు బాలమురళీకృష్ణే.



మనసును హత్తుకున్న 'మురళీ'గీతాలెన్నో

గాయకుడిగా కాకుండా, పాత్రధారిగా కూడా కూడా అన్ని భాషల ప్రేక్షకులను అలరించిన మేధావి బాలమురళీకృష్ణ. ముఖ్యంగా ఆయన గళం నుంచి జాలువారి తెలుగు ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలచిపోయే మధుర గీతాలెన్నో. 'భక్త ప్రహ్లాద' సినిమాలో నారదుడి పాత్రను పోషించి మెప్పించిన ఆయన గాయకుడిగా కూడా అంతే ప్రతిభను కనబరిచారు. అందులో ఆయన పాడిన ఆది అనాదియు నీవే దేవా, వరమొసగే వనమాలి పాటలు, 'నర్తనశాల'లో సలలిత రాగ సుధారస సారం, 'అందాల రాముడు'లో పలుకే బంగార మాయెనా, 'శ్రీరామాంజనేయ యుద్ధం'లో మేలుకో శ్రీరామా, 'ముత్యాల ముగ్గు'లో శ్రీరామ జయరామ సీతారామా, 'గుప్పెడు మనసు'లో మౌనమె నీ భాష ఓ మూగ మనసా, 'మేఘసందేశం'లో పాడనా వాణి కల్యాణిగా వంటి పాటలు శ్రోతల హృదయాలను హత్తుకున్నాయి.



జుగల్బందీలకు ఆద్యుడు

జుగల్ బందీలకు బాలమురళీకృష్ణ పెట్టింది పేరు. ఉత్తరాది సంగీత స్రష్టలైన భీమ్‌సేన్‌జోషి, పండిట్ హరిప్రసాద్ చౌరాసియా, గానవిదుషీమణి కిశోరీ అమోన్‌కర్ తదితరులతో ఆయన జుగల్‌బందీలు నిర్వహించారు. ఆయన రచించి స్వర పరచిన గీతాలతో పాటు స్వయంగా రూపొందించిన గీతాలెన్నో. గణపతి, సర్వశ్రీ, మహతి, లవంగి వంటి సరికొత్త రాగాలను సృష్టించి సంగీత బ్రహ్మగా ఖ్యాతి గడించారు. 'ఏమి సేతురా లింగా' అంటూ పరమశివుని భక్తితో ఆరాధించినా, 'తక్కువేమి మనకూ రాముం డొక్కడుండు వరకూ' అని శ్రీరామునిపై భక్తిప్రపత్తులు కురిపించినా, 'మము బ్రోవమని చెప్పు నారీ శిరోమణి జనకుని కూతురా జననీ జానకమ్మా' అంటూ ఆర్ద్రతతో కల్యాణి రాగంలో రామదాసు భక్తి రసార్ద్రతను చాటుకున్నా ఆయన స్వరం కురిపించిన అమృత వర్షిణులు అనన్యసాధ్యాలు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన జీవితమే సంగీత మురళీ రవళి.

భారతీయ సంగీతం నుంచే పాశ్చాత్య సంగీతం

ప్రపంచంలోని సంగీతా లన్నింటికీ భారతీయ సంగీతమే మూలమని దృఢంగా విశ్వసించే బాలమురళీకృష్ణ భారతీయ సంగీతమనే మహా వృక్షంలోని కొమ్మా, రెమ్మా పాశ్చాత్య సంగీతమని అందరికీ చెప్పేవారు. ప్రస్తుతం భారతీయ యువత పాశ్చాత్య సంగీతంవైపు మొగ్గు చూపుతున్నప్పటికీ శాస్త్రీయ సంగీతానికి కాలం చెల్లిందంటే ఒప్పుకునే వారు కాదు. తన చిన్నప్పుడు వందలో 15 శాతం శాస్త్రీయ సంగీతాభిమానులుంటే ఇప్పుడు ఆ సంఖ్య అంతకంటే రెట్టింపు స్థాయిలో ఉంటుందని అనేవారు. యువతలో మన సంగీతం పట్ల ఆదరణ బాగా పెరిగిందనీ, అందుకే దేశంలో ఎక్కడో ఒక చోట ప్రతీరోజూ సంగీత కచేరీలు జరుగుతున్నాయని చెప్పేవారు. టిటిడి ఆస్థాన విద్వాంసునిగా ఉన్న సమయంలో బాలమురళీకృష్ణ ఎన్నో అన్నమయ్య కృతులను జనబాహుళ్యం లోనికి తీసుకువచ్చి వాటికి మరింత ప్రచారం కల్పించారు. తనతో పాటు ఎంతో మంది కళాకారులు కూడా అన్నమయ్య కీర్తనలకు జన బాహుళ్యంలో ప్రచారం కల్పించారనీ, సినిమాలలో కూడా అన్నమయ్య కీర్తనలను వాడుకోవడం వల్ల అవి పండిత పామరులనే భేదం లేకుండా ప్రజలందరి నోళ్లలో నానుతున్నాయని బాలమురళీకృష్ణ ఒక సందర్భంలో పేర్కొన్నారు. గతంతో పోలిస్తే ఇటీవలి కాలంలో చానెళ్ల పెరిగిన కారణంగా సంగీత సంబంధ కార్యక్రమాలు కూడా పెరిగాయని పేర్కొంటూ తాను పాడిన కీర్తనలను టిటిడి సహాయంతో సీడీల రూపంలో తీసుకువచ్చారని గుర్తు చేసేవారు. తాను సంగీతానికి చేస్తున్న సేవకు తెలుగు రాష్ట్రంలో గుర్తింపు లేదనీ, మీలాంటి సంగీత కళానిధి రాష్ట్రంలోనే ఉంటే సంగీతానికి మరింత సేవ చేసే అవకాశం ఉంటుంది కదా అని ఒక సందర్భంలో ఆయనను ప్రశ్నిస్తే అలాగని ఎవరూ అనుకోవడం లేదనీ, అలా అనుకుంటున్న వారి పేర్ల లిస్టు తనకు ఏదైనా ఇస్తే వారికే తాను చెప్పాల్సిన సమాధానం చెబుతానని దీటైన సమాధానం ఇచ్చారు. అసలు తనను ఈ రాష్ట్రంలో ఉండనిస్తే కదా సంగీత సేవ చేసేది అని ఆవేదన వ్యక్తం చేశారు. బాలమురళీ కృష్ణ ఎంతటి సంగీత విద్వాంసుడో మాటల్లోనూ అంతే చమత్కారి. మీరు ఇన్ని వేల రాగాలను పాడుతున్నారు, కొత్తగా ఎన్నో కీర్తనలు రచించారు వాటిలో మీకేది ఇష్టం అంటే మీకు ఇద్దరు పిల్లలుంటే వారిలో ఎవరంటే ఇష్టమని మిమ్మల్ని ప్రశ్నిస్తే మీరేమని సమాధానం చెబుతారని ఎదురు ప్రశ్నిస్తారు.





కొత్త రాగాలను సృష్టించడం నిరంతరం కొనసాగే ప్రక్రియ అనీ, ఇలాంటి కొత్తపరిణామాలు చోటుచేసుకున్నప్పుడే సంగీతం పరిపక్వం చెందు తుందని గట్టిగా నమ్మే బాలమురళీకృష్ణ చివరి వరకూ దానినే పాటించారు.

ఘంటసాల లేకపోయినా ఆయన భగవద్గీత మనతో ఉన్నట్లు, బాల మురళీగానం లేకపోయినా ప్రతీ ఆలయంలోనూ ఆయన కీర్తన మనకు వినిపిస్తూనే ఉంటుంది. సంగీతాలయంలో ఆయనో పూజారి. పూజారి, భక్తులు వెళ్లిపోయినా, ఆ ఆలయంలో దేవుడు, ధ్వజస్తంభం ఎప్పటికీ నిలిచి ఉన్నట్లే భారతీయ సంగీత ప్రపంచంలో ఎప్పటికీ వెలిగే ధ్రువతార బాలమురళీకృష్ణ. ■

పాదరక్షల రంగంలో కొత్త ముద్ర!

నేడు వ్యాపారరంగంలో పోటీ ఎంత ఎక్కువగా ఉందో అందరికీ తెలిసిందే. విదేశాల నుండి దిగుమతయ్యే వస్తు సముదాయం వినియోగదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంటే ఆ పోటీని తట్టుకుని, వినూత్న వసు సామగ్రిని రూపొందించటం అంత సాధారణ విషయం కాదు. చూసిన ప్రతి వస్తువు నాణ్యత మన్నిక కలిగి ఉంటాయని గ్యారెంటీ లేదు. అందంగా కనిపించని వస్తువు నాణ్యత లోపం కలిగి ఉంటుందని కాదు. ఇలాంటి క్లిష్ట నేపథ్యంలో స్వదేశీ వస్తు తయారీ సవాలుతో కూడింది. వ్యాపారంలో రోజుకోరకం ఉత్పత్తి విడుదల అయ్యే తరుణంలో అందరినీ ఆకర్షించేలా పోటీ పడి వస్తువుల్ని ఉత్పత్తి చేయాల్సి ఉండటం తలకుమించిన భారమే. వ్యాపారంలో ఓర్పు, నేర్పుతో పాటు ముఖ్యంగా కావలసింది సృజనాత్మకత. ఎంతటి పోటీ ఉన్న మార్కెట్‌లో అయినా సృజనాత్మకతతో కూడిన వస్తువులకు గిరాకీ మెండుగా ఉంటుంది. ఇందుకు చక్కని సాక్ష్యం ముంబయికి చెందిన త్రిష్లా సురానా.



ఈమె, రచన సన్సద్ నుండి కమర్షియల్ ఆర్ట్స్‌లో డిగ్రీ పొందింది. త్రిష్లా భర్త అటార్నీ రాజీవ్. ఆమెకు ఇద్దరు పిల్లలు. భర్త ప్రోత్సాహంతో పాదరక్షల వ్యాపారంలో అడుగిడి, తనదైన సృజనతో విజయం సాధించింది. ప్రారంభంలో సరదాగా తన కుమార్తె రాసిన వంకరటింకర రాతల్ని చెప్పులపై ముద్రించి ఆ చిన్నిపాపను ఆనందపరిచింది. ఆపని తన వ్యాపారానికి ప్లస్‌పాయింట్ అవుతుందని ఆమె ఆరోజున ఊహించలేదు. ఆ తొలి ప్రయోగంతో పాదరక్షలపై ఏ కళనైనా రూపొందించవచ్చన్న ఆలోచన మదిలో మెదిలింది. మూడేళ్ల కిందట సొంత వెంచర్‌తో చెప్పుల తయారీ పరిశ్రమను ప్రారంభించింది. వ్యాపారరంగం కొత్త కావటంతో ఎగ్జిబిషన్లలో పిల్లల చెప్పులకు స్ట్రాప్స్, శిరోజాల అలంకరణ సామగ్రివంటి వస్తువులను ఇంట్లోనే తయారుచేసి ప్రదర్శించేది. ఫుట్‌వేర్ రంగంలో పోటీ ఉందని, వ్యాపారంలో కొనసాగటం కష్టం అని, ఫుట్‌వేర్ రంగంలో చౌకగా ఎన్నోరకాల చైనా ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి కనుక నిలదొక్కుకోవటం కష్టమని ఆమెను ఎందరో హెచ్చరించారు. అయినా ఆమె వెనకడుగు వేయలేదు. దాన్ని ఒక సవాలుగా స్వీకరించింది. దానిపై పరిశోధన ప్రారంభించింది. అంచనాలు అధ్యయనం చేసింది. పిల్లల ఆలోచనలను కళాత్మకంగా ఫుట్‌వేర్ ముద్రణగా రూపొందిస్తే బాగుంటుందని భావించి, తగిన రంగులు, అభిరుచికి తగిన చెప్పులను రూపొందించాలని నిర్ణయించు కుంది. అలా ఆలోచిస్తుండగా ఆమెకు, నీటిలో మునిగిపోని బెండు (కార్క్)తో చెప్పులు తయారుచేస్తే ఎలా ఉంటుందన్న ఊహ తలెత్తింది. బెండు ఓక్ చెట్టు నుండి లభిస్తుంది. దీనికి విస్తృతస్థాయిలో పునరుత్పాదకత ఉంటుంది. మొదట్లో ఓక్ వృక్షాలు మధ్యధరా సముద్రం చుట్టూ విరివిగా ఉండేవి. వీటినుంచి లభించే బెండును ఫ్లోరింగ్, వైన్ బాటిల్స్ మూతలతయారీకి, చిన్న ట్రేల తయారీకి, చెప్పుల తయారీలోను ఉపయోగించే వారు. బెండు చెప్పుల తయారీకి అనువైంది. ఎందుకంటే బరువు తక్కువ, మెత్తగా, మన్నిక కలిగి, సాగే తత్వం కలది. చలించని లక్షణం కూడా దీనికి ఉంది. ఈ ప్రత్యేక లక్షణాల వల్ల బెండు ఆర్థోపెడిక్ ఫుట్‌వేర్ తయారీకి విస్తృతంగా ఉపయోగపడుతోంది. యూరప్‌లో ఇది ప్రాచుర్యం పొందింది. భారత్‌కు మాత్రం ఇది కొత్తే. మధుమేహ రోగులకు, రక రకాల చేతిరాతలను ఇష్టపడేవారికి ఈ చెప్పులు అనువైనవి.

ఒక శతాబ్దం క్రితం కార్క్ ఫుట్‌వేర్‌ను జర్మనీకి చెందిన బిర్కెన్ స్టాక్ అనే సంస్థ ప్రారంభించింది. భారత్‌లో త్రిష్లా సురానా తన వ్యాపార భాగస్వామితో కలిసి కమ్‌ఫీ బ్రాండ్‌తో ఈరకం చెప్పులను రూపొందించింది. శరీరాకృతికి నప్పేలా, మోకాళ్లనొప్పులు తగ్గించేందుకు, మడమనొప్పిని తగ్గించి, పాదానికి సరైనా ఆకృతి తెచ్చేందుకు, సౌకర్యవంతమైన ఈచెప్పులు ఎంతగానో ఉపయోగపడతాయి. త్రిష్లా సురానా 'కలర్ మి మ్యాడ్' వెబ్‌సైట్ డిజైన్‌కు ఒక సంవత్సరం పైగా పనిచేసింది. వినియోగదారులు సొంతంగా డిజైన్ చేసుకునేవిధంగా ఫుట్‌వేర్‌ను రూపొందించేందుకు వెబ్‌సైట్‌ను అభివృద్ధి పరచాలని ఆమె అభిప్రాయం. 'నాకు మద్దతు, సహకారం కావాలి. తమ అభిరుచిని తెలిపే వినియోగదారుల వేదిక కావాలి. వినియోగ దారులు డూడుల్ లేదా ఏదైనా గూగుల్ వాల్‌పేపర్‌ను అప్‌లోడ్ చేసుకుని దాన్ని తమకు నచ్చిన విధంగా ఫుట్‌వేర్‌పై ప్రింట్ చేసుకునేలా వెబ్‌సైట్‌ను రూపొందించాలని నా ఆశయం' అంటుంది త్రిష్లా సురానా.




మనసుకు హత్తుకునేలా వ్యక్తిగత ఆలోచనలకు అనువైన విధంగా చెప్పులపై కళాత్మకంగా రూపొందించేలా ఎన్నో రకాల బ్రాండ్స్ చెప్పులపై ఇలాంటి విధానాలు ఎన్నో యూరప్‌లో విస్తృతంగా దర్శన మిస్తాయి. అంతర్జాతీయ ప్రమాణాల్లో వెబ్‌సైట్‌ను రూపొందించటం ఆమె లక్ష్యం. ఆమె లక్ష్యం నెరవేరి ఫుట్‌వేర్ రంగంలో మరింత ఎదగాలని ఆశిద్దాం.

-ఎమ్.రామలక్ష్మి

కృతి

రెండు సంస్కృతుల మధ్య సమతూకం..



ఒక కళాకారిణి రచయిత్రి అయితే..ఆ రచన ఆ రచన తనదైన కళగురించే ఐతే ఆ రచన గొప్పగా ఉంటుంది. అందుకు ఓ సాక్ష్యం నృత్యకళాకారిణి కోసూరి ఉమాభారతి రచించిన 'వేదిక' నవల. రచయిత్రి అమెరికాలో ఉంటూ కూడా తన కళలను పదిల పరుచుకోవటం విశేషం. అటు అర్చన డ్యాన్స్ అకాడెమీ ద్వారా నృత్యాన్ని, ఇటు రచనల ద్వారా సాహిత్యాన్ని అందిస్తున్నారు. ఇది వారి నాలుగో పుస్తకం. ఇక నవల ఇతివృత్తం విషయానికి వస్తే..సత్యదేవ్, శారదల సంతానం చంద్రకళ. నాట్య కళలో నిష్ణాతురాలై, దేశ,విదేశాల్లో ప్రదర్శనలిస్తూ, చిత్రరంగంలో కూడా మంచినటిగా పేరు తెచ్చుకుంటుంది. భూషణ్ దంపతులు, వారి కుమార్తె రాణి, జీవిత భాగస్వామి అయిన జగదీశ్..ఈ మూడు కుటుంబాల మధ్య నడిచే కథ ఇది. తూర్పు-పడమర రెండు సంస్కృతులను గొప్ప నైపుణ్యంతో బేలన్స్ చేస్తూ, అడుగడుగునా చంద్రకళ పాత్రను ఉన్నతంగా చూపుతూ కథను నడిపారు. భావం, భాష.. రెంటిలోనూ సారళ్యతచూపారు. ప్రథమపురుషలో సాగే రచనలకు కొన్ని ప్రతిబంధకాలుంటాయి. పాఠకులు ఒకే కోణంనుండి చూడాల్సి వస్తుంది. అవతలివ్యక్తి అంతరంగాన్ని లోతుగా చూపటంలో సమతూకం చూపటం కష్టం. ఈ కష్టమైన పనినీ రచయిత్రి చక్కగా సాధించగలిగారు. తెలుగు భాషకు, సంస్కృతికీ విశ్వవ్యాప్తత కల్పించే రచననందించిన వీరిప్రయత్నం బహుధా ప్రశంసనీయం.

(వేదిక: కోసూరి ఉమాభారతి; వెల: రూ.150
ప్రతులకు: అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు) -కూర చిదంబరం

సునిశిత పరిశీలన-చక్కటి విశ్లేషణ



'తింటే గారెలు తినాలి, వింటే భారతం వినాలి' అన్నారు పెద్దలు. గారెల మాటెలా ఉన్నా, భారతం గొప్పతనం విషయంలోమాత్రం అంతా ఏకీభవిస్తారు. ఎందుకంటే మహాభారతం మానవ సమాజం లోని అన్నికోణాలను ఆవిష్కరిస్తూ, మానవ మనస్తత్వం లోని అన్ని వైచిత్రులకు అద్దంపడుతుంది. అటువంటి మహాభారతంపై డా.కడియాల జగన్నాథ శర్మ 'భారతంలో బంధాలు' పేరిట ఓ చక్కటి పరిశోధనాగ్రంథాన్ని వెలువ రించారు. ముప్ఫయ్ ఐదేళ్లకింద రచయిత మహాభారతంపై ఆంగ్లంలో పరిశోధనా వ్యాసావళి రచించి నాగార్జున విశ్వవిద్యాలయంనుండి డాక్టరేట్ పొందారు. ఇప్పుడు ఆవ్యాసాలలోని ప్రధానాంశాలకు భంగం కలగకుండా, అనేక మార్పులు, చేర్పులతో ఈ పుస్తకాన్ని అచ్చతెనుగులో రచించారు. ఇందులో మహాభారత కాలంనాటి సామాజిక జీవనాన్ని, వివాహ ఆచారాలను ఎంతో చక్కగా విశ్లేషించారు. అలాగే ఆకాలంనాటి కుటుంబ సంబంధాలు, స్త్రీల స్థితిగతులు, వర్ణవ్యవస్థ, వర్ణాంతర వివాహాలు, వర్గవైషమ్యాలు వంటి ఎన్నో విషయాలను కూలంకషంగా ఇందులో చర్చించారు. మహాభారత లోతుపాతుల్ని సునిశితంగా పరిశీలించి, ప్రతి అంశాన్ని నిర్దుష్టంగా విశ్లేషించి, ఎంతో ఆసక్తికరంగా ఈ పరిశోధనా గ్రంథాన్ని రూపొందించటం ముదావహం. కొత్త కోణంలో విషయాలను అర్థం చేసుకోవాలనుకునేవారికి, జిజ్ఞాసువులకు ఈ పుస్తకం ఎంతగానో నచ్చుతుంది.

(భారతంలో బంధాలు: డా.కడియాల జగన్నాథశర్మ;
వెల:రూ.150; ప్రతులకు: ప్రధాన పుస్తక కేంద్రాలు) – జె.శ్యామల

రంజింపజేసే వ్యంజకాలు



వ్యంగ్యం అదో సాహితీ సౌందర్యం. ఏ విషయాన్నైనా వ్యంగ్యంగా చెపితే ఆ సొగసు వేరుగా ఉంటుంది. అయితే వ్యంగ్యం అందరికీ పట్టుబట్టేది కాదు. వ్యంగ్యార్థాన్ని తెలియజేసేదే వ్యంజకం. అటువంటి వ్యంజకాల ప్రక్రియలో పొత్తూరి సుబ్బారావు 'వారి తీరే వేరు' మకుటంతో ఓ సంపుటిని వెలువరించారు. మొట్టమొదటి వ్యంజకాన్ని తెలుగు భాషపై గురిపెట్టి.. దేశ భాషలందు/ తెలుగు లెస్స/ తెలుగునాట మటుకు/ అది లెస్సే అంటారు. నాలుగు చిన్న పదాల్లో తెలుగు భాష స్థితిని వ్యంగ్యంగా ఎంత చక్కగా తెలియజేశారు! మనిషి మనస్తత్వాన్ని చెపుతూ... ఎయిడ్స్ అంటురోగం కాదని/ ఉపన్యాసాలిస్తుంటాడు/ ఎయిడ్స్ రోగి దగ్గరకొస్తే/ దూరం జరుగుతాడు..అంటారు. అలాగే బాలకార్మిక వ్యవస్థ గురించి.. బాలకార్మిక నిర్మూలనపై/ చర్చలు జరుపుతున్నారు/ సదస్సుల తేనీటినందించేది మాత్రం/ ఆపక్కనున్న హోటల్ పిల్లవాడే .. మాటలకు, వాస్తవాలకు గల అంతరాన్ని నాలుగు ముక్కల్లో పట్టిచ్చిన వ్యంజకమిది. ఈ వ్యంజకాల్లో హాస్యాన్ని పండించినవి కూడా ఉన్నాయి. మచ్చుకు..కాలహరణమేలరా అనేది/ చక్కని త్యాగరాజ కీర్తన/ కొందరు విద్వాంసులు దాన్ని/ గంటల కొలది సాగదీసి పాడతారు..అంటారు. మరో వ్యంజకంలో..కాలుష్య నిర్మూలనా కార్యాలయానికి/ కష్టపడి వెతికి స్థలాన్ని గుర్తించారు/ ఒక పూల తోటను సమూలంగా ధ్వంసంచేసి/ అందమైన భవనాన్ని నిర్మించారు.

(వారి తీరే వేరు-వ్యంజకాల సంపుటి:పొత్తూరి సుబ్బారావు; వెల: రూ. 100; ప్రతులకు: అన్ని ప్రధాన పుస్తకకేంద్రాలు)

-ప్రభాస

పద్యప్రియులకు పసందైన పుస్తకం



ఈ పుస్తకం మకుటమే (సాహిత్య సాగరంలో ఏటిన ముత్యాలు) ఇందులోని అంశాన్ని తేటతెల్లం చేస్తోంది. ఇంకా వివరంగా చెప్పుకోవాలంటే ఇందులోని ప్రథమ భాగంలో తెలుగు కవిత్వంలోని చమత్కార పద్యాలు, శృంగారపద్యాలు, హాస్యరసస్ఫోరక పద్యాలు, ఏకాంత శృంగార పద్యాలు, ద్వితీయ భాగంలో సంస్కృత కవిత్వంలోని నీతిశ్లోకాలు, చమత్కార శ్లోకాలు, శృంగార శ్లోకాలు, హాస్య శ్లోకాలు ఉన్నాయి. వీటితోపాటు అనుబంధాలుగా మాతృదేవో భవ, పితృదేవో భవ కూడా ఉన్నాయి. వెలకట్టలేని, అమూల్య ముత్యాల్ని ఏర్చి, కూర్చి, తెలుగు పద్యప్రియులకు అందించారు టి.వి.కె.సోమయాజులు. పద్యంపైగల మమకారంతో, ప్రతి పండితుని ఇంట ఉండవలసిన గొప్ప పుస్తకం అంటూ ఎంతో శ్రమకోర్చి, ఖర్చునంతా భరించి పాఠకులకు ఉచితంగా పుస్తకాన్ని అందించే వదాన్యులు పాడేటి జాన్సన్ గొప్పమనసును కూడా గుర్తించాలి. 'ఊపు' పేరిట ముందుమాటలో జాన్సన్ ఇలా అంటారు. .. తల్లిదండ్రి దలచి తమ్ముల దలచియు/ కవిత మూటగట్టె కమ్మగాను/ మూట విప్పి జూడ ముత్యమ్ములై వెల్గె/ హమ్మ, సోమయాజి హస్తవాసి..అంటారు. ప్రసిద్ధ సాహితీవేత్తల అభిప్రాయాలు, ముందుమాటలు ఈ గ్రంథానికి మరింత నిండుతనం చేకూర్చాయి.

(సాహిత్య సాగరంలో ఏటిన ముత్యాలు: టి.వి.కె.సోమయాజులు; వెల: అమూల్యం; ప్రతులకు:ప్రొఫెసర్. టి.వి. సుబ్బారావ్ (రిటైర్డ్); 1708, సితావధానం, 11వ క్రాస్, 1జి మెయిన్, కెంగెరి శాటిలైట్ టౌన్, బెంగళూరు-60)

-తంగిరాల చక్రవర్తి



ప్రేమాగ్ని-ద్వేషాగ్ని

కస్తూరి మురళీకృష్ణ

నాణేనికి ఒకవైపు ప్రేమ అయితే మరోవైపు ద్వేషం.

'సిగర్డ్'పై తనకున్నది ప్రేమనో/ ద్వేషమో నిర్ణయించు కోలేకపోతోంది బ్రన్‌హైల్డ్.

ఒక్కసారి వెనుతిరిగి చూసుకుంటే తన జీవితంపై, తన భావనలపై తనకి ఏమాత్రం నియంత్రణ లేదని అనిపిస్తోంది బ్రన్‌హైల్డ్‌కు.

బ్రన్‌హైల్డ్‌లాంటి వారిని 'వాల్కైరీ'లంటారు. వాల్కైరీలు మహావీర వనితలు. వీరు పలురకాల ఆయుధాలు ధరించి యుద్ధాలలో పాల్గొంటారు. జాలి, దయ అన్నది లేకుండా శత్రు సంహారం చేస్తారు. అత్యంత క్రూరంగా వ్యవహరిస్తారు. కానీ వారు అత్యంత ఆత్మాభిమానం కలవారు. ఆత్మాభిమానం నిలుపుకొనేందుకు వారు ప్రాణాలు కూడా అర్పిస్తారు. అంతేకానీ, ఆత్మాభిమానంతో రాజీపడరు. ప్రతిజ్ఞ పడితే తీర్చుకోకుండా ఉండరు. అవమానం జరిగితే ప్రతీకారం తప్పక తీర్చుకుంటారు.



అలాంటి వాల్కైరీ 'బ్రన్‌హైల్డ్'కు అవమానం జరిగింది. ఆ అవమానం చేసింది ఆమె ప్రియుడే.

మోసం చేసిన వాడి ప్రాణం తీయందే వదలదు బ్రన్‌హైల్డ్. కానీ ఆమెను మోసం చేసిందిఆమె ప్రియుడే.

ఇప్పుడు ఏంచేయాలి?

కుతకుత ఉడుకుతోంది.

ఏంచేయాలో తెలియక అల్లల్లాడిపోతోంది.

'సిగర్డ్', 'సిగర్డ్' అని అతడిపేరు తలుస్తూ అటూ ఇటూ పచార్లుచేస్తోంది. అతడి పేరు తలచినప్పుడల్లా అగ్నిలో ఆజ్యం పోసినట్టు ఆమెలో ఆవేశం భగ్గుమంటోంది.

ఆవేశం భగ్గుమని మంటలు ఆకాశానికి ఎగసినపుడల్లా ఆమె కళ్లముందు ఎగిసి పడుతున్న మంటల నడుమ నిస్సహాయంగా సంకెళ్లల్లో తాను పడి ఉన్న దృశ్యం కనబడుతోంది.

తన సమస్యకు కారణమైన ఆ సంఘటన ఆమె స్మృతిపథంలో మెదలుతోంది.

****

బ్రన్‌హైల్డ్ అందాన్ని చూసి మోహించిన ఓ శక్తిమంతుడైన నరరూప రాక్షసుడు ఆమెను బంధించాడు. పాతాళంలో కట్టిన ప్రత్యేకమైన భవంతిలో ఆమెచుట్టూ నిప్పుల వలయాన్ని నిర్మించి ఆ వలయం మధ్యలో ఆమెని సంకెళ్లతో కట్టి ఉంచాడు.

బ్రన్‌హైల్డ్ అతడికి అంత సులభంగా పట్టుబడలేదు. తన చేతిలో ఉన్న ఇనుప డాలుతో ఎంతోమంది తలలపై మోది చంపింది. కొన్ని గంటలు ఎవ్వరినీ దగ్గరకు రానీయలేదు.

కానీ ఎంతకాలమని ఒంటరిగా పోరాడగలదు?

మిడుతల దండులా మీద వచ్చి పడుతున్న వారిని దూరం ఉంచగలిగినంత కాలం దూరం ఉంచింది. చివరికి తన ప్రాణాలు తీసుకోవాలని ప్రయత్నించింది.

శత్రువులకు సజీవంగా చిక్కి అవమానాల పాలవటం కన్నా ప్రియుడిలాంటి మృత్యువు కౌగిలిలో ఒదిగిపోవటం ఉత్తమం అనుకుంది.

కానీ ఆమె హృదయం గ్రహించిన శత్రువు ఆమెను ఆత్మహత్య చేసుకోనీయలేదు. సజీవంగా బంధించాడు. మంటల నడుమ బంధించాడు.

తన జీవితం సర్వం మంటల నడుమ సంకెళ్లలో పడి ఉండటమే నని బ్రన్‌హైల్డ్ నిస్పృహకు లోనవుతున్న సమయంలో ఒకరోజు అనూహ్యమైంది జరిగింది.

ఒక మహావీరుడు నిప్పులలోనుంచి లోపలకు దూకాడు.

తన కళ్లను తానే నమ్మలేనని స్థితిలో అతడివైపు ఆశ్చర్యంగా చూస్తూండిపోయింది బ్రన్‌హైల్డ్.

శక్తిని ఆరాధించే బ్రన్‌హైల్డ్ అత్యంత శక్తిమంతుడిగా అగుపిస్తున్న ఆయువకుడికి అప్పుడే తన హృదయాన్ని అర్పించింది.

నిప్పుల వలయంలోకి ప్రవేశించిన ఆ వీరుడు, ఆమె సంకెళ్లను ఒక్క దెబ్బతో విరిచేశాడు.

కానీ ఆమె హృదయంలో తన ప్రేమ సంకెళ్లను బిగించాడు.

చాలారోజులు నిప్పుల వలయంలో కదిలే వీలులేక పడి ఉండటంతో ఆమె లేచి నిలబడలేకపోయింది.

అతడు అవలీలగా ఆమెను ఎత్తుకుని నిప్పుల్లోంచి ఆవలకు చేరుకున్నాడు.

కానీ ఆమె హృదయంలో అతడిపై ప్రేమాగ్నిని రగిలించాడు.

ఆమెని సురక్షిత స్థలంలోకి చేర్చిన తరువాత అతడు విశ్రాంతి తీసుకుంటూ యథాలాపంగా ఆమెవైపు చూశాడు.

ఆమె హృదయంలోని అగ్ని అతని హృదయంలోకి పాకింది, ప్రజ్వలించసాగింది. ఇరువురి హృదయాలలోని ప్రేమాగ్ని ఆ ప్రాంతాన్నంతా నూతన కాంతులతో నింపింది.

'నా పేరు 'సిగర్డ్' అన్నాడతడు. తడారిపోతున్న నాలికను అదుపులో తెచ్చుకుంటూ.

అంత వీరుడూ తన అందం ముందు నిర్వీర్యుడై తనకు దాసానుదాసుడవటం బ్రన్ హైల్డ్ ఆత్మాభిమానాన్ని పెంచింది. అతడిపై అభిమానాన్ని పెంచింది. అంత వీరుడూ తనను పలకరించేందుకు తపనపడటం, అతని స్వరం వణకటం గమనించిన బ్రన్‌హైల్డ్ ఆత్మవిశ్వాసం పెరిగింది.

'నా పేరు బ్రన్‌హైల్డ్..' అందామె ఆత్మవిశ్వాసంతో. కానీ అతడిపై ప్రేమతో ఆమె స్వరంలోని వణుకు స్పష్టంగా ధ్వనించింది.

హృదయంలో ఆ ప్రేమాగ్ని ప్రజ్వరిల్లుతూండగా, కళ్లనుండి ప్రేమకాంతులు జాలువారుతూంగా అతడి ఆమెని తాకాడు.

అగ్నిని అగ్ని దహించేట్టు అతడినుంచి ప్రవహించిన అగ్ని ఆమె అగ్నితో కలసి, ఆమె హృదయంలోని ప్రేమాగ్ని అతడి హృదయ

ప్రేమాగ్నితో మిళితం చెంది ఇరువురి హృదయాలలో ఉద్విగ్నతా భరితమైన ఒక అత్యద్భుతమైన అలజడిని రేపాయి.

'నేను నా జీవితాంతం నీతోనే ఉంటాను' ఆమెని అల్లుకుపోతూ అన్నాడతడు.

'నేను ఎన్నటికీ నిన్ను వదలను' అతడిని అల్లుకుపోతూ వాగ్దానం చేసిందామె.

****

'సిగర్డ్' తన జీవితంలో ప్రవేశించిన తరువాత బ్రన్‌హైల్డ్ జీవితం పూర్తిగా మారిపోయింది. ఇంతకుముందు ఉక్కులా కఠినంగా ఉండే బ్రన్‌హైల్డ్ ఇప్పుడు 'సిగర్డ్' సాంగత్యంలో మైనంలా మారిపోయింది. సిగర్డ్ చూపులు తనపై పడగానే ఆమె మైనంలా కరగిపోతుంది.

ఇంతకుముందు లేని బేలతనం ఆమెలో ప్రవేశించింది. 'సిగర్డ్' బయటకు వెళ్తే అతడు తిరిగి వచ్చేవరకూ ఏదో తెలియని ఉద్విగ్నత ఆమెను నిలవనీయదు. మళ్లీ తన కళ్లు అతడిని చూసిన తరువాతనే ఆమె హృదయానికి శాంతి లభించేది.

అందుకే 'సిగర్డ్' యాత్ర చేస్తానన్నప్పుడు 'నేను నిన్ను వదలి ఉండలేను. నీవెంటే వస్తా'నని ప్రాధేయపడింది.

చిరునవ్వుతో అతడు ఆమెని వారించాడు. 'నువ్వు వెంట ఉంటే నేను నా కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించలేను. నిన్ను వదలి ఎక్కువకాలం నేనూ దూరంగా ఉండలేను. త్వరలోనే వచ్చేస్తాను' అని వాగ్దానం చేశాడు.

వెళ్లాడు. అదే ఆమె అతడిని చివరిసారి చూడటం.

'సిగర్డ్' తిరిగి రాలేదు.

అతడికోసం ఎదురుచూస్తున్న 'బ్రన్ హైల్డ్'ను అశనిపాతంలా తాకింది ఆ వార్త. 'సిగర్డ్' బ్రూన్‌హైల్డ్‌ని మరచి 'గుడ్రన్' అనే యువతిని వివాహమాడేడు.

కోపంతో ఊగిపోయింది బ్రన్‌హైల్డ్. ఆవేశాగ్నిలో దగ్ధమయింది బ్రన్‌హైల్డ్. నిరాశా ప్రవాహంలో కొట్టుకొనిపోయింది.

తన జీవితం 'సిగర్డ్' రహితంగా వ్యర్థమని తోచింది.

తన చుట్టూ నిప్పు వలయాన్ని ఏర్పాటుచేసుకొని దానిలో సంకెళ్లతో తనని బంధించుకుంది. సిగర్డ్ వచ్చి తనని రక్షించాలి. లేదు, నిప్పు తనని దహించాలి. జీవితాంతం తనని ప్రేమిస్తానన్న సిగర్డ్‌కు ఇలాగయినా తాను గుర్తుకు వస్తే అదే చాలు' అనుకుంటూ నిప్పు మధ్య పడి ఉంది బ్రన్‌హైల్డ్.

సిగర్డ్ తనని పూర్తిగా మరచిపోయాడుకుంటున్న తరుణంలో ఒక వీరుడు నిప్పుల నుండి దూకి వచ్చి తనని రక్షించాడు.

'సిగర్డ్' అంది బ్రన్‌హైల్డ్ అతడిని అల్లుకుపోతూ, ఆమె శరీరం, మనస్సు సిగర్డ్ స్పర్శకు స్పందించినట్టే స్పందించాయి.

'నేను సిగర్డ్ కాదు. గున్నర్‌ను.నిన్ను ప్రేమించాను' అన్నాడా వీరుడు.

అతడు 'సిగర్డ్' కాదంటే ఆమెకు నమ్మకం కుదరటంలేదు.

తాను భౌతికంగా పొరపడవచ్చు. కానీ తన మనస్సు ఎలా పొరపడుతుంది? తాను సిగర్డ్ కాక మరొక వ్యక్తి స్పర్శకు స్పందించిందన్న భావన ఆమె భరించలేకపోయింది.

సిగర్డ్ కాని వాడి స్పర్శకు తానిలా స్పందిస్తే, మరో యువతి స్పర్శకు సిగర్డ్ స్పందించటంలో దోషం ఏముంటుంది?

ఆమె స్పృహ వచ్చి కళ్లు తిరిచేవరకూ ఆ వీరుడు ఆమె వైపు చూస్తూ కూచున్నాడు.

ఆమె మనసు కరిగింది. 'ఎవరు నువ్వు?' అడిగింది.

తన కవచాలు, శిరస్త్రాణం తొలగిస్తూ చెప్పాడతడు 'నేను గున్నార్. సిగర్డ్‌ను వివాహమాడిన గుడ్రన్ సోదరుడిని'.

అతడివైపు పరిశీలనగా చూసింది బ్రన్‌హైల్డ్. ఎందుకో అతడి స్వరం మారినట్టుంది. మనిషిలో తేడా ఉంది. కానీ..అతడు తనమీద ప్రేమతో నిప్పులలో దూకి తనని రక్షించాడు.. కాదని ఎలా అనగలదు? తల వంచుకుంది బ్రన్‌హైల్డ్.

'నన్ను స్వీకరిస్తున్నావా?' అభ్యర్థిస్తూ అడిగాడు గున్నార్.

తల ఎత్తకుండానే అంగీకారం తెలిపింది బ్రన్‌హైల్డ్. అతడు ఆమెని తాకాడు.

ఆమె మనస్సు అల్లకల్లోలంగా ఉంది. ఎందుకంటే, ఇప్పుడితని స్పర్శ వేరుగా ఉంది.

ఆమె శరీరం ఇంతకుముందు స్పందించినట్టు స్పందించటంలేదు.

అతడు 'సిగర్డ్' అనుకున్నప్పుడు ఆమె మనసులో మల్లెలు పూచినట్టు ఇప్పుడు లేదు. ఇప్పుడు మనస్సు ఎడారిలానే ఉంది.

****

పెళ్లికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బ్రన్‌హైల్డ్ మనస్సు అతలాకుతలంగా ఉంది. సిగర్డ్‌ను మరచిపోలేకుండా ఉంది. గున్నార్‌ను ఆమోదించలేకుండా ఉంది.

ఇలాంటి పరిస్తితిలో గుడ్రన్, బ్రన్‌హైల్డ్‌ని చూడటానికి వచ్చింది.

ఆమె చేతిలో ఆమెకూ, సిగర్డ్‌కూ ప్రేమఫలంగా పుట్టిన పుత్రుడున్నాడు.

బ్రన్‌హైల్డ్ హృదయం భగ్గుమంది.

సిగర్డ్ ప్రసక్తిలేకుండా బ్రన్‌హైల్డ్ గుడ్రన్‌తో మాట్లాడుతున్నా ఆమె మనస్సు సిగర్డ్ నామజపం చేస్తోంది.

ఇంతలో గుడ్రన్ హఠాత్తుగా అంది.

'నా సోదరుడు నిన్ను మనసారా ప్రేమిస్తున్నాడు. సిగర్డ్ నిన్ను మరచిపోయాడు. నువ్వు కూడా సిగర్డ్‌ని మరచిపోయి నా సోదరుడిని మనసారా ప్రేమించు'

'నన్ను సిగర్డ్ మరచిపోయాడని నీకెలా తెలుసు?' వద్దనుకుంటూనే అడిగింది బ్రన్‌హైల్డ్.

'నాకు తెలుసు. ఎందుకంటే, నీమీద ప్రేమతో నువ్వు తనకి దక్కేట్లు చేయమని నా సోదరుడు సిగర్డ్‌ని బ్రతిమిలాడేడు. నువ్వు సిగర్డ్‌ని తప్ప మరెవరినీ దరి రానీయవని అందరికీ తెలుసు. అందుకే సిగర్డ్ నా సోదరుడి వేషంలో వచ్చి నిన్ను రక్షించాడు. నువ్వు స్పృహ తప్పి పడినప్పుడు సిగర్డ్ జారుకున్నాడు. నా సోదరుడు వచ్చి కూర్చున్నాడు. అతడే నిన్ను రక్షించాడని నమ్మించాడు. అర్థమయిందా, ఇప్పటికయినా సిగర్డ్‌కి నీ మీద ప్రేమలేదని గ్రహించు. గున్నార్‌తో బుద్దిగా జీవించు' చెప్పింది గుడ్రన్.

గుడ్రన్ మాటలు అర్థమవటానికి సిగర్డ్‌కు సమయం పట్టింది. అర్థమయ్యేసరికి ఆమె శరీరం సాంతం ఆగ్రహజ్వాలలో దగ్ధమవసాగింది.

****

పెళ్లి తంతు జోరుగా సాగుతోంది. నాలుగువైపులా నిప్పులు నింగికి ఎగుస్తూ, చీకటిని పారద్రోలుతున్నాయి.

'బ్రన్‌హైల్డ్‌ని రమ్మను' పిలిచారెవరో.

ఆ పిలుపును అందుకుని వచ్చిన బ్రన్‌హైల్డ్‌ని చూసినవారంతా హాహాకారాలుచేశారు. బ్రన్‌హైల్డ్ పెళ్లికూతురు దుస్తుల్లో రాలేదు. యుద్దానికి సిద్దంగా వచ్చినట్టు వచ్చింది. ఆమె చేతిలో ఆమె ఎప్పుడో మూలపారేసిన డాలు ఉంది.

'ఏమిటిది?' ఎవరో అడిగారు.

ఆమె చుట్టూ చూసింది. తనవైపే చూస్తున్న సిగర్డ్ కనిపించాడు.

పెద్దగా అరుస్తూ అతడిపైకి దూకింది. జరుగుతున్నదేమిటో అర్థమయ్యేలోగా తన డాలుతో అతడి తలను ముక్కలు చేసింది.

'సిగర్డ్..నేను నిన్ను ప్రేమించాను. నువ్వు నన్ను మోసం చేశావు. వాల్కైరీ ప్రేమ నిప్పుతో చెలగాటం. వాల్కైరీని అవమానించటం అంటే నిప్పుల్లో దగ్ధమవటమేనని అర్థంకావాలి' అని పిచ్చిపట్టినట్టు అరిచింది.


మరో దెబ్బతో సిగర్డ్ మూడేళ్ల కొడుకుని పచ్చడి చేసింది. పెద్దగా అరుస్తూ కిందపడి ఉన్న సిగర్డ్ శరీరాన్ని ఎత్తి మంటల్లో విసిరింది.

అందరూ హాహాకారాలు చేసేలోగా, 'సిగర్డ్' అని హృదయ విదారకంగా అరుస్తూ తానూ నిప్పుల్లోకి దూకింది.ఏ ప్రేమాగ్నిలో వారిద్దరూ దగ్ధమై నూతన జన్మనెత్తారో, ఆ ప్రేమాగ్ని విద్వేషాగ్నిలా మారి వారిద్దరినీ బూడిదచేసింది.

దారి చూపుతారా



బాలలూ! పెంగ్విన్ గారికి తమ ఇంటికి వెళ్లే దారి చూపుతారా.



చుక్కలు కలపండి



మంచి యజమాని

కథ

వజ్రపాణి ఆటోమెకానిక్‌గా మంచి పేరు తెచ్చుకున్నాడు. ఆటోలు రిపేర్ చేయడమేగాక వాటి విడిభాగాలు సైతం అమ్మకాలు చేసేవాడు. పదిమందిలో మంచిపేరు తెచ్చుకుని ఎదుగుతున్న సమయంలో ఓ వ్యక్తి వచ్చి 'అయ్యా! నాపేరు దిగంబర్. ఐదేళ్లుగా ఆటో డ్రైవర్ పనిచేస్తున్నాను. ఆటోలు బాగుచేయడం కూడా వచ్చు. ఐతే ఆటోడ్రైవర్‌గా స్థిరపడాలనుకుంటున్నాను. పొట్టచేత పట్టుకుని ఈ ఊరు వచ్చాను. మీ వద్ద డ్రైవర్ పని దొరుకుతుందా?' అడిగాడు.

అందుకు వజ్రపాణి 'నేను ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నాను. ఐతే నాకు ఒక ఆటో ఉంది. రోజుకు ఇంత అని అద్దె చెల్లించి ఆటో నడుపుకుంటానంటే నాకు అభ్యంతరంలేదు' అన్నాడు వజ్రపాణి.

'అలాగేనండి. మీరు ఎప్పుడు వచ్చి పనిలో చేరమంటే అప్పుడే చేరతాను' అన్నాడు దిగంబర్.

'రేపు చాలామంచి రోజు. వచ్చి ఆటో తీసుకుని వెళ్లండి' అన్నాడు వజ్రపాణి.

మరుసటిరోజు దిగంబర్ వచ్చి ఆటో తీసుకుని వెళ్లాడు. ఖాళీ సమయాలలో ఆటోలుకూడా రిపేర్ చేసేవాడు. ఈవిధంగా దిగంబర్ డ్రైవర్‌గానే గాక మెకానిక్‌గా కూడా ఎదిగాడు. పదేళ్లు గడిచింది. దిగంబర్ సంపాదించిన డబ్బులు అతని విలాసవంతమైన జీవితానికి సరిపోయేవికావు. పైగా ఇద్దరు పిల్లల్ని చదివించాలి. దాంతో అతడికి సొంత ఆటో కొనుక్కొని బాగా సంపాదించాలని కోరిక కలిగింది. ఐతే పొదుపనేది లేకుండా డబ్బు ఖర్చు చేయడం వల్ల ఆటో కొనడానికి డబ్బు సమస్య అయింది. అప్పుచేసి కొనాలి. అందుకే ధైర్యంచేసి పనిమానేస్తున్నానని వజ్రపాణికి చెప్పలేకపోయాడు. తను పనిచేయడం వల్లనే వజ్రపాణి ఆర్థికంగా ఎదిగాడని దిగంబర్ భావన. ఒకరోజు దిగంబర్ ధైర్యాన్ని కూడగట్టుకుని పనిమానేస్తున్నానని చెప్పాడు.

'అదేమిటి దిగంబర్! నీకు వచ్చిన కష్టం ఏమిటి? ఎందుకు మానేయ్యాలనుకుంటున్నావు?' అడిగాడు.

'ఆటో కొనుక్కోవడానికి డబ్బులున్నాయా?' అడిగాడు వజ్రపాణి.

'అప్పుచేయాలనుకుంటున్నాను' చెప్పాడు దిగంబర్.

'అప్పుచేస్తే వచ్చే డబ్బు వడ్డీ కట్టడానికే సరిపోతుంది. ఎదగాలను కోవడంలో తప్పులేదు. అయితే జీవితానికి ప్రమాదంలేని మంచిమార్గం ద్వారా ఎదగాలి' అన్నాడు వజ్రపాణి.

వజ్రపాణికి ఆమాటలు నచ్చలేదు. నేను పనిమానేస్తున్నానంతే' చెప్పాడు.

'అలాగే దిగంబర్. నీ జీవితం నీ ఇష్టం. అయితే ఒక ఆటో రిపేరుకు వచ్చింది. దాన్ని బాగుచేసి వెళ్లు' అన్నాడు వజ్రపాణి.

'పనిమానేస్తున్నానని చెబితే మళ్లీ చెబుతాడేమిటి ఈయన?' దిగంబర్ మనసులోనే అసహనానికి లోనయ్యాడు. అంతలోనే 'ఒక్క ఆటోనే కదా? ఈపూటకు రిపేర్ చేసి పీడ వదిలించుకుంటాను' అని మనసులోనే అనుకుని దిగంబర్ ఆటో రిపేర్ చేయడం మొదలు పెట్టాడు. ఆటోను అయిష్టంగానే రిపేర్ చేస్తున్నాడు. మంచి విడిభాగాలు వేసి రిపేర్ చేయకుండా, చేతికందిన నాసిరకం వస్తువులతో ఆటోను రిపేర్ చేసి, యజమానికి ఆ సంగతి చెప్పాడు.



'దిగంబర్! నువ్వు ఎంతోకాలంగా అంకితభావంతో నాకు సేవలు చేశావు. అందుకే బహుమతిగా ఇప్పుడు నువ్వు రిపేర్ చేసిన ఆటోని నీకే బహుమతి గా ఇస్తున్నాను. తీసుకో' అన్నాడు వజ్రపాణి.

యజమాని మంచితనానికి అవాక్కయ్యాడు. తనకే బహుమతిగా ఇస్తారని తెలియక నాసిరకం వస్తువులతో దాన్ని రిపేరు చేశాడు. వెంటనే యజమానికి క్షమాపణ చెప్పాడు. 'అయ్యా! మీ ఎదుగుదల చూసి ఓర్వలేక పనిమానేసి, అప్పుచేసి ఆటో కొనుక్కోవాలనుకున్నాను. మంచితనంతో నా కళ్లు తెరిపించారు. ఈరోజు నుండి విలాసాలకు పోకుండా డబ్బు పొదుపు చేసి ఆటో కొనుక్కుంటాను. అంతవరకు మీ వద్దనే పనిచేస్తాను. అంగీకరించండి' అన్నాడు.

'భలేవాడివే దిగంబర్. నా ఎదుగుదలలో నీ సేవలు కూడా ఉన్నాయి. ఆ ఆటోని నాణ్యమైన భాగాలతో రిపేరు చేసి నువ్వే ఉంచుకో. ఉదయంపూట నా గ్యారేజీలో పనిచెయ్యి. సాయంత్రం ఆటోనడుపుకో. దుబారాను తగ్గించుకో. ఖచ్చితంగా జీవితంలో ఆర్థికంగా ఎదుగుతావు' అన్నాడు వజ్రపాణి.

యజమాని చెప్పినట్లే నడుచుకుని వజ్రపాణి త్వరలోనే ఆర్థికంగా ఎదిగి, పిల్లలకు పెద్దచదువులు చదివించగలిగాడు.

–షేక్ అబ్దుల్ హకీం జాని, తెనాలి.





వార్త ఆదివారం

మీకు తెలుసా?

ఈసఫ్ నీతి కథలు పిల్లలందరూ చదివే ఉంటారు. అయితే ఆ కథల్ని రాసిన ఈసఫ్ గురించి చాలామందికి తెలిసి ఉండదు. ఈసఫ్ సార్డిస్ అనే (గ్రీసు) ప్రాంతంలో క్రీ.పూ. 620లో బానిస కుటుంబంలో పుట్టాడు. బానిసత్వం నుంచి విముక్తి పొంది ఎన్నో దేశాలు తిరుగుతూ ఆఖరికి సార్డిస్‌లో రాజుదగ్గర కొలువులో చేరాడు. డెల్ఫీ అనే ప్రాంతంలో బంగారాన్ని ప్రజలకు పంచాలని వచ్చాడు. కానీ వారు అక్రమంగా, అన్యాయంగా ప్రవర్తించటంతో విసిగి, దాన్ని పంచకుండా రాజుకి ఇచ్చేశాడు. అంతే..డెల్ఫియన్స్ అతణ్ని చంపేశారు. అన్యాయంగా అతణ్ని చంపిన పాపం ఊరికే పోలేదు. ఆ ప్రజలు అంతులేని కష్టనష్టాలు అనుభవించారు. దాంతో వారు పశ్చాత్తాపం ప్రకటించారు. అయినా చేతులు కాలాక ఆకులు పట్టుకుని ఏం లాభం? 'ది బ్లడ్ ఆఫ్ ఈసఫ్' అనే మాట అలా వాడుకలోకి వచ్చింది. తప్పు చేస్తే శిక్ష అనుభవించక తప్పదు అని దాని అర్థం. ఏథెన్స్‌లో ఈసఫ్ విగ్రహాన్ని లిసిపస్ అనే శిల్ప కారుడు నెలకొల్పాడు.

–అచ్యుతుని రాజ్యశ్రీ

హలో ఫ్రెండ్...



చిన్నారుల ప్రశ్నలకు

వార్త సిఎండి, మేనేజింగ్ ఎడిటర్

గిరీష్ అంకుల్ సమాధానాలు

డి.వంశీధర్, గుంటూరు.


ప్రశ్న: గిరీష్ సంఘీ అంకుల్ గారికి నమస్తే. నేను ఏడో తరగతి చదువుతున్నాను. ఆమ్ల వర్షాలు అంటే ఏమిటి? ఇవి ఎలా వస్తాయి? దయచేసి వివరించండి.

జవాబు: వంశీధర్! స్వచ్ఛమైన వర్షపు నీటి పిహెచ్ విలువ 5.7 నుంచి 5.5 వరకు ఉంటుంది. ఈ విలువ ఇంకా తగ్గితే ఆ నీటికి ఆమ్లలక్షణం ఏర్పడుతుంది. ఆమ్ల లక్షణం కలిగిన వర్షపునీటిని ఆమ్లవర్షాలు అంటారు. పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యాల వల్ల ఆమ్లవర్షాలు ఏర్పడుతాయి. పరిశ్రమలు విడుదల చేసే వ్యర్థ వాయువులలో సల్ఫర్ డై ఆక్సైడ్ ముఖ్యమైంది. అలాగే వాహనాల పొగ నుంచి విడుదలైన వ్యర్థ వాయువులలో సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్‌లు ఉండి గాలిని కలుషితం చేస్తాయి. ఇవి వాతావరణంలో కలిసి, కాంతి రసాయన చర్యలో పాల్గొని, తేమ అణువులతో చర్యపొంది సల్ఫర్ డై ఆక్సైడ్‌లు -సల్ఫ్యూరిక్ ఆమ్లంగాను, నైట్రోజన్ ఆక్సైడ్‌లు- నైట్రిక్ ఆమ్లంగాను అలాగే కొన్నిచోట్ల క్లోరైడ్ కాలుష్యాల వల్ల హైడ్రోక్లోరిక్ ఆమ్లము ఏర్పడుతాయి. ఆమ్లవర్షాలు ఈ మూడు ఆమ్లాల మిశ్రమంగా ఉంటాయి. ఇందులో సల్ఫ్యూరిక్ ఆమ్లము చాలా ఎక్కువగా దాదాపు 70శాతం వరకు ఉంటుంది. హైడ్రోక్లోరిక్ ఆమ్లం చాలా తక్కువగా ఉంటుంది. పరిశ్రమలు, వాహనాలు ఎక్కువగా ఉన్న మహానగరాలలో ఆమ్ల వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ముఖ్యంగా ఇంగ్లాండ్, అమెరికా, రష్యా, నార్వే, కెనడా, జపాన్, నెదర్‌లాండ్స్, స్వీడన్, జర్మనీ మొదలైన దేశాలలో ఆమ్ల వర్ష ప్రభావము ఎక్కువగా ఉంది. మనదేశంలో మహానగరాలైన ఢిల్లీ, కోల్‌కతా, ముంబయి, చెన్నైలలో కూడా తక్కువ ఆమ్ల స్థాయి ఉన్న ఆమ్లవర్షాలు కురిశాయి. ఇవి రెండురకాలు. తడి ఆమ్లవర్షాలు, పొడి ఆమ్ల వర్షాలు. సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్‌లతో కాంతి రసాయన చర్యలు జరిగి వాతావరణంలోని తేమకణాలతో ముడిపడి తడి ఆమ్ల వర్షాలు ఏర్పడతాయి. తేమకు బదులుగా ధూళికణాలను ఆశ్రయించి నైట్రేట్‌లు, సల్ఫేట్‌లుగా మారి చివరకు భూమిపై చేరి మట్టిలో కలిసి ఏర్పరచే వర్షాలను పొడి ఆమ్ల వర్షాలు అంటారు.

కె.శశి, నల్గొండ.

ప్రశ్న: గిరీష్ సంఘీ అంకుల్ గారికి నమస్కారాలు. నేను ఏడో తరగతి చదువుతున్నాను. నీడ ఎలా ఏర్పడుతుంది? దయచేసి చెప్పండి.

జవాబు: శశీ! మూలం నుండి కాంతి ప్రసార సూటిమార్గాన్ని ఎవరైనా,ఏ వస్తువైనా నిరోధిస్తే, దానివల్ల నీడ ఏర్పడుతుంది. అప్పుడు, ప్రాణులైనా, వస్తువులైనా వాటి అంచులనుండి వెలుగు వెళ్లి ఆయారూపాల్ని సృష్టిస్తుంది. దాన్నే మనం నీడ అంటాం.



‘పటచిత్ర’ కళకు ఆటపట్టు ‘నయా’!

‘పటచిత్ర’ కళకు పెట్టింది పేరు పశ్చిమబెంగాల్‌లోని మిడ్నాపూర్ జిల్లాలో ఉన్న ‘నయా’ గ్రామం. ఈ పల్లెలో 250 మంది పటువాలు (చిత్రకారులు) ఉన్నారు. వీరు జానపదకళాకారులు. వీరిలో పెయింటర్లు, గీత రచయితలు, గాయకులు, నటులు అందరూ ఉంటారు. ఈ సంప్రదాయ పెయింటర్ సింగర్లు, ప్రాచీన జానపద కళ అయిన పటచిత్ర (వర్ణనాత్మక నిడుపాటి చిత్తరువు)లో ప్రత్యేక నైపుణ్యం సాధించినవారు. పటువ కమ్యూనిటీవారు 13వ శతాబ్దం నుంచే ఈ ప్రాచీన పటచిత్ర కళను సాధన చేశారు. ఈ సంప్రదాయ చిత్రకారులు ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి సంచరిస్తూ ఆయా గ్రామాల్లోని ప్రజలను తమ కళ ద్వారా వినోదింపజేస్తారు, విద్యావంతుల్ని చేస్తారు. హ్యాండ్ పెయింటెడ్ స్క్రోల్‌ను తెరిచి, ఫ్రేములవారీగా చూపుతూ, వారే రాసుకుని, రాగాలు కట్టుకున్న సంబంధిత పాటలను పాడుతారు. వీటిలో పురాణగాథలు, గిరిజన జానపదకథలు, సమకాలీన అంశాలపై వర్ణనలు, సందేశాలు ఉంటాయి. వీరి కళలను చూసి, విని ఆనందించే జనం వారికి ప్రతిఫలంగా డబ్బు, బియ్యం, కూరలు వంటివి ఇస్తారు.







అయితే కాలక్రమంలో ఈ కళపట్ల ఆదరణ తగ్గిపోయింది. అది గుర్తించే పటచిత్ర కారులు సమకాలీన అంశాలను తమ కళలో చొప్పించారు. ఇందులో భాగంగానే కొంతమంది పటువాలు కలిసి ‘నయా’ లో ‘పటచిత్ర విలేజ్’ను నెలకొల్పారు. క్రమంగా వారి కళ పూర్వ వైభవాన్ని సంతరించుకుని, ఆదరణ పెంచుకొంది. పతనావస్థ అనంతరం పునరుజ్జీవం పొందిన పటచిత్రకళను ఇప్పుడు అక్కడి యువతరం తమ హాబీగా, వృత్తిగా చేపట్టి ఆ కళలో రాణిస్తున్నారు.

ఇక ‘పటా’ను ఎలా రూపొందిస్తారంటే.. కమర్షియల్ పోస్టర్ పేపర్‌లను కొన్నిటిని తీసుకుని, వాటన్నిటిని కలిపి కుట్టి కాన్వాస్‌గా తయారుచేస్తారు. దానిపై పెయింటింగ్ వేస్తారు. తొలిరోజుల్లో జూట్ ఫైబర్ కాన్వాస్‌ను వాడేవారు. వృక్ష సంబంధ రంగులను, ల్యాంప్ బ్లాక్‌ను మారేడు చెట్టునుండి వచ్చే స్రావంతో ఖాళీ కొబ్బరి చిప్పల్లో కలుపుతారు. ఆతర్వాత సన్నని కాటన్ క్లాత్‌ను పెయింటింగ్ వెనుకభాగాన అతికిస్తారు. ఆ తర్వాత ఈ స్క్రోల్‌సను ఎండలో పెట్టి ఆరబెడతారు. పటువాలు ఉడెన్ సావనీర్‌లను, అలంకారిక హేంగింగ్‌లను కూడా పెయింట్ చేస్తారు. అంతేకాదు, మట్టిగోడలను సైతం కొట్టేచ్చే సహజరంగులతో పెయింట్ చేస్తారు.

ప్రస్తుతం నయాలోని పటువాలు దీర్ఘచతురస్రాకార, చతురస్రాకార పెయింటింగ్‌లను వేర్వేరు సైజులలో రూపొందిస్తున్నారు. వీరిలో కొద్దిమంది మాత్రం ఇప్పటికీ సంప్రదాయమైన 20 అడుగుల పొడవుండే స్క్రోల్స్‌ను తయారు చేస్తున్నారు. కథాంశాలను కూడా ఎంతో వైవిధ్యంతో రూపొందిస్తున్నారు. మచ్చుకు 9/11 అటాక్, ఫ్రెంచి విప్లవం, మదర్ థెరిసా జీవితం, 2004 వచ్చిన సునామీ వగైరాలు. అలాగే సామాజికపరంగా సందేశాత్మక అంశాలు.. చెట్ల సంరక్షణ, ఆడశిశువుల భ్రూణహత్యలు, బాలల అక్రమ రవాణా, ఎయిడ్స్ చైతన్యం మొదలైనవి కూడా వీరి పెయింటింగ్‌లలో చోటుచేసుకుంటున్నాయి.

పటచిత్ర సంప్రదాయం తరతరాలుగా తండ్రి నుంచి బిడ్డలకు సంక్రమిస్తోంది. కానీ నేడు ఎంతో మంది పటువా మహిళలు ఈ కళను చేపట్టి దుఖుష్యమ్ చిత్రకార్ (సీనియర్ పెయింటర్) పర్యవేక్షణలో అందులో నైపుణ్యం సాధిస్తున్నారు. వీరు చిత్రకారులుగా రాణించడమే కాదు, వారి తెగలో నాయకులుగా కూడా రూపొందుతున్నారు.

‘కళ జీవించేందుకు’ (ఆర్ట్ ఫర్ లైవ్లీహుడ్) పేరిట వీరు స్థానిక అభివృద్ధికి కూడా పాటుపడుతున్నారు. ఇప్పుడు పటువాలు వస్త్రాలపై, మట్టి, సిరామిక్ వస్తువులపై కూడా పెయింటింగ్ చేస్తున్నారు. ‘బంగ్లానాటక్ డాట్. కామ్’ అనే ఎన్జీవో సహాయంతో పటువాలు పెయింటర్ల సహకార సంఘం–‘చిత్ర తరు’ను స్థాపించారు. ఈ సంస్థ వీరికి కొత్త మార్కెట్లను, ఆడియెన్స్‌ను వెదికిపెడుతుంది. దీని ఫలితంగానే ఇప్పుడు ‘పటచిత్ర’కళకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ గ్యాలరీలలో చోటు దొరికింది. ఈ గ్రామానికి చెందిన చాలామంది పటువాలకు

ప్రెసిడెంట్ అవార్డ్ కూడా లభించింది. మనదేశంలోను, విదేశాలలో జరిగే ఎగ్జిబిషన్‌లలో, యు.ఎస్, జర్మనీ, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, బ్రిటన్, స్వీడన్, చైనాలలో జరిగే సాంస్కృతిక మార్పిడికార్యక్రమాలు, పండగల్లో వీరు పాల్గొంటున్నారు. వీరి కళ విస్తృతంగా వ్యాపించడంతో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కళల సేకర్తలు, కళలపట్ల ఆసక్తిగలవారు ఇప్పుడు 'నయా' గ్రామాన్ని సందర్శిస్తున్నారు.



2010 సంవత్సరం నుండి 'చిత్రతరు' కూడా ప్రతి సంవత్సరం నవంబరులో 'పాట్ మాయ' పేరిట మూడురోజుల ఉత్సవాన్ని జరుపుతూ, పటచిత్రకళ పునరుజ్జీవంలో స్థానిక కళాకారుల విజయాలకు పెద్దపీట వేస్తోంది. ఈ 'పాట్ మాయ' ఫెస్టివల్‌లో ఆధునిక పెయింటింగ్‌లతో పాటు, వందలాది ఏళ్ల కిందటి స్క్రోల్స్‌ను కూడా ప్రదర్శిస్తోంది. గ్రామస్థులు తమ ఇంటి మట్టిగోడలను వర్ణరమణీయ పటచిత్రకళతో అలంకరిస్తారు. మైదానప్రాంతాలలో తాళ్లపై స్క్రోల్స్‌ను వేలాడదీస్తారు. ఎక్కడ చూసినా పుష్పాలంకరణతో గ్రామాన్ని కన్నులపండుగగా తీర్చిదిద్దుతారు. ఆ గ్రామంలో హోటల్ అనేదే లేనందున, వారి గృహాలను, గుడారాలను అతిథుల తాత్కాలిక నివాసానికి కేటాయిస్తారు.

ఫెస్టివల్ సందర్భంలో గుడారాలన్నీ సాంస్కృతిక హబ్‌గా మారిపోతాయి. ఇక్కడ సందర్శకులు పటచిత్ర కళ గురించి విశదంగా తెలుసుకోగలుగుతారు. వర్క్‌షాపులను సైతం నిర్వహిస్తారు. కథలు వినిపిస్తారు. వైవిధ్యభరితమైన పట ఆర్ట్ వర్క్‌ను అమ్మకానికి అందుబాటులో ఉంచుతారు. సుప్రసిద్ధ కళాకారుల సంగీత, నృత్య కార్యక్రమాలు సాయంకాలంనుడి నుండి రాత్రి వరకు సాగుతూంటాయి. అలాగే మేరీగోల్డ్, ఇండిగో, టేకు ఆకులు, స్రాఫన్, పసుపుల నుండి సహజ రంగులను ఎలా తీసుకుంటారన్నది నేరుగా చేసి చూపుతారు. చమురు లాంతర్లు సృష్టించే వెలుగు, నీడలు కాన్వాస్‌లపై మ్యాజిక్ చేస్తుండగా పటువా చిత్రకారులు కథాంశాన్ని తామే రాసుకున్న పదాలలో పాడుతుంటే ప్రేక్షకులు మంత్రముగ్ధులవుతారు. ■

లోకం పోకడ...

ప్రపంచంలోనే ఎత్తయిన ఆవు...



ఈఫొటోలోని ఆవును చూశారా? పేరు డేనియల్. దీని పొడవెంతో తెలుసా? 6 అడుగుల, 4 అంగుళాలు. దీని బరువు 164 స్టోన్. కేలిఫోర్నియాలోని యురేకాకు చెందిన కెన్ ఫార్లే దీని యజమాని. ఈ ఆవు రోజుకు 100 పౌండ్ల ఎండు గడ్డి, 15 పౌండ్ల ధాన్యం తింటుంది. 100 గ్యాలన్ల నీరు తాగుతుంది. డేనియల్ ఆర్నెల్ల వయసులో ఉన్నప్పుడు యజమాని కుటుంబానికి ఆవు అసాధారణంగా పెద్దగా ఉన్నట్లు అనిపించిందట. అప్పటివరకు బాటిల్ ఫీడింగ్ ఉన్నా, ఆర్నెల్ల వయసు రాగానే అది యజమాని చేతిలోని బాటిల్‌ను తోసిపడేసిందట. ఇప్పుడు కెన్ ఫారెల్ డేనియల్ తాజా కొలతలను గిన్నెస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారికి పంపారట. అధికారికంగా డేనియల్ ప్రపంచంలోనే పొడవైన ఆవు అని వారు ప్రకటిస్తారని యజమాని ఆత్రంగా ఎదురుచూస్తున్నాడు. గత సంవత్సరం వరకు ఇలినాయిస్‌కు చెందిన బ్లాజమ్ అనే ఆవు పొడవైన ఆవుగా రికార్డులో ఉంది. అయితే 2015 మే నెలలో బ్లాజమ్ మృతిచెందింది. బ్లాజమ్ పొడవు 6 అడుగుల 2 అంగుళాలు. హోలిస్టీన్ జంతువులు సాధారణంగా సైజులో పెద్దవిగానే ఉంటాయి గాని, డేనియల్ వాటికంటే కూడా కొంచెం పెద్దదిగా ఉంది అంటాడు కెన్. సాధారణ ఆవు కంటే డేనియల్ 4 రెట్ల ఆహారం ఎక్కువగా తింటుంది. ఇకపై డేనియల్‌ను తమ సంరక్షణలో కాకుండా, లాస్ట్ కోస్ట్ హే ఫారమ్‌లో ఉంచాల్సి రావటం ఒకింత బాధగా ఉందంటాడు కెన్.





మంచికి మారుపేర్లు..

బ్రిటన్‌లోని ఎత్తైన పర్వతమైన బెన్ నెవిస్ దగ్గర ఓ కుక్క తప్పిపోయింది. ఆ ప్రాంతంలో ఉష్ణోగ్రత మైనస్ 3 డిగ్రీలుగా ఉంటుంది. అలాంటి వాతావరణంలో హారిస్ (కుక్కపేరు) తప్పిపోయింది. అక్కడికి సమీపంలో ఉన్న ఫోర్ట్ విలియమ్‌లో దాని యజమానులు క్రిస్టాఫ్, అలిసన్ ద్యుప్లెసిస్ డెంటిస్ట్‌లుగా పనిచేస్తున్నారు. వారికి మిత్రులు ఫోన్ చేసి హారిస్ ఒక లేడిని వెంటాడుతూ పర్వతాలవైపు వెళ్లిందని చెప్పారు. దాంతో వారు ఎంతో భయపడ్డారు, బాధపడ్డారు. అంతలో ఇద్దరు పర్వతా రోహకులు హారిస్‌ను చూసి, దాని మెళ్లో ఉన్న ట్యాగ్‌ను చూసి, దాన్ని పెంచుకున్నవారి ఇంటి ఫోన్ నెంబర్‌ను తెలుసుకొని ఫోన్ చేశారు. ఆ ఫోన్‌ను వందలాది మైళ్లదూరంలో ఉన్న లింకన్‌షైర్‌లోని స్పాల్డింగ్‌లో ఉన్న క్రిస్టాఫ్ తల్లి రిసీవ్‌చేసుకుంది. క్రిస్టాఫ్, అతడి భార్య ఉండేదక్కడే. క్రిస్టాఫ్ తల్లి తమ చిరునామా తెలియజేయడంతో ఓ ట్యాక్సీ ఏర్పాటుచేసి హారిస్ ఇంటికి క్షేమంగా చేరేట్లు చేశారు. తమ పెంపుడు కుక్క క్షేమంగా చేరటంతో వారు ఎంతో సంతోషించారు. అయితే తమ కుక్కను రక్షించిన వారికి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నారుకానీ పర్వతారోహణలో ఉండటంతో వీలుపడలేదు. క్రిస్టాఫ్, డచ్ స్నేహితులతో కలిసి హారిస్ వాకింగ్‌కు వెళ్లి అలా తప్పిపోయింది. కుక్కపట్ల అంత కారుణ్యం చూపిన ఆ పర్వతారోహకులు మంచికి మారుపేర్లుకదూ.

కథ

ఆకతాయి అర్జున్

– కె.రాధాకృష్ణ

కంచెగా వాడిన ముళ్లకంప అడ్డు తీసుకొని అర్జున్ మెల్లగా నక్కి నక్కి జామతోటలోకి ప్రవేశించాడు. వెనకే స్నేహితులిద్దరూ దూరారు. నోరూరించే దోరగాయలు దండిగా ఉన్న జామచెట్టునొకదానిపైకి అర్జున్ చకచకా ఎక్కాడు.


అంతవరకు ఆకుకూర మళ్లకు నీళ్లు పట్టిన వెంకటరాముడు కాలువనీళ్లు మళ్లించడానికి ఇటువైపు కదిలాడు. చెట్టుకింద స్నేహితులకు కొన్ని కాయలు వేసి, తన జేబులు కూడ నింపుకున్న అర్జున్, వెంకటరాముడిని చూశాడు. చెట్టుపైనుండి గభాలున కిందకు దూకి కంతగుండా బయటకు పరిగెత్తాడు.

పరిగెత్తుతున్న పిల్లలను చూసిన వెంకటరాముడు “ఎవర్రా అది? గాడిదకొడుకుల్లారా!” అని అరుస్తూ చేతికందిన రాళ్లను వీళ్లవైపు విసిరాడు. అర్జున్ వెనకే ఇద్దరు స్నేహితులు కూడ అందకుండా పరిగెత్తారు.

కొత్తూరు జామతోటలకు ప్రసిద్ధి. ఊరిపక్కన పారుతున్న నక్కలవాగు పొడుగునా అన్నీ పళ్లతోటలే. వాగుకు, ఊరికి మధ్యలో ఒక పెద్ద నీటిమడుగుంది. దానికి ఒకవైపు దిగడానికి మెట్లున్నాయి. ఆ మడుగుపక్కనే ఒక పెద్ద ఊడల మర్రి ఉంది. ఆ సమీపంలోనే ఆ ఊరి ప్రాథమికోన్నత పాఠశాల ఉంది. అందులోనే అర్జున్, అతని స్నేహితులు ఆరవ తరగతి చదువుతున్నారు.

దుర్గాప్రసాద్, శారదమ్మ దంపతులకు అర్జున్ ఒక్కడే కొడుకు. వాడు నడక నేర్చిన నాటినుండే వాడి అల్లరి కూడ మొదల య్యింది. వాడి తుంటరి పనులకు అప్పుడప్పుడు తల్లిదండ్రులకు తలవంపులొచ్చేవి. గోలీలు, బొంగరాలు, చిల్లకర్రా.. ఏ ఆటైనా అర్జున్‌దే పైచేయి. చదువులో కూడ వాడే ఫస్టు. అందుకే వాడెంత అల్లరి చేసినా అందరికీ వాడంటే ఇష్టం.

అర్జున్‌కు ఆ ఊరి ఆటోస్టాండు దగ్గరున్న రామదాసు హోటల్లోని నెయ్యి వేసిన స్పెషల్ దోశంటే భలే ఇష్టం. ఆ దోశకోసం వాడు ఏమి చేయడానికైనా వెనుకాడడు. అందుకోసం ఎవరితోనైనా పందెం కాసి నెగ్గుతుంటాడు. ఇప్పుడు చేసిన జామకాయల దొంగతనం కూడ అలాంటిదే.



ఆ మరుసటి రోజు సెలవైనందున పిల్లలందరూ మర్రిచెట్టుకింద చేరి క్రికెట్ ఆడుకుంటున్నారు. చాకలి మల్లన్న మడుగులోకి దిగి బట్టలుతుక్కుంటున్నాడు. స్కూల్ వెనుకవైపున్న జామతోటలో నుండి వెంకటరాముడు గట్టిగా అరుస్తూ గాడిదలను తరుముకుంటూ వస్తున్నాడు.

గాడిదల అరుపులు విని మడుగులో బట్టలుతుక్కుంటున్న మల్లన్న చప్పున పైకొచ్చాడు.

అక్కడ మల్లన్నను చూడగానే వెంకటరాముడు ఇంతెత్తున ఎగిరిపడుతూ “బుద్ధిలేదా నీకు? గాడిదలను ఊరిమీద వదిలేస్తావా?” అని అరిచాడు.

అటుగా వస్తున్న నారాయణప్ప ఇద్దరికి సర్దిచెప్పాడు.

అక్కడ ఆడుకొంటున్న అర్జున్ చెవిని పట్టుకొని నారాయణప్ప వాడితో “ఏమీ ఏరగనట్టు ఇక్కడ ఆడుకుంటున్నావా? ఇది నీ పనే గదరా! పొద్దున్నే నువ్వు గాడిదలను అదలిస్తుంటే ఎందుకోననుకున్నాను” అన్నాడు.

వాడు చెవిని విడిపించుకుంటూ “ఆ వెంకటరాముడు మామ నిన్న మమ్మల్ని గాడిద కొడుకుల్లారా! అని తిట్టాడు” చెప్పాడు.

“సరె... సరె. ఇంకోసారి చేస్తే మీ నాన్నతో చెప్తా.. జాగ్రత్త” అంటూ వెళ్లిపోయాడు, నారాయణప్ప.

శివాలయం వీధిలో అర్జున్‌వాళ్ల చిన్నమ్మ అనసూయమ్మ ఇల్లుంది. ఆమె నాలుగేళ్ల కూతురు ‘బుజ్జి’ అంటే అర్జున్‌కు చాలా ఇష్టం. బాగా ఆడిస్తుంటాడు.

ఒకరోజు వాడు అటువైపు వెళ్తూ బుజ్జికోసం ఇంట్లోకి చూశాడు. అప్పుడే అనసూయమ్మ వంట ఇంట్లోనుండి బయటకు వస్తూ గాడిపొయ్యి పక్కనున్న అరుగుమీద బొమ్మలతో ఆడుకుంటున్న బుజ్జివైపు చూసింది. బుజ్జివెనుక గోడనానుకొని మూరెడుకన్నా కొంచెం పొడుగున్న కట్లపామొకటి స్తబ్దుగా కదలుతూ కనబడింది.

ఆమె భయంతో వణికిపోతూ “అమ్మో! పాము... పాము... బుజ్జీ! ముందుకు జరుగు” అని అరుస్తూ అరుగుపైకి ఒక్క ఉదుటున గెంతింది.

భయంతో చిన్నమ్మ అరుపులు విని అర్జున్ ఇంట్లోకి పరిగెత్తుకొని వచ్చాడు.

అనసూయమ్మ పాపను వాటేసుకొని అవతలకు దొర్లింది. ఈ అలజడికి బెదిరిపోయిన పాము వాళ్ల వైపే కదలసాగింది.

అర్జున్ వెంటనే స్పందించి అరుగుపైకి ఎగిరి రెండంగల్లో పాముదగ్గరకెళ్లి దాని తోకను పట్టి ఇవతలికి విసరివేసాడు.

పాము అక్కడ గాడిపాట్లో కట్టేసున్న పాడి ఆవుముందు పడింది. అది చూసిన అర్జున్ వెంటనే అరుగుపైనుండి కిందకు దూకి మూలనున్న పుల్లల పొరకను అందుకొని దాన్ని తిప్పేసి పిడితో పాముతలపై నాలుగైదుసార్లు బాదాడు.

ఈలోగా అనసూయమ్మ పాపను ఎదకు కరచుకొని "పాము... పాము..." అని అరుస్తూ బయటకు పరిగెత్తింది. ఆ అరుపులకు వీధిలోని జనం కర్రలతో పరిగెత్తుకుంటూ వచ్చి ఇంట్లోకి చూసారు. అక్కడ అర్జున్ పొరకతో పామును చావబాదుతున్నాడు.

అక్కడికొచ్చిన అందరూ అర్జున్ ధైర్యాన్ని మెచ్చుకుంటూ ఆకాశానికెత్తేసారు. ఈ సంఘటనలో అర్జున్ చిన్న సైజు హీరో అయ్యాడు. ఆ సాయంత్రం వాళ్ల చిన్నాయన అర్జున్‌కు రెండు స్పెషల్ దోశలు తినిపించాడు.

కొత్తూరు నుండి మూడు మైళ్ల దూరంలో నున్న పట్నం హైస్కూల్‌లో దాదాపు ఇరవై మంది పిల్లలు చదువుకుంటున్నారు.

ఆ ఊరి షావుకారు రామన్న కొడుకు ప్రతాప్ ఆ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్నాడు. అదే స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్న తులసి అంటే వాడికి మోజు. వాడు తులసిని ఆకర్షించడానికి ఆమె చుట్టూ తిరిగేవాడు. వాడి పోకిరీ చేష్టలు చూసి తులసి వాడికి దూరంగా ఉండేది.

ఒకరోజు ప్రతాప్ ధైర్యం చేసి ముందు ఒంటరిగా వెళ్తున్న తులసి దగ్గరకు వెళ్లి అటు ఇటు చూసి ఆమె చెయ్యి పట్టుకొని తన వైపు తిప్పుకొని జేబులో నుండి గులాబి పువ్వు తీసి ఇవ్వబోయాడు.

బిత్తరపోయిన తులసి, తనకు ఎదురుగా ఎదకు దగ్గరగా చేతిలో పువ్వుతో నవ్వుతూ నిల్చున్న ప్రతాప్‌ను చూసి నివ్వెరపోయింది. అప్పుడే అటుగా వచ్చిన తులసి స్నేహితులు సరిత, చరితలు ఈ సన్నివేశాన్ని చూసి కిసుక్కున నవ్వారు.

అసహనంతో, చిన్నబోయిన మొహంతో కళ్లలో నీళ్ల తిరుగుతుండగా తులసి, ప్రతాప్ చెంపపై ఈడ్చికొట్టింది. తులసి ప్రతిచర్యకు తుళ్లిపడిన ప్రతాప్ అవమానంతో తల వంచుకొని అక్కడినుండి వేగంగా వెళ్లిపోయాడు.

ఆ రోజు తులసి తల్లిదండ్రులకు, ప్రతాప్ తల్లిదండ్రులకు పెద్ద గొడవయ్యింది.

రోజులు గడిచేకొద్దీ ఎవరు పనుల్లో వాళ్లు పడి, అంతా మళ్లీ మామూలైంది. అయితే ప్రతాప్ మనసులో మాత్రం తులసిమీద ప్రతీకారేచ్ఛ రోజురోజుకూ పెరిగిపోసాగింది. ఎలాగైనా ఆమెమీద కక్ష తీర్చుకోవాలని అవకాశంకోసం ఎదురుచూడ సాగాడు. అతని ఆలోచనలలో అర్జున్ మెదిలాడు. ఒక ప్లాన్ తట్టింది. వెంటనే అర్జున్‌ను పట్టుకొని వాడి వీక్‌నెస్ అయిన స్పెషల్ మసాలా దోశ తినిపించాడు. ఆ తరువాత తను చెప్పిన పని చేస్తే వరుసగా మూడు రోజులు వాడు కోరినన్ని దోశలు తినిపిస్తానన్నాడు.

అర్జున్‌కు నోరూరింది. తల ఊపేశాడు. తరువాత ప్రతాప్ చెప్పింది విని ఆ పని మాత్రం చేయనన్నాడు అర్జున్. ప్రతాప్ మరింత ఆశ పెంచుతూ పట్నంలో నాయర్ హోటల్‌లో దోశతోపాటు మహేశ్‌బాబు సినిమా కూడా చూపిస్తానన్నాడు.

అర్జున్ మెత్తబడ్డాడు.

రెండు రోజుల తరువాత వీధి చివరన తులసి ఒంటరిగా అర్జున్ కంటబడింది. అర్జున్‌కు ప్రతాప్ చెప్పింది గుర్తుకొచ్చింది. వెంటనే పథకం ప్రకారం తులసి వెనగ్గా వెళ్లి ఆమె జడ పట్టి లాగాడు.

ఏదో ధ్యాసలో వెళ్తున్న తులసి ఆ లాగుడుకు ఉలిక్కిపడి విసురుగా వెనక్కు తిరిగింది. అలా తిరగడంలో బ్యాలన్స్ తప్పిన తులసి తన వెనకనే ఉన్న అర్జున్‌మీద పడింది. ఇది ఏమాత్రం ఊహించని అర్జున్ వెల్లకిలా పడిపోయాడు. తులసి, అర్జున్‌మీద బోర్లా పడిపోయింది. అనుకోకుండా తులసి చెంపలను అర్జున్ పెదవులు తాకాయి.

హఠాత్సంఘటనకు హడలిపోయిన తులసి జరిగింది అర్థమై గభాలున పైకి లేచింది. కోపంతో ఊగిపోతూ, ఎర్రబడిన కళ్లతో "రేయ్! ఏమయ్యిందిరా నీకు?" అని అర్జున్ జుట్టు పట్టి పైకి లేపి, వాడి రెండు చెంపలను వాయించేసింది. అప్పటికే అక్కడ జనాలు మూగి గుసగుసలు పోతున్నారు.

అవమాన భారంతో తులసి ఏడుస్తూ ఇంటికి పరిగెత్తింది.

తులసి తల్లిదండ్రులు గోల గోల చేస్తూ అర్జున్ ఇంటిదగ్గరకొచ్చారు. విషయం తెలుసుకున్న దుర్గాప్రసాద్ అంతకుముందే ఇంటికొచ్చి గదిలోకెళ్లిన అర్జున్‌ను కర్ర తీసుకొని బాదసాగాడు.

ఏడుస్తూ ఎగిరెగిరిపడుతున్న అర్జున్‌ను తులసి తల్లిదండ్రులు కూడ నాలుగు తగిలించి వెళ్లారు.

ఊరిలో అందరి దృష్టిలో హీరోగా ఉన్న అర్జున్ ఒక్కసారిగా జీరో అయ్యాడు. తెలిసినవాళ్లెవరూ మాట్లాడడం లేదు. స్నేహితులు తప్పుకొని తిరుగుతున్నారు.

అర్జున్ ఇది భరించలేకపోతున్నాడు.

తన మూలంగా తులసిని తల్లిదండ్రులు స్కూల్ మాన్పించారని తెలిసి అర్జున్ మరింత కుంగిపోయాడు. దోశపై ఆశ నశించి అర్జున్ మళ్లీ దోశ ఊసే ఎత్తలేదు.

అర్జున్ వీక్‌నెస్‌ను ప్రతాప్ క్యాష్ చేసుకున్నాడని ఊర్లో అందరికీ కొద్ది రోజుల్లోనే అర్థమయ్యింది. అర్జున్‌పై సింపతీ పెరిగింది. స్నేహితులు ఒక్కొక్కరిగా మళ్లీ దగ్గరయ్యారు. పందేలు మానేసినా ఆటలు, అల్లరి మానలేదు అర్జున్.

ఇంతలో వేసవి సెలవులొచ్చాయి.

వేసవిలో పిల్లలందరూ మర్రిమాను మడుగులో మధ్యాహ్నం అలసిపోయేవరకు ఈతలు కొట్టేవారు. సేద తీరిన తరువాత మానుకింద నీడలో ఆడుకొనేవారు.

ఒకరోజు ఉదయం ఎనిమిది గంటలు దాటిన తరువాత తులసి, సరితతో కలసి బట్టలుతుక్కోవడానికి మడుగుకొచ్చింది. అక్కడక్కడ మడుగులో మెట్లమీద ఆడవాళ్లు బట్టలుతుక్కుంటున్నారు. ఇద్దరు స్నేహితురాళ్లు ఒక వారగా నున్న మెట్లమీద బట్టలను తడిపి, సబ్బు పెట్టసాగారు.

టీవీలో ప్రత్యక్ష ప్రసారమవుతున్న 'ప్రోకబడ్డీ' ఆటకు యువత బాగా ప్రభావితమయ్యింది. ఇప్పుడు ఊడలమర్రి నీడలో కూడ ఆ ఊరిపిల్లలు 'లే..పంగా' అని ఉత్సాహంగా తొడ గొట్టి అరుస్తూ కబడ్డీ ఆట ఆడుకుంటున్నారు.

అర్జున్ ఆడుతున్న టీమ్‌లో అందరూ అవుటై తనొక్కడే మిగిలాడు. చూస్తున్నవాళ్ల రెచ్చగొట్టగా అర్జున్ పంతంతో చివరి రైడ్‌కు దూకుడుగా ప్రత్యర్థి టీమ్ బరిలోకి దూసుకెళ్లాడు. ఆ ఊపులో ఇద్దరిని టచ్ చేసి వెనుతిరిగిన అర్జున్‌పై అందరూ మూకుమ్మడిగా మీద పడ్డారు.



అర్జున్ బలమంతా కాళ్లలోకి తెచ్చుకొని లాఘవంగా పైకెగిరి ముందుకు పడి, చేతిని చాపి గీతను టచ్ చేసాడు.

ఒక్క దెబ్బకు అవతలి టీమ్ మొత్తం అవుటయ్యింది. గేమ్ రివర్స్ అవడంతో అక్కడ ఒకటే ఈలలు, కేకలు.

మడుగులో పిండిన బట్టను పక్కన పెట్టడానికి లేచిన సరిత కాలు సబ్బుపై పడి సర్రున మడుగులోకి జారిపోయింది. అది చూసిన తులసి "అయ్యో! అని అరుస్తూ వెంటనే సరిత చేతినందుకోబోయి తడబాటుగా తను కూడ మడుగులోకి పడిపోయింది.

అక్కడ బట్టలుతుక్కుంటున్న ఇతర ఆడవాళ్లందరూ ఒక్కపెట్టున గట్టిగా కేకలేయసాగారు.

మడుగులో ప్రాణాంతకంగా వినిపిస్తున్న కేకలకు చెట్టుకింద ఆడుకుంటున్న అర్జున్‌తోపాటు పిల్లలందరూ అక్కడికి పరిగెత్తుకొని వచ్చారు.

మడుగులో మునుగుతూ, తేలుతూ గిలగిలా కొట్టుకుంటున్న ఇద్దరాడపిల్లలు కనిపించారు.

అర్జున్ ఏమాత్రం ఆలోచించకుండా మెట్లపై గెంతుతూ వచ్చి మడుగులోకి దూకాడు. వేగంగా ఈదుకుంటూ వాళ్లదగ్గరకెళ్లాడు.

మునిగిపోతున్న ఇద్దరాడపిల్లల జుట్టు పట్టి పైకి లేపాడు. ముందుగా, బలంగా తులసిని మెట్లవైపు తోశాడు. మెట్లదగ్గర ఆత్రంగా చూస్తున్నవాళ్లు వెంటనే తులసినందుకున్నారు. అంతలో అర్జున్ చేతిలోనుండి సరిత జారిపోయింది.

ఆయాసంతో రొప్పుతూ, మునిగి పోతున్న సరితను చూసి అర్జున్ తను కూడా మునిగి సరితను పట్టు కొని పైకి లేపాడు. ఆసరా దొరికిన సరిత అర్జున్ ఊతగా పైకి లేచింది.

ఊపిరి సరిపోకపోయినా పూనకం వచ్చినవాడిలా అర్జున్ నీళ్లలో సరిత కిందకు పోయి ఆమె కాళ్లు పట్టుకొని పైకి తోయసాగాడు.

ప్రాణభయంతో, మునిగిపోతున్న సరిత కాళ్లకింద అర్జున్ దన్ను దొరకగానే అర్జున్‌ను బలంగా లోప లికి నెట్టి మెట్లముందుకొచ్చేసింది.

బయట ఉన్నవాళ్లు సరితను పైకి లాగేసారు. ప్రథమ చికిత్స చేస్తున్న తులసిదగ్గరకు ఆమెను మోసుకెళ్లారు.

అప్పటికే ఊపిరాడక శక్తి సన్న గిల్లిన అర్జున్, సరిత గట్టిగా నెట్టడంతో నీళ్లలో మరింత లోపలికి జారిపోయాడు.

బయట అందరూ 'అర్జున్... అర్జున్...' అని గావుకేకలు పెడుతు న్నారు. అంతలో అప్పుడే అక్కడకొ చ్చిన ఇద్దరు యువకులు మడుగులోకి దూకారు, అర్జున్‌కొరకు గాలించారు. లోలోపలికి పోతున్న అర్జున్‌ను ఒడుపుగా పట్టుకొని పైకి తెచ్చారు.

అర్జున్‌ను వెల్లకిలా పడుకోబెట్టి పొట్టపై వత్తుతూ తాగిన నీళ్లను కక్కించసాగారు. కానీ, బాగా బలహీనపడిపోయిన అర్జున్ ఆ ఉపచర్యలకు ఏమాత్రం స్పందించక కళ్లు తేలవేసాడు. అది చూసి అందరూ బిగ్గరగా ఏడుస్తూ హాహాకారాలు చేసారు.


అర్జున్ తల్లిదండ్రులు గోడుగోడున ఏడుస్తూ అక్కడికి పరిగెత్తుకొని వచ్చారు. శారదమ్మ హృదయవిదా రకంగా రొమ్ములు బాదుకుంటూ, కళ్లు తేలవేసిన అర్జున్ ఎదపై బడి కొడుకును ఊపేస్తూ "మమ్మల్ని అన్యాయం చేసిపోతివిగదరా నాయనా!" అని గుండెలు పగిలేలా ఏడ్వసాగింది.

ఆమె బాధను చూసి అక్కడున్న అందరూ గట్టిగా ఏడవడం మొదలుపెట్టారు.

తల్లి స్పర్శ కొడుకు పంచప్రాణా లను ఎక్కడ సోకిందోగాని, అర్జున్‌లో మెల్లగా కదలిక వచ్చి "హ్హా..." అని అరచి కళ్లు తెరచి తల్లిని గట్టిగా పట్టుకున్నాడు.

పెద్ద ఉపద్రవం తప్పి ప్రాణంతో బయట పడిన అర్జున్‌ను చూసి పిల్లలందరూ సంతోషంతో కేరింతలు కొట్టగా, పెద్దలు ఆనందంతో చూడసాగారు.

అంత చిన్న వయసులో అంతులేని సాహసం ప్రదర్శించి తన ప్రాణాలు పణంగా పెట్టి ఇద్దరాడపిల్లలను మృత్యుకోరలనుండి కాపాడిన అర్జున్ పేరును ఆ మండల తహాశీల్దారుగారు ఆ సంవత్సరపు 'జాతీయ సాహస బాలుర పురస్కారం' కింద ప్రతిష్ఠాత్మ కమైన 'గీతాచోప్రా' అవార్డుకు సిఫారసు చేస్తూ జిల్లా కలెక్టరుగారికి నివేదిక పంపించారు. ■









రాత్రంతా చలి...

ఈ వారం కవిత్వం



రాత్రంతా చలి
మా వీధి గుమ్మంలో
వేచినట్లుంది
తలుపు తీసేసరికి
గట్టిగా వాటేసుకుంది.

రాత్రంతా చలి
మా ఇనుపగేటుకు
వేలాడినట్లుంది
గేటు ముట్టుకోగానే
చేయి పట్టుకుంది..

రాత్రంతా చలి
మా తోటలో గడ్డిపై
పవళించినట్లుంది
పొద్దుటే కాలికి
అడ్డు తగిలింది

రాత్రంతా చలి
మా వీధిన తెల్ల దుప్పటి
ఆరేసినట్లుంది.
పొద్దు పొడిచేసరికి
చిరిగిపోయింది.

రాత్రంతా చలి
మా ఊరంతా పహారా
తిరిగినట్లుంది
ఎక్కడ చూసినా
చలి అడుగుజాడలు
గడ్డిపోచలపై మెరిసిపోతూ.

– నారాయణమూర్తి తాతా

ఆశ

కళ్లముందు కదిలే
ఓ కమ్మని కల...
నిజమయినట్లుగ్గా వుంది...
నడిచి వస్తున్న నిన్ను చూస్తుంటే!
నీ కంటి చూపులతో
ఏ మంత్రం వేశావో...
తొలి చూపుల పలకరింపుతోనే నా ప్రాణం తరలి వెళ్లిపోయింది!
నేనంటూ లేనంటూ...
నీలో ఐక్యమయిపోయింది.

– గొర్రెపాటి శ్రీను

నవ్వు



ఆకాశం
కాన్వాసుమీద
అదృశ్య
చిత్రకారుడు గీసిన
సప్త వర్ణాల
కేరికేచర్‌లా
నా నవ్వును
ఎవరు
చిత్రించారోగానీ...
మనసు మానిటర్‌మీద తళుక్కున విరుస్తుంది
ఒకసారి... పాపాయిలా...
మరోసారి తరుణిలా... ఇంకోసారి ప్రౌఢలా...
ఆ తదుపరి బామ్మలా...
ఇలా తెరలు తెరలుగా సమయాల
సంఘర్షణల్లో కలుక్కుమంటుంది!

అప్పుడెప్పుడో...
నే పుడుతూ పుడుతూ నవ్వానంట!
ఏడ్పుకి బదులు.
బహుశా... నన్ను కనడంకోసం
అమ్మ పడ్డ వేదన చూసయ్యుంటుంది..

అమ్మ పేగునుంచి నే జారిపడ్డాక
నే మిగిల్చిన నా సగప్రాణం పోయింది
గుండెలు పగిలేలా ఏడ్వాలనిపించింది
ప్రయత్నించాను కూడ... నవ్వే వచ్చింది
మరో సందర్భంలో కల నిజమయ్యింది
ప్రపంచం పీకి పందిరెయ్యాలన్నంతగా
ఆనందపడదామనుకున్నా!
అప్పుడూ ఓ చిన్ని నవ్వే!

మాయాబజార్‌లో మోసపోయినప్పుడు
మనసిచ్చానని నమ్మబలికినప్పుడు
ఓటమి నన్ను గెలిచినప్పుడు
వయసు, రెచ్చగొట్టినప్పుడు
అన్ని సందర్భాల్లోనూ ఆ నవ్వే!

జీవనానుభూతుల ఖండకావ్యంలో అక్షరాల్లా
నవ్వు...! నవ్వు...!! నవ్వు...!!!
ఏం చేస్తాం... నవ్వడం నా హాబీ!

– బంగార్రాజు

రచనలకు ఆహ్వానం

రచయితలనుండి కథలు, కవితలు, సమకాలీన వ్యాసాలు స్వాగతిస్తున్నాం. రచనలతోపాటు మీ పేరు, చిరునామా, హామీపత్రం తప్పనిసరిగా జతచేయాలి. ఎంపిక కాని రచనలు తిప్పి పంపగోరేవారు తగిన పోస్టేజీ జత చేసిన కవరు పంపించాలి. ఇతర పత్రికల పరిశీలనలో ఉన్న రచనలు పంపించకండి. **రచనలు పంపించాల్సిన చిరునామా:**
ఎడిటర్, ఆదివారం వార్త నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80

సింగిల్ పేజీ కథ

మా తుఝే సలాం

- ఉమా మహేష్ ఆచాళ్ల

"అమ్మా!" పిలిచాడు కొడుకు రవి. "ఊc.. చెప్పు నాన్న" అంది రాజేశ్వరి. ఆమె కళ్లల్లో నీళ్ల తిరుగుతూనే ఉన్నాయి. భర్త జ్ఞాపకాల్లా. అది తూర్పు గోదావరి జిల్లాలో ఓ పల్లెటూరు. రాత్రి తొమ్మిదయ్యింది. పాకిస్తాన్ 'ఉరీ'మీద చేసిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన జవాన్ కొమరం వీరేంద్ర భార్య, కొడుకు ఉంటున్న చిన్న పెంకుటిల్లది. ఆర్మీ అధికార లాంఛనాలు, లోకల్ లీడర్లు, మీడియావాళ్ల హడావిడి అయిపోయి- వాళ్లిద్దరూ, చీకటి, నిశ్శబ్దం మిగిలాయి ఆ ఇంట్లో.

'నాన్నకి యుద్ధం అంటే ఇష్టమా అమ్మా!' అడిగాడు రవి. 'లేదు నాన్నా' అంది బాధగా. 'మరి మనమంటే కోపమా?' 'లేదమ్మా! ఎందుకు అలా అడుగుతున్నావు' విసుగ్గా అడిగింది రాజేశ్వరి. 'మరెందుకమ్మా? నాన్న మనకి దూరంగా వెళ్లిపోయాడు?' రవి ఏడుస్తూ అడిగాడు.

'మీ నాన్న పెద్దగా చదువుకోలేదు. కొంచెం బలిష్టంగా ఉండేవారు. మీ తాత వెళ్లమంటే వెళ్లారు. అంతే!' నాన్నకి దేశమంటే చాలా ఇష్టమని ఎందుకో కొడుక్కి చెప్పాలనిపించలేదు.

'అమ్మా! మళ్లీ పిలిచాడు రవి. 'చెప్పు నాన్నా!' ఈసారి విసుక్కి ముసుగేసింది. 'పక్కింటి అంకుల్ ఏం చదివారమ్మా?' అడిగాడు రవి.

'ఆయన కూడా మీ నాన్నలాగే పెద్దగా చదువుకోలేదు. ఎందుకు అడుగుతున్నావు?' 'మరి పక్కింటి అంకుల్ ఈ ఊర్లోనే జాబ్ చేస్తున్నారు. పైగా వాళ్లకి పెద్ద మేడ, కారు ఉన్నాయి. వాళ్ల అబ్బాయికి కూడా మంచి క్రికెట్ కిట్ ఉంది. ఎలా అమ్మ, ఇవన్నీ'

'వాళ్ల నాన్న మున్సిపాలిటీలో బంట్రోతు నాన్నా. రెండు మర్చిపోతే డబ్బుకు లోటు ఉండదు' పైకి చెప్పలేదు రాజేశ్వరి.

'పడుకో నాన్నా, రేపటినుంచి స్కూల్‌కి వెళ్లాలి' అంటూ అటు తిరిగి పడుకుంది. ఆకలి వెయ్యకపోయినా తినాలి. నిద్ర రాకపోయినా పడుకోవాలి. ఏడుపు వస్తున్నా ఆపుకోవాలి. చావాలని ఉన్నా బతకాలి.

పొద్దున్నే టిఫిన్ పెడుతూ 'రవీ, నువ్వయినా బాగా చదవాలి. ఎదురింటి అన్నలాగ ఇంజినీరింగ్ చేసి అమెరికాలో సెటిల్ అవ్వాలి. ఇప్పుడు టెన్త్ క్లాస్. ఇప్పటినుంచీ బాగా చదువు. మంచి కాలేజీలో ఇంజినీరింగ్ సీట్ రావాలి నీకు' అంది. 'అలాగే అమ్మా!' అన్నాడు రవి. వాడు కూడా ఎవరిమీదో తెలియని కసితో ఉన్నాడు.

కొన్నేళ్ల తర్వాత...

అది ఐఐటి, చెన్నై ప్రాంగణం. ఇన్డోర్ ఏసీ ఆడిటోరియంలో చల్లగా గాలి వీస్తోంది. క్యాంపస్ సెలక్షన్‌లో సెలెక్ట్ అయినవాళ్లకి మైక్రోసాఫ్ట్, గూగుల్, ఇంటెల్ లాంటి కంపెనీలు ఆఫర్ లెటర్లు ఇచ్చే ఫంక్షన్. పేరెంట్స్‌ని కూడా ఇన్వైట్ చేసారు. హాలు మొత్తం స్టూడెంట్స్, పేరెంట్స్‌తో నిండిపోయింది. ఫంక్షన్ మొదలయింది. ఒకరి తర్వాత ఒకరు మాట్లాడుతున్నారు. ప్యాకేజీలు అదిరిపోయాయి. పేరెంట్స్ కళ్లల్లో ఆనందం. రెండో వరుసలో ఆఖరి సీట్లో కూర్చుని ఉంది రాజేశ్వరి. మళ్లీ ఆమె కళ్లల్లో నీళ్లు. ఈసారి ఆనందంతో. ఆమె పక్కన ఉన్నావిడ చాలా ఎక్సయిటింగ్‌గా ఉంది. రాజేశ్వరికేసి చూసి ఒకసారి నవ్వింది. రాజేశ్వరి కూడా చిన్నగా నవ్వింది. అందరూ మాట్లాడిన తర్వాత కంపేరర్ నెమ్మదిగా ఇంగ్లిష్‌లో చెప్పింది 'ఇప్పుడు చీఫ్ గెస్ట్ మాట్లాడుతారు'.

చీఫ్ గెస్ట్ నెమ్మదిగా మొదలుపెట్టారు. "డియర్ ఫ్రెండ్స్! ఆరు సంవత్సరాలు మీరు పడిన కష్టానికి ఈరోజు ఫలితం దక్కింది. అందుకు మీకు అభినందనలు. దాదాపు 25 లక్షల మంది రాసిన ఎగ్జామ్‌లో మొదటి 1000 లోపు వచ్చి ఉంటారు మీరు. దేశంలోనే ది బెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా ప్రొఫెషనల్‌గా ట్రెయినప్ అయ్యారు. ఒక ఏడాది పని చేసాక, మీలో చాలా మంది విదేశాల్లో ఉంటారు. ఈ దేశానికి మీరే అతిపెద్ద సంపద. అక్కడ వాళ్లకి పనిచేస్తూ, వాళ్ల ఎకానమీ బాగా పటిష్టపరుస్తూ, అక్కడే గడిపేస్తారు. ఇక్కడ మీరు కట్టే ఫీజు ఈ స్థలాన్ని అక్వైర్ చేయడానికి గవర్నమెంట్ ఖర్చు పెట్టినదానికి అయ్యే వడ్డీలో పదో వంతు కూడా ఉండదు. సగటున ప్రభుత్వం మీ ఒక్కొక్కరి మీద దాదాపు 10 లక్షలు ఖర్చు పెడుతోంది అన్‌కండీషనల్‌గా. దేశంలోని ప్రజలు మొత్తం కట్టే టాక్స్‌లో కొంత మీమీద ఇన్వెస్ట్ అవుతోంది. బట్ నో రిటర్న్స్. దేశంలో అతికొద్ది మంది మేధావుల్లో మీరు కొందరు. ఇక్కడ అవకాశాలు లేవా అంటే అసలు అవేంటో తెలుసుకొనే టైం కూడా మీకు లేదు. వీళ్ల ఇవ్వరు. (కంపెనీ ప్రతినిధులూ, యూనివర్సిటీ మానేజ్‌మెంట్ కొంచెం ఎంబరాసింగ్‌గా చూస్తున్నారు గెస్ట్‌కేసి సారీ చెప్పి) తిరిగి మొదలుపెట్టాడు. ఇస్రో, డిఆర్‌డిఓ, ఆర్ అండ్ డిబి, బి.ఆర్.ఓ, సివిల్ సర్వీసెస్, స్టార్ట్ అప్స్, ఎంట్రప్రెన్యూర్షిప్, ఐ.టి., ఇలా ఎన్నో ప్రొడక్టివ్ దారులు మీ గురించి తెరిచి ఉన్నాయి. ఒక్కసారి ట్రై చేయండి. మీ మీద, మీ పిల్లలమీద, ఈగ కూడా వాలకుండా మా ప్రాణాలు అడ్డేసి కాపాడుతాం. మీరు హాయిగా లగ్జరీగా బతికేంత జీతాలు పెరిగాయి ఇప్పుడు. దేశానికి మీలాంటి మేధావుల అవసరం చాలా ఉంది. ఒక్కసారి ఆలోచించండి. మీలాంటి మేధావులంతా ఆన్‌లైన్ కిరాణాల్లోనూ, వర్చ్యువల్ గేమింగ్ కంపెనీల్లోనూ జాయిన్ అవ్వటం కొంచెం బాధగా ఉంటోంది. నిజమే, మనకున్న తెలివికి, మనం పడే కష్టానికి సరిపడా సంపాదించాలనుకోవటం న్యాయమే. కానీ "x+n=x" అనే థియరీ ఒకటి చెప్తాను. మనం హాయిగా బతకటానికి 'x' అమౌంట్ అవసరం అనుకుంటే, అంతకుమించిన సంపాదన (n) మనకి ఏ రకంగానూ ఉపయోగపడదు (0). ఉదాహరణకి ఒక ఇల్లు, ఒక కారు, ఒక ఏసి, ఒక మంచం, ఆ తర్వాత? పెరుగన్నం తిన్న తర్వాత బిర్యానీ ఎంత బావున్నా మళ్లీ తినలేం కదా. పోనీ మన తర్వాత తరాలకి కూడా దాచాలనుకొంటే, మనం ఎంతిచ్చినా వాళ్లు నిలబెట్టలేరు. నేను పైన చెప్పిన ఏ సర్వీసులో జాయిన్ అయినా మీరు, మీ ఫ్యామిలీ హాయిగా బతకడానికి సరిపోయే జీతం వస్తోంది. కాబట్టి ఒక్కసారి ఆలోచించండి. ఇక్కడున్న కంపెనీ ప్రతినిధులందరికి నా క్షమాపణలు. అయినా, దీన్ని కూడా వాళ్లకున్న కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో ఒక భాగం అనుకుంటే సరిపోయే. జై హింద్!' అంటూ ముగించారు.

అప్పుడు స్టేజిమీద ఉన్న కంపెనీ మైక్ అందుకుని, 'అయాం సారీ. చీఫ్ గెస్ట్‌ని ఇంట్రడ్యూస్ చెయ్యడం మర్చిపోయాను. హి ఈజ్ కమాండర్ కొమరం రవీంద్ర. సన్ ఆఫ్ లేట్ కొమరం వీరేంద్ర, పరమ్ వీర్ చక్ర. కమాండర్ రవీంద్ర ఇక్కడే బి.టెక్.చేసి ఇండియన్ ఆర్మీలో ఇంజినీరింగ్ వింగ్స్‌లో ఒకటయిన మద్రాస్ పేపర్స్ గ్రూప్‌లో కంబాట్ ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. ఈ మధ్య కాశ్మీర్‌లోని 'ఉరీ' వద్ద జరిగిన యుద్ధంలో మన ఆర్మీ ఫోర్సెస్‌కి వీరందించిన సహకారంతో ఎటువంటి ప్రాణహాని లేకుండా, శత్రువులని తుదముట్టించగలిగింది మన సైన్యం. వీరి సేవలకు ప్రభుత్వం 'థియేటర్ హానర్' అవార్డు కూడా ఇచ్చింది.

హాల్ అంతా ఒక్కసారి చప్పట్లతో మార్మోగిపోయింది. రాజేశ్వరి కళ్లల్లో మళ్లీ కన్నీళ్లు, ఈసారి తృప్తితో. కారు నెమ్మదిగా వెళ్తోంది. 'సారీ అమ్మా! నేను అంతగా ఎమోషనల్ అవ్వకుండా ఉండవలసింది. నన్ను గుర్తు పెట్టుకొని ఇన్వైట్ చేసినందుకు వాళ్లని ఇబ్బంది పెట్టినట్టున్నాను' అన్నాడు రవి.... రాజేశ్వరి చిన్నగా నవ్వి రవి చేతి మీద చేయి వేసింది. 'నిజానికి ఈసారి నేను నీకు సారీ చెప్పాలిరా. మీ నాన్న పోయిన మొదట్లో నాకు ఏదో తెలియని ఉక్రోషం ఉండేది ఈ దేశం మీద. ఆ కసితోనే నిన్ను ఇంజినీరింగ్ చదవమని బలవంతం చేశాను. ఎలాగైనా ఈ దేశం వదిలిపోవాలని. కానీ, అలా చేస్తే మీ నాన్న త్యాగానికి, గవర్నమెంట్ మనమీద చూపించిన సానుభూతికి విలువ లేకుండా పోతుంది. అందరిలా నువ్వు ప్యాకేజీ చూడకుండా నా మాటకి విలువిచ్చినందుకు థాంక్స్" అంది రాజేశ్వరి. ఆమె కళ్లల్లో నీళ్లు, బాధ, ఆనందం, తృప్తి. ఇవేవీ కాదు. అంతకుమించి దేశభక్తితో.

'ఉరీ'కి నా భర్తని పంపగా-పోరుకి తానర్పితమవగా
కరిగిన సింధూరం సాక్షిగా-మరిగిన నా రుధిరం కోరగా
తరిమాను నా కొమరుణ్ణి-ఎదురుగ పోరాడమని
అవసరమై దేశం కోరగా-ఇంకోసారమ్మగ మారనా
మరో వీరుణ్ణి అంకితమివ్వనా!

ఎప్పుడో డైరీలో రాసుకున్న వాక్యాలు గుర్తొచ్చాయి ఆమెకి.

కారు స్థిరమైన వేగంతో ముందుకి కదుల్తోంది దేశం ప్రగతిలాగ. ■

వాస్తువార్త
వాస్తువిద్వాన్ సాయిశ్రీ
డా॥ దంతూరి పండరినాథ్
3-2-4, కింగ్స్‌వే, సికింద్రాబాద్- 3
సెల్స్: 9885446501/ 9885449458



ఏ ముఖ ద్వారం ఉన్న ఇల్లు యోగిస్తుంది?

సూర్యప్రకాశ్ – నంద్యాల

ప్రశ్న: నాకు ఏ ముఖద్వారం ఉన్న ఇల్లు పనికొస్తుంది?

జవాబు: మీ వ్యవహార నామరీత్యా మీకు ఉత్తర ముఖద్వారం లేదా ఉత్తర ఈశాన్య ముఖద్వారం వున్న ఇల్లు చక్కగా యోగిస్తుంది. ఉత్తరం వీధి ఉన్నప్పుడే ఉత్తర ముఖద్వార యోగం చాలా బాగుంటుంది. ఒకవేళ ఫ్లాట్ కొన్నట్లయితే మొత్తం కాంప్లెక్స్‌కి వీధులు ఎటు దిక్కుకు వున్నప్పటికీ మీ 'ఫ్లాట్' ముఖద్వారం ఉత్తరం లేదా ఉత్తర ఈశాన్యానికి వుంటే చాలు. స్థలం కొంటే ఉత్తరాన వీధి వున్న ఖాళీ స్థలాలు, ఫ్లాట్లు కొనడంవల్ల శుభ ఫలితాలుంటాయి.

తూర్పున ఎంత ఖాళీస్థలం వదలాలి?

వాసుదేవరావు – గుంటూరు

ప్రశ్న: మాది తూర్పు ముఖద్వారం ఇల్లు. మా ఇంటికి తూర్పున ఖాళీ స్థలం వదిలే అవకాశం లేదు. అందుకని పడమరలో వదిలిన ఖాళీస్థలంకంటే ఒక్క అడుగు మాత్రం ఎక్కువ ఖాళీ స్థలం వదిలాం. సరిపోతుందా? అసలు శాస్త్ర ప్రకారం తూర్పున ఎంత ఖాళీస్థలం వదలాలి?


జవాబు: ముఖద్వారం ఎటువైపు వున్నప్పటికీ ఒక గృహానికి నాలుగు దిక్కుల్లో వదలవలసిన ఖాళీ స్థలాలకు శాస్త్ర ప్రకారం నియమాలున్నాయి. గృహానికి పడమర దిక్కున వదిలిన ఖాళీస్థలంకంటే రెట్టింపు ఖాళీస్థలం తూర్పు దిక్కున వదలాలి. అలాగే దక్షిణ దిక్కున వదిలిన ఖాళీ స్థలానికి రెట్టింపు ఖాళీ స్థలం ఉత్తర దిక్కున వదలాలి. రెట్టింపు ఖాళీ స్థలాలు వదలడానికి వీలుగాని పక్షంలో ఎంతో కొంత ఎక్కువ ఖాళీ స్థలాలు వదలడం తప్పనిసరి. అలాగే పశ్చిమ, దక్షిణ దిక్కుల్లో కనీసం మూడు అడుగుల నుంచి అయిదు అడుగుల వరకు ఖాళీ స్థలాలు వదలడం కూడా తప్పనిసరి.

మా భవిష్యత్తు ఎలా ఉంటుంది?

రమేష్‌కుమార్– చింతలపూడి

ప్రశ్న: మేం ఇల్లు కట్టి 15 సంవత్సరాలు అవుతోంది. భవిష్యత్తు ఎలా ఉంటుంది? దిక్సూచికి ముగ్గు పోసినందుకు ఆ విధంగా కట్టవలసి వచ్చింది.

జవాబు: ఒక స్థలం దిక్కుననుసరించి స్థలానికి అనుగుణంగా గృహ నిర్మాణం జరుపుకోవాలి. కానీ దిక్కులకు నేరుగా లేని స్థలంలో దిక్కులకు నేరుగా గృహ నిర్మాణం చేయకూడదు. ఈ విధమయిన నిర్మాణాల వలన చెడు ఫలితాలు అనేకం ఉంటాయి. యజమాని గృహాన్ని వదిలి వెళ్లిపోవటం, ప్రతికూల వైరాగ్యం పొందటం, దేశదిమ్మరి అగుట, ఇంటిమీద అపేక్ష లేకుండటం, వ్యతిరేక భావాలకు లోనవటం.. మొదలయిన దుష్ఫలితాలు పొందవచ్చు. కట్టుబడి విధానాన్ని అనుసరించి, వివిధ రకాలయిన సమీకరణాలవల్ల కలిగే ఫలితాలలో తీవ్రత హెచ్చుతగ్గులుగా వుండవచ్చు. ఈ గృహం వారికే కాకుండా దీనికి ఇరుగు–పొరుగున వున్న గృహాలకు ఈ గృహం నుండి మూలపోటు దోషం కలగటం వలన వారు కూడా అనేక విధాల ప్రతికూల ఫలితాలను పొందే అవకాశం ఉంటుంది. ఈ విధమయిన నిర్మాణాలు చేయకూడదు. చేసినట్లయితే పైన తెలిపిన ప్రతికూల ఫలితాలను అనుభవించక తప్పదు. ఇలాంటి హీనమయిన, కఠినమయిన పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే తగిన వాస్తు నిపుణుల సలహా తీసుకుని వారి పర్యవేక్షణలోనే సరిచేసుకోవటం మంచిది. విషయం తెలిసిన తదుపరి నిర్ణయం తీసుకోవటంలో జాప్యం మంచిది కాదు.



దోష నివారణ మార్గాలు తెలపండి!

డి.సి – కడప

ప్రశ్న: మా ఇంటి ప్లాను పంపిస్తున్నాను. మాకు ఏ విధంగాను కలిసిరావడం లేదు. కిరాయిదారులు కూడా తరచుగా మారుతున్నారు. ఆర్థికాభివద్ధి లేదు. మా ఇంటి ప్లాను పరిశీలించి దోష నివారణ పరిష్కారాలు తెలియజేయగలరు.

జవాబు: ఉత్తరం కాంపౌండ్ గోడనానుకొని వున్న బాత్‌రూమ్‌ని పునాదులతో నిర్మూలించండి. ఉత్తర కాంపౌండ్ గోడను ఏ మార్పు చేయకూడదు.

ఏదయినా స్థలానికి ఈ విధంగా (తూర్పు, పడమర, దక్షిణ) మూడు దిక్కుల్లో వీధులుండటం వలన ఫలితాలు గొప్పగా వుండవు. ఇటువంటి సందర్భాల్లో ఇంటిని ప్రత్యక్షంగా చూసి వాస్తు విశ్లేషణ జరపడం మంచిదని నా అభిప్రాయం.

.... కలిసివస్తుందా?

సుధాకర్ – చిత్తూరు

ప్రశ్న: పడమర సింహద్వారం నాకు బాగా కలిసివస్తుందా?

జవాబు: ఫరవాలేదు. కొంతవరకు బాగానే ఉంటుంది.

ఉత్తర సింహ ద్వారం లేదా ఈశాన్య సింహద్వారం మీకు చక్కగా యోగిస్తుంది. ■

వాస్తువిద్వాన్ డా॥ దంతూరి పండరినాథ్ పాఠకుల సమస్యలకు ఆదివారం 'వాస్తువార్త'లో సమాధానాలిస్తారు. ఈ కింది కూపన్ జతచేసి సమస్యలు పంపవలసిన చిరునామా: సాయిశ్రీ వాస్తు కన్సల్టెన్సీ, 3-2-4, కింగ్స్‌వే, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-3

వాస్తువార్త
పూర్తి పేరు: ------------------------------------
పుట్టినతేదీ:------------------ ఊరు: -------------
జన్మనక్షత్రం:---------తల్లిపేరు:--------------------
చిరునామా: ------------------------------------
------------------ ఫోన్: ---------------------

పర్సనల్ పాయింట్

చల్లా సుబ్రహ్మణ్యం

1 సి-ఐక్యూ టవర్స్, 3-4-540,
నారాయణగూడ, హైదరాబాద్-27
మొబైల్: 9866362224/ 9553662224
challascounsel@gmail.com
www.challascounsel.com



ఆమె అర్థం చేసుకోవడం లేదు...!

ఎన్.ఎమ్ - కోదాడ

ప్రశ్న: నా వయసు 32. పెళ్లయి నాలుగు సంవత్సరాలు కావస్తోంది. నేను చిన్న స్థాయిలో బిజినెస్ చేసుకుంటాను. నా భార్య గృహిణి. తను డిగ్రీ పూర్తి చేసింది. పెళ్లై నాలుగేళ్లయినా నా భార్య నన్ను అర్థం చేసుకోదు నా మనస్తత్వాన్ని, ఒక భార్యగా తన బాధ్యతల్ని అర్థం చేసుకోవడం లేదు. ఇంట్లో సరుకులు అయిపోయాయి అన్నా, ఇంటి అద్దె, కరెంట్ బిల్లు ఆఖరు తేదీ వచ్చిందన్నా- నేనే ఆ అవసరాన్ని గుర్తించి పని చేయాలి. నాకు ఆకలి వేస్తోంది అన్నా, కప్పు కాఫీ కావాలన్నా, ఏ విషయమైనా నేనే అడగాలి. తనకి చెప్పాలి. ఆఖరికి బెడ్ రూమ్‌లో సెక్స్ అవసరాన్ని కూడా తను గుర్తించదు. నేనే చొరవ తీసుకోవాలి. ఎన్నో సార్లు తనకి చెప్పే ప్రయత్నం చేసాను. కానీ ఏ మార్పు లేదు. ఒక్కోసారి తను కావాలనే చేస్తోందా? అన్న అనుమానాలు వస్తున్నాయి నాకు. తను ఇంట్లో వుండే మనిషే కనుక అవసరాల్ని, పనుల్ని అర్థం చేసుకుని నేను అడగకుండా తనే చేయాలి.. అని నా అభిప్రాయం. అదెలా సాధ్యం?

జవాబు: చూడు బాబూ! ఎదుటి మనిషి అవసరాల్ని గుర్తించి పని చేయడం, ఇంటి బాధ్యతలు చొరవ తీసుకుని పూర్తి చేయడం లాంటివి మనిషికి తను పెరిగిన వాతావరణాన్నిబట్టి వస్తాయి. అవి తెలిసినవాళ్లకి ప్రేమగా చెప్పి ఆ పనులు చేయించుకోవాలి. నీక్కావలసిన వాటిని నువ్వు అడిగి చేయించుకోవడంలో తప్పు లేదుగా! నీ భార్య నిన్ను, నీ అవసరాల్ని అర్థం చేసుకోవడం లేదు అని ఆలోచిస్తున్నావు. బాగానే వుంది. మరి... ఆమె అవసరాల్ని, కోరికల్ని, మనసుని నువ్వు ఎంతవరకు అర్థం చేసుకుంటున్నావు? అన్నది కూడా ముఖ్యమే. ఎదుటివారికి ఏం కావాలో మనం వాటిని సరైన పద్ధతిలో అందిస్తే మనక్కావలసినవి కాళ్లదగ్గరికొస్తాయి అన్నది నా నమ్మకం. సరైన పద్ధతి ఏమిటి? అనేది ఎదుటివారి మనస్తత్వం, ఆలోచనా పద్ధతి, పెరిగిన వాతావరణాన్నిబట్టి మనం నేర్చుకోవాల్సిన విషయం. నేర్చుకుంటే తప్ప ఏదీ తనంతట తానుగా రాదు. సెక్స్ అనేది నీ అవసరమో, తన అవసరమో కాదు. ఇద్దరికీ సంబంధించిన విషయం అని గుర్తించు. జీవిత భాగస్వామి మీద వుండే ప్రేమ, ఇష్టంతోనే సెక్స్‌లో చొరవ తీసుకోవడం సాధ్యం. నా సలహా ఏమిటంటే- మీరిద్దరూ కౌన్సెలింగ్ ద్వారా ఒకరినొకరు మానసికంగా ఎలా సొంతం చేసుకోవాలి? అనే టెక్నిక్స్ నేర్చుకోవడం అత్యవసరం. ఈ వయసులో అనుభవించాల్సిన మాధుర్యం పోతే తిరిగిరాదు. ఇద్దరికీ ఇంకా కమ్యూనికేషన్ గ్యాప్ పెరగకముందే త్వరగా వచ్చి కలవండి.

ఆయనతో ఎలా?

యం.ఆర్.కె - కొండాపూర్

ప్రశ్న: నా వయసు 28. పెళ్లై మూడేళ్లయింది. నేనూ, నా భర్త ఇద్దరం సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్తులం. ఒకే కంపెనీలో వేరు వేరు డిపార్ట్‌మెంట్స్‌లో పని చేస్తున్నాం. ఒకే షిఫ్ట్‌లో పని చేయడంవల్ల నేనూ, మా ఆయనా ఆఫీస్‌కి కలిసే వెళ్తాం. కలిసే తిరిగి వస్తాం. అప్పుడప్పుడూ లంచ్‌లో కలుస్తూ వుంటాం. మా వారు కొంచెం అనుమానపు మనిషి అనలేను. కానీ ఓవర్ ప్రొటెక్టివ్. ఓ రోజు లంచ్‌లో మేమిద్దరం కూర్చుని లంచ్ చేస్తుండగా మధ్యలో ఆయన బాస్ వచ్చి జాయిన్ అయ్యాడు. నా భర్త గ్రహించలేదు.. కానీ అతని చూపులు నాకు సరిగా అన్పించలేదు. తర్వాత అప్పుడప్పుడూ లంచ్‌లో కలిసినప్పుడు విష్ చేసే పద్ధతి, మేడమ్! మీ వంట అప్పుడప్పుడూ రుచి చూస్తుంటాను. రియల్లీ మీ హజ్బెండ్ అదృష్టంతుడు... అంటూ కామెంట్స్ కల్పించుకుని మాట కలిపే ప్రయత్నాలు నాకు ఇబ్బందిగా వున్నాయి. మా ఆయనకేం అనుమానం రాలేదు. కానీ నాకేదో భయంగా వుంది. నిన్న నా భర్త ఆఫీస్‌కి రాలేదు. లంచ్‌లో వాళ్ల బాస్ కలిసి విష్ చేశాడు. చనువుగా మాట్లాడాడు. మిమ్మల్ని మా



డిపార్ట్‌మెంట్‌కి రికమెండ్ చేస్తాను. వస్తారా? అని అడిగాడు. సున్నితంగా 'నో థాంక్స్' అని చెప్పాను. ఫరవాలేదు. నేను రికమెండ్ చేసిన విషయం మీ ఆయనకి చెప్పక్కర్లేదు. భార్యాభర్తలిద్దరూ ఒకే డిపార్ట్‌మెంట్‌లో వుంటే బాగుంటుంది కదా! పైగా మీలాంటి పనివాళ్లు మాకు అవసరం కూడా!" అన్నాడు. "సరే సర్. ఆలోచిస్తాను" అని చెప్పి లేచి వచ్చేసాను. ఈ విషయం మా ఆయనకి చెప్పాలా? వద్దా? అర్థం కావడం లేదు. మానసికంగా చాలా ఒత్తిడిగా వుంది. ఒకసారి అపాయింట్‌మెంట్ తీసుకుని రమ్మంటారా? నాకు స్ట్రెస్ తగ్గిస్తారా? నా సమస్యకి పరిష్కారం చెప్తారా?

జవాబు: తల్లీ! నీ పరిస్థితి, వేదన అర్థమైంది. కార్పొరేట్ కల్చర్‌లో ఇలాంటి పరిస్థితి ఎదురవడం సహజమేనేమో! కానీ దురదృష్టం. ఏది ఏమైనా ధైర్యంగా పరిస్థితుల్ని ఎదుర్కోవడం, సమర్థవంతంగా పరిష్కరించుకోవడమే జీవితం. నీ మానసిక ఒత్తిడికోసం నువ్వూ, నీ భర్త ఇద్దరూ కలిసిరండి. అప్పుడే వాళ్ల బాస్ మాటలు ఆయనకు చెప్పి కంగారు పెట్టవద్దు. కౌన్సెలింగ్ సమయంలో ఆయనకు ఎప్పుడు ఎలా చెప్పాలో ఆలోచించి ప్లాన్ చేద్దాం తల్లీ! ధైర్యంగా వుండు. గుడ్ లక్! ■

పద మథనం-94

1		2	■	3		4		■	5	6
	■	7			■		■	8		
■	9	■	■	10		■	11	■		■
12			■		■	13		14		
■		■	15				■		■	■
16			■	■	■		■	17		18
	■	■	19	■	■		■		■	
20	21				22	■	23		24	■
25		■		■	26			■		■
	■	27		■		■	28	29		
30		■	31			■	■	32		■

ఆధారాలు

అడ్డం

1. ఆశ పడినా, తలచిన పని జరగకపోతే మిగిలేది-3
3. వీడు వామపక్షం కాదు.. అన్ని విషయాల్లో అయ్యగారికి చేదోడు వాదోడు-4
5. మనది అనుకోవడంలోనే ప్రవహించే జీవగంగ-2
7. సొగసు చూడ... సాధ్యమా!-3
8. బాణము, అమ్ము, అస్త్రం-3
10. సూర్యుడు-2
12. మూడు దండాలు ధరించిన సన్యాసి... చిన్న జీయర్‌స్వామి కూడా-3
13. ఈ దోషం ఉన్నవారికి ఆ దోషం ఉన్నవారితోనే వివాహం చేయాలంటారు-5
15. కోరిక ఎంత పెద్దదైనా, మితంగా కూడా ఉండాలి-4
16. చాదస్తాలు, ముందు లేకపోయినా, కాగితాల్లో మాత్రం ఇవుంటాయి-3
17. వడక పెళ్లికొడుకు-3
20. వైకుంఠ ద్వారపాలకులు-6
23. ఒక అక్షరం ఎక్కువైనా వికసించే పువ్వే-3
25. తారుమారైన నెల-2
26. బంగారం, సువర్ణం, కనకం మరో రూపంలో-3
27. శివుని ఆజ్ఞ లేనిదే ఇది కూడా కుట్టదట-2
28. తిరుపతి శ్రీవారి నుదుటి బొట్టు-4
30. సువర్ణంలోనే వన్నె కనిపిస్తుంది-2
31. చిన్న చిల్లు-3
32. కడకెగిరిన చిలుక-2

నిలువు

1. ఆవులింతల తర్వాత వచ్చేది-2
2. వంద, నూరు-2
3. దేవసేనాని-5
4. ధాత్రి... వసుధ.. నేల-2
5. ప్రజల దిష్టి-4
6. శీర్షాసనంలో చెప్తున్న పెద్దవయసు-2
9. జీడిపప్పుకి ఇవి రెండూ జత-4
11. ఈ ఆటలో జట్టు తిరగబడింది-2
13. మనకి ముదము కూర్చిన కలువపువ్వు-4
FRI శుక్ర దుర్ము:ఉ8.48-9.35 మ12.42-1.29 రా.కా:ఉ10.30-12.00	3 శు.పంచమి ఉ10.43 భరణి రా12.04 వ.ఉ10.38-12.08	10 శు.త్రయోదశి రా8.49 ఆశ్లేష సా4.59 వ.తె5.03-6.40	17 బ.పంచమి రా3.26 విశాఖ రా3.19 వ.ఉ6.49-8.36	24 బ.ఏకాదశి మ1.53 శ్రవణం సా4.45 వ.రా8.47-10.24	31 శు.చవితి రా8.40 భరణి ఉ7.06 కృత్తిక తె4.53 వ.సా5.59-7.27
SAT శని దుర్ము:ఉ6.26-8.00 రా.కా:ఉ9.00-10.30	4 శు.షష్ఠి ఉ8.23 శు.సప్తమి తె6.07 కృత్తిక రా10.29 వ.మ11.17-12.46	11 శు.చతుర్దశి రా8.23 మఖ సా5.07 వ.రా1.19-2.57	18 బ.షష్ఠి తె5.52 అనూరాధ తె6.15 వ.ఉ7.48-9.36	25 బ.ద్వాదశి మ1.33 ధనిష్ఠ సా4.59 వ.రా12.02-1.36	మార్చి 28నే సశాస్త్రీయ శ్రీ హేమలంబ ఉగాది

మార్చి శుభసమయములు

శ్రీ దుర్ముఖి ఫాల్గుణమాసము

01	బుధ	శు.తదియ రేవతి ఉ8.51-మ11.55
02	గురు	శు.చవితి అశ్వని ఉ7.13-8.46
05	ఆది	శు.అష్టమి రోహిణిఉ7.01-8.34
06	సోమ	శు.నవమి మృగశిర ఉ6.57-8.30
06	సోమ	శు.నవమి మృగశిర ఉ10.17-2.29
08	బుధ	శు.ఏకాదశి పునర్వసు ఉ6.49-8.22
08	బుధ	శు.ఏకాదశి పునర్వసు ఉ10.09-11.53
08	బుధ	శు.ఏకాదశి పుష్యమి రా8.45-10.54
09	గురు	శు.ద్వాదశి పుష్యమిఉ6.45-8.18
10	శుక్ర	శు.చతుర్దశి మఘ రా8.50-10.46
11	శని	శు.చతుర్దశి మఘ ఉ7.57-8.10
11	శని	శు.చతుర్దశి మఘ ఉ9.57-మ2.09
12	ఆది	బ.పాడ్యమి ఉత్తర రా8.29-10.38
13	సోమ	బ.పాడ్యమి ఉత్తర ఉ6.29-8.02
13	సోమ	బ.పాడ్యమి ఉత్తర ఉ9.49-మ12.39
13	సోమ	బ.విదియ హస్త రా8.52-10.34
15	బుధ	బ.తదియ చిత్ర ఉ9.41-మ11.51
15	బుధ	బ.తదియ చిత్ర రా8.17-10.26
18	శని	బ.షష్ఠి అనూరాధ ఉ9.37-మ1.41
22	శుక్ర	బ.దశమి ఉత్తరాషాఢ రా7.49-9.58
23	శని	బ.దశమి ఉత్తరాషాఢ ఉ9.09-10.12
24	ఆది	బ.ఏకాదశి శ్రవణంఉ9.26-11.05

Engagements

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

మార్చి 28 నే శ్రీ హేమలంబ ఉగాది పర్వదినం

శ్రీ హేమలంబ ఉగాది పర్వదినము 2017 మార్చి 28 మంగళవారం ఆచరించాలి. నిర్ణయసింధు, నారదసంహిత, దైవజ్ఞకర్ణామృతం, దైవజ్ఞ రంజనమ్, జ్యోతిర్విద్యాభరణం, అగ్నిపురాణం, బృహత్సంహిత, చతుర్వర్గచింతామణి, శాంతి కమలాకరమ్, వీరమిత్రోదయం, పంచాంగసరళి, పంచాంగ పీఠిక మున్నగు గ్రంథముల నిర్ణయానుసారంగా 2017 మార్చి 28న ప్రారంభమయ్యే తెలుగు సంవత్సరాది పేరు 'శ్రీ హేమలంబ'.

భారత ప్రభుత్వ ఆమోదిత గణితమైన దృక్సిద్ధాంత పంచాంగరీత్యా మార్చి 28నే ఉగాది పర్వదినాన్ని ఆచరించాలి. శాస్త్రీయం కానటువంటి, ప్రామాణికం లేనటువంటి,ప్రత్యక్ష ఋజువునకు నిలబడని గణితమును పూర్వగణితము అంటారు. ఈ పూర్వగణితం ద్వారా ఉగాది పండుగను మార్చి 29గా ప్రకటిస్తారు.

కానీ పంచాంగాలలో దృగ్గణితము, పూర్వగణితము అను రెండు గణితములు ఉన్నవి. దృగ్గణిత పంచాంగములోని తిథి నక్షత్ర సమయములు ఖచ్చితమైన ప్రత్యక్షఋజువునకు నిలబడును. పూర్వగణితము ప్రత్యక్ష ఋజువునకు నిలబడదు. అందుచేత ఎన్నోసార్లు ప్రత్యక్ష ఋజువునకు నిలబడిన దృగ్గణిత పంచాంగగణిత ప్రకారంగా శ్రీ హేమలంబ ఉగాది మార్చి 28నే.

సూర్య గ్రహము, చంద్రగ్రహమునకు మధ్య ఉండే దూరమును తిథి అంటారు. కనుక 12 డిగ్రీలు వరకు పాడ్యమి తిథి అని, 12 పైన 24 డిగ్రీల వరకు విదియ తిథి అని లెక్క. అనగా ఒక్కో తిథికి 12 డిగ్రీల ప్రమాణంగా, శుక్లపక్షంలోని 15 తిథులు, కృష్ణపక్షంలోని 15 తిథులు, వెరసి 30 తిథులకు కలిపి 360 డిగ్రీలుగా భచక్రముండును (ఖగోళము).

సూర్యుడు ఎన్ని డిగ్రీలలో, చంద్రుడు ఎన్ని డిగ్రీలలో ఉన్నారనే ఖచ్చిత స్థితిని దృగ్గణిత పంచాంగం ద్వారా తెలుసుకోవచ్చు. దృగ్గణిత రీత్యా సాధించిన తిథ్యాదుల సమయాలు, అమెరికాలోని నాసావారి సమయాలతో ఏకీభవించును. అంటే నాసావారు పంచాంగం రాస్తారు అని అర్థం కాదు, ఖగోళ పరిశోధన సంస్థ అయిన నాసావారి గణాంకాల వివరాల ప్రకారం చంద్రోదయం, పూర్ణిమ ప్రారంభము, పూర్ణిమ ముగింపు, అమావాస్య ప్రారంభము స్పష్టంగా తెలియును. ఇట్టి గణాంకాలే అతి ఖచ్చితమైనవి. అంతేకాక ఖగోళంలో ఏర్పడే సూర్యచంద్ర గ్రహణ సమయాలను దృగ్గణితం ప్రకారం సాధించ వచ్చును. పూర్వగణితం ప్రకారం సాధించిన సూర్యచంద్ర గ్రహణ సమయాలు, ఆకాశంలో కనపడే గ్రహణ సమయాలతో ఏకీభవించవు. కనుక ఆస్తికులైన పాఠకులందరూ ప్రత్యక్ష ప్రామాణికమున్న దృగ్గణిత పంచాంగ గణిత ప్రకారంగా 2016 మార్చి 28 ఉగాదిగా పేర్కొనాలి. మార్చి 29న పంచాంగ పఠనం చేసినా సంకల్పంలో శుక్ల విదియను స్వాగతిస్తూ పంచాంగ పఠనం చేసుకుంటారు. సంవత్సర నిర్ణయంపై పండిత సభలో తిరుమల సిద్ధాంతి గారి నిర్ణయానికి ఏప్రిల్ పేజీలో దిగువన చూడండి.



మిధునరాశి



శ్రీ దుర్ముఖి : ఆదాయం:14, వ్యయం:11, రాజ్యపూజ్యం:7, అవమానం:3

శ్రీ హేమలంబ : ఆదాయం:5, వ్యయం:5, రాజ్యపూజ్యం:3, అవమానం:6

జనవరి : సంతానంచే ప్రశంసలు, విమర్శలుండును. కపటస్వభావులతో స్నేహం ఉండును. నిరుద్యోగులకు తీపివార్తలు. నమ్మినవారి వలన నష్టమేమి లేదు. స్పెక్యులేషన్ వద్దు. ఆచితూచి సంభాషిస్తుంటారు. దైవకార్యాచరణపై ఆసక్తి. సామరస్యధోరణి వైపు వెళ్లలేరు. అసత్యాలతో పనులు ఆగును. స్వార్థం పెరిగి, ఆదాయం తగ్గును. గృహవాతావరణం అనుకూలం కాదు. వ్యక్తిగత ఆకర్షణలకు ధనవ్యయం. జనవరి 26 రాత్రి 2.51 నుంచి 29 ఉదయం 10.51 వరకు ప్రతికూల సమయము.

ఫిబ్రవరి : మొదటిపక్షంలో అధికవ్యయం. ఆశ్రిత పక్షపాతంచే నిందలు తప్పవు. పాత పద్ధతులను మానుకోలేరు. శుభకరచర్చలు వాయిదా పడును. స్పెక్యులేషన్ సాధారణం. 2వ పక్షంలో విమర్శలధికం. ఋణదాతల వత్తిడి పెరుగును. మానసిక, శారీరక సంఘర్షణలు సాధారణం. నూతన ఆలోచనలు కలిసివస్తాయి. ఆర్థికస్థితి సాధారణం. ఫిబ్రవరి 23 మధ్యాహ్నం 11.31 నుంచి 25 రాత్రి 7.13 వరకు ప్రతికూలం.

మార్చి : తోబుట్టువులు సహకరిస్తారు. వృత్తి వ్యాపారాదులలో ఇతరుల జోక్యం పెరుగును. దీర్ఘకాల సమస్యలకు మోక్షం కల్గును. ఆత్మవిశ్వాసంతో అడుగులు ముందుకు వేస్తారు. ఎదుటివారి బాధ్యతలను తీసుకుంటారు. భేషజాలకు వెళ్లరు. 2వవారం నుంచి చలాకీతనం పెరుగును. మాసం మధ్య నుంచి మనశ్శాంతి లభించును. కుటుంబంలో సుఖశాంతులు పరిఢవిల్లును. మార్చి 22 రాత్రి 8.32 నుంచి 24 అర్ధరాత్రి తదుపరి 4.52 వరకు వ్యతిరేకసమయం.

ఏప్రిల్: పరోపకారం, సత్సాంగత్యం పెరుగును. అనవసర విరోధాలు తగ్గిస్తారు. లేనిపోని వ్యవహారాలలో కీలకబాధ్యతలను తీసుకోరు. వివేకంతో ఆదాయమార్గాలను అన్వేషించి లాభం చెందుదురు. విధాన నిర్ణయాలలో లోపాలు కనపడును. స్థిరాస్తులలో జాగ్రత్తలు తీసుకోవాలి. కార్యదీక్షా దక్షత బాధ్యతను పెంచుకుంటారు. సంపాదనలో ముందంజ. మనోనిబ్బరం పెరుగును. అంకితభావానికి పెద్దపీట వేయుదురు. ఏప్రిల్ 18 రా.తె 4.43 నుంచి 21 మధ్యాహ్నం 2.13 వరకు సమయం అనుకూలం కాదు.

మే : లోభత్వం ఎక్కువ. శత్రుబెడద తగ్గును. ఋణప్రయత్నాలు ఫలించును. ప్రతిబంధక సమస్యలు తొలగును. అవివాహితులకు శుభవార్తలున్నవి. ఆలస్య ఒప్పందాలు అనుకోకుండా ఫలిస్తాయి. కృతనిశ్చయం బలంగా ఉండాలి. కాంట్రాక్ట్‌లు, స్పెక్యులేషన్‌లచే స్వల్ప నష్టం. జీవనోపాధి విషయంలో స్థిరత్వం. మే 16 మధ్యాహ్నం 11.34 నుంచి 18 రాత్రి 10.07 వరకు ప్రతికూల సమయమని భావించాలి.

జూన్ : పితృవర్గం వారితో స్వల్ప మనస్పర్ధలుండును. ఆర్థికస్థితి ఆశాజనకం. స్పెక్యులేషన్‌లు తప్పుదారి పట్టించును. 3వవారంలో ప్రయాణాలలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఆత్మవిశ్వాసం సన్నగిల్లకుండా జాగ్రత్తపడతారు. పాతమిత్రత్వం తిరిగి ప్రారంభం. హామీలచే గౌరవప్రశంసలు. తోబుట్టువులచే నిందలుండవు. ఒప్పందాలచే ఆర్థిక లబ్ది. విందు వినోదాలలో పాల్గొంటారు. జూన్ 12 సాయంత్రం 5.28 నుంచి 14 రా.తె4.24 వరకు వ్యతిరేక సమయమని గ్రహించి జాగ్రత్తలు తీసుకోవాలి.

జూలై : స్వయంవృత్తుల వారికి పూర్తిగా అనుకూలం. కీలకనిర్ణయాలు తీసుకోవటంలో ఆలస్యం చేయరు. శస్త్రచికిత్సకు అవకాశం కలదు. గౌరవ ప్రతిష్ఠలకు భంగం రాదు. సమస్యలకు ఎదురీదతారు. నిర్మాణాత్మక శక్తిని పెంచుదురు. ధర్మకార్యాలు వాయిదా పడును. స్వయంవృత్తుల వారికి లబ్ది. చివరి వారంలో తొట్రుపాటు నిర్ణయాలతో జాగ్రత్తలవసరం. జూలై 9 రాత్రి 11.23 నుంచి 12 ఉదయం 10.00 వరకు అన్నీ అంశాలలో వ్యతిరేకతలు అవసరం.

ఆగస్టు : సజ్జన సహచర్యంచే విజయప్రాప్తి. సంకల్పబలం నెరవేరును. శక్తియుక్తులు, హుందాతనం ప్రదర్శిస్తారు. విజయపంథాలో నడుస్తారు. శుభకార్యబాధ్యతను స్వీకరిస్తారు. స్పెక్యులేషన్ జోలికి వెళ్లరు. ఆర్థిక శత్రువిజయాలతో ముందంజ. మాసం మధ్యలో అధిక ఖర్చులు. సాయపడే వారిని గమనించి మసలుకోవాలి. సంతాన అంశాలలో ముందు జాగ్రత్తలు పాటించాలి. పంతాలకు వెళ్లకండి. ఆశలు నిరాశలు కావు. ఆగస్టు 6 ఉదయం 6.08 నుంచి 8 సాయంత్రం 4.13 వరకు ప్రతికూల సమయాలు.

సెప్టెంబరు : ప్రణాళికాబద్ధంగా మసులుకుంటారు. నేత్రలోపం ఉందని గ్రహించాలి. జాయింట్ వ్యాపారస్తులకు బాగా అనుకూలం. అకాలభోజనాదులు కలవు. మనోవాంఛలు స్వల్పంగా నెరవేరును. ఉన్నత వ్యక్తుల పరిచయాలతో కార్యసిద్ధి. చంచలత్వం తగ్గును. ప్రతిభకు గుర్తింపు లభించును. సెప్టెంబరు 2 మధ్యాహ్నం 1.58 నుంచి 4 రాత్రి 11.51 వరకు తిరిగి 29 రాత్రి 10.25 నుంచి అక్టోబరు 2 ఉదయం 8.46 వరకు అనుకూల సమయాలు కాదు.

అక్టోబరు : మానసిక వత్తిడి తట్టుకుంటారు. స్థిరాస్తి అంశాలలో సరైన నిర్ణయాలుండును. బుద్ధిబలం పెరుగును. రాజీధోరణి ఉండును. మృదు సంభాషణలు అధికము. స్వయంరంగం వారు సహనం పాటించాలి. శుభకార్యాచరణపై ఆసక్తి. ఉద్యోగస్తులకు ఊరట. ప్రతిభకు గుర్తింపు లభించును. మాసాంతంలో మనోనిబ్బరం మాత్రం తగ్గును. ఆచితూచి సంభాషిస్తుంటారు. అక్టోబరు 27 ఉదయం 6.34 నుంచి 29 సాయంత్రం 5.53 వరకు వ్యతిరేక సమయంగా భావించాలి.

నవంబరు : పుణ్యకార్యాచరణం కొరకు సమయం కేటాయింపు. తరచూ నిద్రా భంగములు. మనోవ్యాకులత పెరుగును. ప్రతివిషయంలో అప్రమత్తత అవసరము. వ్యక్తిగత కక్షలను పెంచవద్దు. ఆగ్రహంతో సంభాషించవద్దు. 2వపక్షంలో అధికారుల అండచే విజయప్రాప్తి. నవంబరు 23 మధ్యాహ్నం 1.45 నుంచి 25 రాత్రి 1.56 వరకు ప్రతికూల సమయమని గ్రహించాలి.

డిశంబరు : సంతానం ద్వారా విజయప్రాప్తి. స్పెక్యులేషన్ ఆశాజనకం కాదు. అనవసర పైరవీలు చేసి విసుగు చెందుతారు. దైవ కార్యాలపై శ్రద్ధ చూపిస్తారు. రహస్య మంతనాలు వివాదం కాకుండా చూసుకోవాలి. భుజముల తీపు పెరుగును. మిత్రశతృత్వాలు గమనించాలి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరిగి ఆర్థిక నష్టం. డిశంబరు 20 రాత్రి 8.01 నుంచి 23 ఉదయం 8.27 వరకు వ్యతిరేక సమయం.

నిత్యం పారాయణకై తిధుల వారీగా శ్రీ లలితా దేవీ అతి రహస్య నామాలు

మత్స్య పురాణంలో 'లక్ష్మీర్మేధా ధరా పుష్టిః గౌరీ తుష్టిః ప్రభా ధృతిః ఏతాభిః పాహి తనుభి రష్టాభిర్మాం సరస్వతీ' అని సరస్వతీ దేవి 8 విధములైన ప్రాణస్వరూపిణిగా చెప్ప బడింది. 'ప్రాణశక్తి సరస్వతీ' అని వేదం చెప్పింది. ఈ ప్రాణశక్తి ప్రపంచమంతా వ్యాపించి 8 విధాలుగా మనల్ని రక్షిస్తున్నది.

సరస్వతి అనే శబ్దానికి ప్రవాహమని అర్ధము. శరీరంలో ప్రతి అణువు నందు ఈ ప్రవాహలక్షణము ప్రసరిస్తుంటుంది. ఇట్టి ప్రాణస్వరూపిణిగా నున్న అష్టమూర్తిత్వంలో లక్ష్మీ అనగా ఐశ్వర్యము సంపద, మేధా అంటే బుద్ధిశక్తి, ధరా అంటే ధరించునది అనగా భూమి. పుష్టి అంటే ఇంద్రియాలకు కావల్సిన శక్తి, గౌరీ అనగా వాక్స్వరూపిణీ, తుష్టి అనగా తృప్తి, ప్రభా అనగా వెలుగు, ధృతి అనగా ధైర్యమని అర్థములు.

ఈ 8 శక్తులు మానవులకు సహకరించి రక్షిస్తుంటాయి. యోగశాస్త్రం ప్రకారం ఆత్మకు కూడా జీవాత్మ, అంతరాత్మ, పరమాత్మ, నిర్మలాత్మ, సిద్ధాత్మ, జ్ఞానాత్మ, మహాత్మ, భూతాత్మ అనబడే ఎనిమిది రూపములున్నవి.

శ్రీచక్రంలో కూడా 8వ ఆవరణంలో అనంగకుసుమ, అనంగమేఖలా, అనంగమదనా, అనంగమదనాతురా, అనంగరేఖా, అనంగవేగినీ, అనంగాంకుశా, అనంగమాలినీ అనే 8 దేవతలుండి రక్షిస్తున్నారు.

బ్రాహ్మీ, మాహేశ్వరీ, కౌమారీ, వైష్ణవీ, వారాహీ, ఇంద్రాణి, చాముండీ, మహాలక్ష్మీ అనే అష్టమాతృకా దేవతలు ఉన్నారు. అలాగే కామాక్షీ దేవిని కూడా ధరణిమయీ, భరణిమయీ, పవనమయీ, గగనమయీ, దహనమయీ, హవనమయీ, అంబుమయీ, ఇందుమయీ అనే 8 రూపాలలో ప్రార్థిస్తుంటాం.

దక్షిణామూర్తి స్తోత్రంలో భవ శర్వ ఈశాన పశుపతి రుద్ర ఉగ్ర భీమ మహాదేవ అనే 8పేర్లను అష్టమూర్తులుగా తెలియజేశారు. అష్టమూర్తులకు సంబంధించిన శక్తి అమ్మవార్లే భవాని శర్వాణి ఈశాని పశుపాశవిమోచనీ రుద్రాణి ఉగ్రాణి భీమాణి మహాదేవీ అను 8 శివుని యొక్క శక్తులు. ప్రత్యక్షంగా మనం అర్థం చేసుకుంటే ఈ 8 అంకెలో ఉన్నటువంటిదంతా సాక్షాత్తు శక్తి స్వరూపిణి అయిన జగన్మాతే అని స్పష్టము.

శుక్లపక్షంలోని పాడ్యమి నుంచి పూర్ణిమ వరకు నిత్యం చంద్రుడు క్రమ క్రమంగా పెరుగుతూ తిరిగి కృష్ణపక్షంలోని పాడ్యమి నుంచి అమావాస్య వరకు చంద్రుడు క్రమక్రమంగా క్షీణిస్తూ ఉండటం అందరికీ తెలిసిందే. మాసం 30 తిధులలో... ఒక్కోతిధి నాడు ఒక్కొక్క కళతో జగన్మాత ప్రకాశిస్తూ నిత్యా దేవతగా ఆరాధింపబడుతుంటుంది.

శుక్లపక్ష పాడ్యమి నుంచి దేవీకళ మొదలై కామేశ్వరీ, భగమాలినీ, నిత్యక్లిన్నా, భేరుండా, వహ్నివాసినీ, మహా వజ్రేశ్వరీ, శివదూతీ, త్వరితా, కులసుందరీ, నిత్యా, నీలపతాకా, విజయా, సర్వమంగళా, జ్వాలామాలినీ, చిత్రా అనే 15 నిత్యదేవతలు ఆరాధింపబడుతుంటారు. అలాగే కృష్ణపక్షంలో వెనుక నుంచి వరుసగా చిత్రా, జ్వాలామాలినీ, సర్వమంగళా, విజయా, నీలపతాకా, నిత్యా, కులసుందరీ, త్వరితా, శివదూతీ, మహావజ్రేశ్వరీ, వహ్నివాసినీ, భేరుండా, నిత్యక్లిన్నా, భగమాలినీ, కామేశ్వరీ నిత్యతిధి దేవతలుగా చంద్రకళలు ఉంటాయి.

శుక్లపక్షంలో వచ్చే 15 దేవతలలో 8వ(శుక్లఅష్టమికి) నిత్యా దేవత త్వరితా. కృష్ణపక్షంలో 8వ(బహుళ అష్టమి) నిత్యాదేవత త్వరితా. మిగిలిన అన్నీ తిధులకు వేరు వేరు నిత్యాదేవతలు ఉంటారు. శుక్ల అష్టమి,బహుళ అష్టమి తిధులలో మాత్రం త్వరితా మాత్రమే ఉండును. అష్టమితిధి నాడు తిధి దేవత మారదు. ఈ 8వ చంద్రకళకు ఎంతో ప్రాముఖ్యం ఉన్నది.

అందుకే 'అష్టమీచంద్రవిభ్రాజదళికస్థలశోభితా' అను శ్రీ లలితా సహస్రనామావళిలోని 15వ నామంలో 8వ తిధి అయిన అష్టమి నాడు ప్రకాశించు చంద్రుని కళవలె ప్రకాశించు తల్లి అని భావము. అష్టమంటే భయపడతారు. అష్టమి ప్రశస్తమైనదని చాలామందికి తెలియదు. ప్రశస్తమైన ఈ 8 అక్షరాలతో కలిసిన 240 నామాలు శ్రీ లలితా సహస్ర నామ స్తోత్రంలో ఉన్నాయి. ఇవి అతి రహస్య నామాలు. వీటికి ముందు ఓం బీజాక్షరాన్ని, చివరన నమఃను కలుపుతాము. ఇలా కలిపే సందర్భంలో కొన్ని నామాలు సంధితో కలిపి నప్పుడు 9 అక్షరాలుగా వస్తాయి. కానీ వాస్తవానికి నామానికి ఉన్న అక్షరాలు మాత్రం 8 గానే భావించాలి.

కనుక ప్రతిమాసంలో శుక్ల పాడ్యమి నుంచి అమావాస్య వరకు ప్రతిరోజు సాయంత్రం సూర్యాస్తమయం తదుపరి 2 గంటలు వరకు(అనగా 5 ఘడియలు). దిగువ తెల్పిన నిత్య తిధిదేవత నామాలను పారాయణం చేసేది. మొత్తం 240 నామాలను 15 మంది దేవతలకు విభజించగా, ఒక్కో దేవతకు 16 నామాలు వచ్చును. కనుక ఈ క్రింది పట్టికలో ఇచ్చిన రీతిగా ఏయే తిధులలో ఏయే దేవతలో తెలుసుకోవచ్చు.

నిత్యతిధి దేవత	తిధులు
కామేశ్వరీ	శుక్ల పాడ్యమి / అమావాస్య
భగమాలినీ	శుక్ల విదియ /బహుళ చతుర్దశి
నిత్యక్లిన్నా	శుక్లతదియ/బహుళ త్రయోదశి
భేరుండా	శుక్ల చవితి/ బహుళ ద్వాదశి
వహ్నివాసినీ	శుక్లపంచమి/ బహుళ ఏకాదశి
మహావజ్రేశ్వరీ	శుక్ల షష్ఠి / బహుళ దశమి
శివదూతీ	శుక్ల సప్తమి / బహుళ నవమి
త్వరితా	శుక్ల అష్టమి / బహుళ అష్టమి
కులసుందరీ	శుక్ల నవమి / బహుళ సప్తమి
నిత్యా	శుక్ల దశమి / బహుళ షష్ఠి
నీలపతాకా	శుక్ల ఏకాదశి/బహుళ పంచమి
విజయా	శుక్ల ద్వాదశి / బహుళ చవితి
సర్వమంగళా	శుక్లత్రయోదశి/బహుళ తదియ
జ్వాలామాలినీ	శుక్ల చతుర్దశి / బహుళ విదియ
చిత్రా	పూర్ణిమ / బహుళ పాడ్యమి

మార్చి

కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

కాలచక్రం©

జ్యోతిష రెమిడీస్ కేలండర్

mohan PUBLICATIONS
www.granthanidhi blogspot in.
వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్ కై వీక్షించండి..
www.mohanpublications.com



పంచాంగకర్త:
శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైద్రాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ హేమలంబ నామ సంవత్సర చైత్రమాస శుక్ల పంచమి శనివారం నుంచి వైశాఖమాస శుక్ల పంచమి ఆదివారం వరకు

2017 APRIL ఏప్రిల్

ఈ నెలలో గురువు కన్యారాశిలోనే వక్రంతో ఉండి, ధనస్సు రాశి నుంచి వక్ర శనిచేత వీక్షించబడటం జరిగింది. పూర్తి వివరాలకై క్లిక్ చేయండి. www.gargeyam.com

SUN ఆది దుర్ము:సా4.39-5.28 రా.కా: సా4.30-6.00	30 శు.పంచమిరా12.49 మృగశిర ఉ8.33 వ.సా4.17-5.45	2 శు.షష్ఠి మ3.16 మృగశిర రా1.14 వ.ఉ8.07-9.36	9 శు.త్రయోదశి ఉ9.29 ఉత్తర రా1.54 వ.ఉ8.09-9.51	16 బ.పంచమి రా10.15 జ్యేష్ఠ సా4.39 వ.రా1.37-3.25	23 బ.ద్వాదశి రా2.26 పూర్వాభాద్ర రా1.40 వ.ఉ8.43-10.15
MON సోమ దుర్ము: మ12.35-1.24 మ3.01-3.50 రా.కా: ఉ7.30-9.00	పండుగలు (see list below)	3 శు.సప్తమి మ1.05 ఆర్ద్ర రా12.00 వ.ఉ9.12-10.43	10 శు.చతుర్దశి ఉ10.22 హస్త రా3.38 వ.ఉ10.54-12.37	17 బ.షష్ఠి రా12.36 మూల రా7.33 వ.సా5.45-7.33	24 బ.త్రయోదశి రా12.04 ఉత్తరాభాద్ర రా12.05 వ.ఉ10.38-12.08
TUE మంగళ దుర్ము: ఉ8.30-9.19 రా10.59-11.46 రా.కా: మ3.00-4.30		4 శు.అష్టమి మ11.20 పునర్వసు రా11.12 వ.మ11.36-1.09	11 ○ చైత్రపూర్ణిమ మ11.37 చిత్ర తె5.42 వ.మ12.19-2.03	18 బ.సప్తమి రా2.37 పూర్వాషాఢరా10.11 వ.ఉ6.12-7.59	25 బ.చతుర్దశి రా9.08 రేవతి రా9.55 వ.మ11.00-12.28
WED బుధ దుర్ము:మ11.45-12.34 రా.కా: మ12.00-1.30		5 శు.నవమి ఉ10.03 పుష్యమి రా10.52 వ.ఉ7.05-8.40	12 బ.పాడ్యమి మ1.14 స్వాతి పూర్తిగా వ.మ11.51-12.37	19 బ.అష్టమి తె4.06 ఉతరాషాఢ రా12.20 వ.ఉ6.54-8.39 వ.తె4.36 లగాయితు	● 26 చైత్రఅమావాస్యసా5.45 అశ్విని రా7.20 వ.మ3.46-5.11 వ.రా3.48-5.13
THU గురు దుర్ము:ఉ10.07-10.56 మ3.01-3.50 రా.కా:మ1.30-3.00		6 శు.దశమి ఉ9.15 ఆశ్లేష రా11.00 వ.మ11.45-1.21	13 బ.విదియ మ3.10 స్వాతి ఉ8.06 వ.మ2.19-4.06	20 బ.నవమి తె4.54 శ్రవణం రా1.51 శేషవర్జ్యం ఉ6.18వరకు	27 వైశాఖమాసప్రారంభం శు.పాడ్యమి మ2.09 భరణి సా4.31 వ.రా3.05-4.30
FRI శుక్ర దుర్ము:ఉ8.28-9.17 మ12.34-1.23 రా.కా:ఉ10.30-12.00		7 శు.ఏకాదశి ఉ8.54 మఘ రా11.34 వ.మ11.17-12.56	14 బ.తదియ సా5.23 విశాఖ ఉ10.47 వ.మ3.16-5.03	21 బ.దశమి తె4.54 ధనిష్ఠ రా2.36 వ.ఉ5.59-7.38	28 శు.విదియ ఉ10.29 కృత్తిక మ1.39 వ.రా3.51-5.16
SAT శని దుర్ము:ఉ6.05-7.43 రా.కా:ఉ9.00-10.30	1 శు.పంచమి సా5.49 రోహిణి రా2.54 వ.రా7.34-9.02	8 శు.ద్వాదశి ఉ9.00 పుబ్బ రా12.33 వ.ఉ7.54-9.34	15 బ.చవితి రా7.48 అనూరాధ మ1.40 వ.రా7.58-9.46	22 బ.ఏకాదశి తె4.04 శతభిషం రా2.32 వ.ఉ9.47-11.23	29 శు.తదియ ఉ6.55 శు.చవితి రా3.39 రోహిణి ఉ10.57 వ.మ3.59-5.26

పండుగలు

1. శాలిహోత్రహయ5మి, శ్రీవ్రతం,కూర్మకల్పాది
2. రమణమహర్షిజయంతి యమునాజయంతి(మధుర) భానుషష్ఠి
4. శ్రీరామనవమి అశోకాష్టమి
5. శ్రీరామజయంతి భద్రాద్రిలో కల్యాణం
6. ధర్మరాజదశమి
7. కామదాఏకాదశి
8. వామనద్వాదశి శనిత్రయోదశిప్రదోషం అనంగత్రయోదశి (పూర్వవిద్ధ గ్రాహ్య)
9. మహావీరజయంతి ఒంటిమిట్ట రామకల్యాణం
10. హనుమద్విజయోత్సవం
11. మహాచైత్రి
14. మేషసంక్రాంతి, విషు(కేరళ), గుడ్‌ఫ్రైడే తమిళసంవత్సరాది, సంకష్టహరచతుర్థి
16. ఈస్టర్‌సండే
22. వరూధినీఏకాదశి
25. వరాహజయంతి మాసశివరాత్రి కృష్ణఅంగారక చతుర్దశి
27. వైశాఖచంద్రోదయం
28. త్రేతాయుగాది అక్షయతదియ, పరశురామజయంతి షాబాన్‌నెలప్రారంభం సింహాచల చందనోత్సవం
30. శ్రీ శంకరజయంతి

ఏప్రిల్ శుభసమయములు

శ్రీ హేమలంబ చైత్రమాసము

01	శని శు.పంచమి రోహిణి ఉ8.32-12.45
01	శని శు.షష్ఠి రోహిణి రా9.18-11.32
02	ఆది శు.షష్ఠి మృగశిర ఉ9.37-12.41
02	ఆది శు.సప్తమి మృగశిర రా11.28-1.14
05	బుధ శు.దశమి పుష్యమి ఉ10.17-11.44
05	బుధ శు.దశమి పుష్యమి రా9.02-10.52
07	శుక్ర శు.ఏకాదశి మఘ ఉ8.08-8.27
07	శుక్ర శు.ద్వాదశి మఘ ఉ9.18-11.16
07	శుక్ర శు.ద్వాదశి మఘ రా8.54-11.08
09	ఆది శు.చతుర్దశి ఉత్తర రా9.52-2.25
09	ఆది శు.చతుర్దశి ఉత్తర రా8.46-11.00
10	సోమ శు.చతుర్దశి హస్త ఉ7.56-10.22
10	సోమ పూర్ణిమ హస్త ఉ10.23 -10.53
10	సోమ పూర్ణిమ హస్త సా6.32-10.56
12	బుధ బ.పాడ్యమి స్వాతి ఉ7.50-11.42
12	బుధ బ.విదియ స్వాతి రా8.35-10.49
14	శుక్ర బ.తదియ అనూరాధ ఉ10.48-12.31
15	శని బ.చవితి అనూరాధ ఉ9.39-మ1.40
16	ఆది బ.పంచమి మూల రా8.20-10.34
17	సోమ బ.షష్ఠి మూల ఉ9.32-మ12.31
19	బుధబ.అష్టమి ఉత్తరాషాఢ మ11.35-1.47
19	బుధ బ.అష్టమిఉత్తరాషాఢ రా8.08-10.22
20	గురు బ.నవమి శ్రవణం మ11.31-1.43
20	గురు బ.నవమి శ్రవణం రా8.04-10.18
21	శుక్ర బ.దశమి ధనిష్ఠ మ11.27-12.30
21	శుక్ర బ.దశమి ధనిష్ఠ రా8.00-10.14
22	శని బ.ఏకాదశి శతభిషంఉ9.11-9.46
22	శని బ.ఏకాదశి శతభిషం రా7.56-10.10

శ్రీ హేమలంబ వైశాఖమాసము

28	శుక్ర శు.తదియ రోహిణి రా7.32-9.46
29	శని శు.చవితి రోహిణి ఉ8.43-10.55
29	శని శు.చవితి మృగశిర ఉ10.58-మ1.07
29	శని శు.చవితి మృగశిరరా7.28-9.42

Engagements

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

సభలో ఒకలా, బయట మరొకలా ప్రవర్తించే పండితులు

ఈ మార్చి 28 నుంచి ప్రారంభమైన శ్రీ హేమలంబ సంవత్సర విషయమై జగద్గురువులు, శ్రీ కంచి పీఠాధీశ్వరుల సమక్షంలో 2016 ఆగస్టు 9న విజయవాడలో జరిగిన పంచాంగ పండిత సదస్సులో తమిళ తెలుగు ప్రాంతాలకు చెందిన పూర్వపద్ధతి, దృక్పద్ధతి పంచాంగకర్తలు కొంతమంది పాల్గొన్నారు. ఇందులో తిరుమల దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి గారు కూడా పాల్గొన్నారు. ఈ సభలో జరిగిన నిర్ణయములన్నింటికీ రెండు గణిత పంచాంగకర్తలు ఆమోదం తెలిపారు. కానీ బయటకు వచ్చి వారి ఇష్టమైన రీతిలో పంచాంగాలు అచ్చు వేస్తున్నారు.

సభా మర్యాద తెలియని వారు ఇటువంటి సభలకు ఎందుకు రావాలి ? సభలో ఉగాది విషయము, సంవత్సర పేరు విషయము, మహాశివరాత్రి విషయాలలో చర్చ జరిగినప్పుడు సరైన ఆధారమివ్వకుండా సభలో చెప్పిన నిర్ణయాన్ని ఒప్పుకున్నట్లుగా సమాధానం లేక మౌనం వహించి, బయటకొచ్చి వారి ఇష్టానురీతిగా పంచాంగ ముద్రణకు గణితం ఇవ్వటం సభా మర్యాద కానేకాదు. ఆ సభలో ప్రస్తుత తెలుగు సంవత్సరం 'హేమలంబ' అని నిర్ణయించగా, ఒప్పుకుని, తద్విరుద్ధంగా హేమలంబి అని ముద్రణకు తిరుమల సిద్ధాంతి గారు ఇచ్చారు.

అంతేకాక సభలో ఉగాది 2017 మార్చి 28 నిర్ణయించగా, తిరుమల సిద్ధాంతి గారు 2017 మార్చి 29గా ముద్రణచేయించారు. అలాగే 2018 ఫిబ్రవరి 14 మహాశివరాత్రిగా సభలో నిర్ణయించారు. దానికి కూడా తిరుమల సిద్ధాంతి గారు ఒప్పుకుని, తద్విరుద్ధంగా 2018 మార్చి 13 అనీ ముద్రణ చేయించారు. **తిరుమల సిద్ధాంతి గారిని గ్రహణ గణితమడిగితే, తమ పద్ధతి ప్రకారం చేస్తే ఎలా వస్తుందో తెలియదండి, అందుకే కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ నుండి డౌన్‌లోడ్ చేసి తెచ్చామని చెప్పారు. సభా ప్రారంభం నుండి అంత్యం వరకు జరిగిన సంభాషణ పూర్తిగా రికార్డు చేయటం జరిగినది.** తిథులలో గంటలకొద్దీ, పండుగలలో మరిన్ని తేడాలతో ముద్రణకు ఇస్తున్న ఈ తిరుమల దేవస్థాన పంచాంగకర్తలు మాత్రం సరిక్రొత్త పంథాలో వ్యవహరిస్తున్నారు. ఏమంటే గ్రహణం అందరికీ కనపడుతుందని కాబోలు దృక్ ప్రకారమే వేశారు. వారి గణితంలో గ్రహణాల కాలం ఎలా వచ్చిందో? లోగుట్టు పెరుమాళ్లకే ఎరుక.

గత సర్వజిత్ ఉగాది తేదీ నిర్ణయంలో నలుగురు ఐఎఎస్ ఆఫీసర్ల (శ్రీ కె.వి.రమణాచారి, శ్రీ.పి.వి.ఆర్.కె.ప్రసాద్, శ్రీ ఐ.వి.సుబ్బారావు, శ్రీ సుందరకుమార్ గార్లు) ముందు, దృక్ పంచాంగకర్తలతో, ఆనాటి తిరుమల పంచాంగకర్త గారు కూర్చుని ఖచ్చిత ప్రత్యక్ష ఋజువులను చూపించలేక దృగ్గణిత తేదీ నిర్ణయానికే బద్ధుడైనానని సంతకం చేయటం జరిగింది. కనుక పాఠకులు ఇది గమనించి ప్రామాణికం గల దృగ్గణిత పంచాంగాలనే విశ్వసించండి.

కర్కాటకరాశి

శ్రీ దుర్ముఖి : ఆదాయం:8, వ్యయం:11, రాజ్యపూజ్యం:3, అవమానం: 3

శ్రీ హేమలంబ : ఆదాయం:14, వ్యయం:2, రాజ్యపూజ్యం:6, అవమానం: 6

జనవరి : కృషికి తగిన ఫలితమధికము. విశేష వ్యక్తుల పరిచయాలచే లబ్ధి. విమర్శలు, ఆరోపణలుండవు. దైవకార్యాచరణపై ఆసక్తి మెండు. కుటుంబ నిర్ణయాలు ఫలించును. ఆదాయానికి గండి పడదు. వాస్తవ అంశాలలో గోప్యత పాటిస్తారు. స్వల్ప ఆరోగ్య భంగములు. స్వార్థబుద్ధిని తగ్గించి ఆదాయం పెంచుదురు. జనవరి 1 అర్ధరాత్రి తదుపరి 4.26 నుంచి 4 మధ్యాహ్నం 11.15 వరకు తిరిగి 29 ఉదయం 10.51 నుంచి 31 సాయంత్రం 4.50 వరకు అనుకూల సమయం కాదు.

ఫిబ్రవరి : సజ్జన సహచర్యం కలదు. స్వయంరంగాల వారికి సానుభూతి. శుభ కార్యాచరణకు సంకేతాలు. ప్రణాళికలో నూతన మార్పులుండును. సంకల్పబలం నెరవేరును. స్పెక్యులేషన్ దారితప్పును. జాయింటు వ్యాపార నిర్ణయాలు వాయిదా పడును. సంతాన అవాంతరములు ఉండవు. స్థానచలన ఆశలలో నిరాశలున్నవి. ఫిబ్రవరి 25 రాత్రి 7.13 నుంచి 27 రాత్రి 12.10 వరకు ప్రతికూలమని గమనించాలి.

మార్చి : ఆందోళన భయం ఉండదు. కార్యబాధ్యతలు సజావుగా సాగును. శక్తి యుక్తులతో కార్యసిద్ధి. శాంత స్వభావంతో అనుకూలతలు. స్పెక్యులేషన్‌చే రాణింపు. భాగస్వామ్యులకు ఆశాజనకం. స్థిరాస్తి అంశాలలో అనుకూల నిర్ణయాలు ఉండును. స్త్రీలకు శుభకరం. న్యాయసలహాలకై సమయం కేటాయింపు. సోమరితనం వ్యాప్తి హెచ్చు. మార్చి 24 అర్ధరాత్రి తదుపరి 4.52 నుంచి 27 ఉదయం 9.37 వరకు వ్యతిరేక సమయమని గమనించాలి.

ఏప్రిల్ : వృత్తిరీత్యా ఉన్నతులు పొందుదురు. శుభకర చర్చలు కలిసివస్తాయి. ఆత్మ పరిశోధనకు ప్రాధాన్యత ఇస్తారు. స్పెక్యులేషన్ సాధారణం. నిర్భీతిగా వ్యవహరిస్తారు. ఋణదాతల వత్తిడి అధికం. వివాద అంశాలు కనుమరుగు. వాహన మరమ్మత్తులకై ధనవ్యయం. మనోనిబ్బరం పాటిస్తారు. వృధా ప్రయాణాలు మెండు. ఏప్రిల్ 21 మధ్యాహ్నం 2.13 నుంచి 23 రాత్రి 7.53 వరకు అనుకూల సమయం కాదు.

మే : భూలావాదేవీలు ఫలించును. కార్యసిద్ధికై ఆటంకాలు ఉండవు. రోగబాధలు ఉప శమించును. దూరప్రయాణాలు రద్దగును. నిదానంతో నిర్ణయాలు తీసుకుంటారు. బుద్ధిబలం పెరుగును. మానసిక వత్తిడి తగ్గును. మార్పులకై అన్వేషిస్తారు. పాతమిత్రత్వం కోరుకుంటారు. ప్రత్యేక ప్రతిపత్తిని ఆశిస్తారు. ప్రతిబంధక సమస్యలకు పరిష్కారాలు కనపడును. మిత్రశతృత్వాలు గమనిస్తారు. శుభకార్యాచరణకు సమయం కేటాయింపు. మే 18 రాత్రి 10.07 నుంచి 20 రా.తె 5.15 వరకు ప్రతికూల సమయమని భావించాలి.

జూన్ : ముఖ్యవ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వలేరు. ఆర్థిక విషయాలలో హామీలు వద్దు. ప్రయాణంలో సమయం వృధా. వ్యక్తిగత విమర్శలు తట్టుకుంటారు. మాటల ధోరణిలో మార్పులుండును. కీలక నిర్ణయాలలో పైచేయిగా ఉంటారు. మనోసంకటాలపై పోరాటం వద్దు. సునాయాస ప్రయత్నాలు కూడా మాసాంతంలో కఠినమగును. జూన్ 14 రా.తె 4.24 నుంచి 17 మధ్యాహ్నం 12.41 వరకు ముఖ్య అంశాలకు ప్రాధాన్యత ఇవ్వవద్దు.

జూలై : వృత్తి, ఉద్యోగ, వ్యాపారాదులలో లోపాలు సరిచేసుకోవాలి. స్పెక్యులేషన్ తగ్గిస్తారు. విసుగును, కోపాన్ని తగ్గించుకోవాలి. శరీర తేజస్సు తగ్గును. అవివాహితులకు అనుకూల సమయం. సంతానసౌఖ్యం లాభించును. భూ గృహ ధన అంశాలలో విజయలబ్ధి. మాసం మధ్యలో అనవసర కలహాలు. తరచూ శతృత్వాలు ఎదురగును. సాహసప్రయత్నాలు వద్దు. కీలకనిర్ణయాలలో అసత్యాలు వద్దు. జూలై 12 ఉదయం 10.00 నుంచి 14 సాయంత్రం 6.30 వరకు వ్యతిరేక సమయం.

ఆగస్టు : ఉద్యోగ నిర్ణయాలలో స్వల్ప ఆటంకాలు. అలౌకిక విషయాలపై ఆసక్తి మెండు. అవివాహితులకు అనుకూలం. మానసిక చింతన తగ్గిస్తారు. స్పెక్యులేషన్ స్వల్పంగా రాణింపు. శుభచర్చలలో సానుకూలం. తెరచాటు నిర్ణయాలు సఫలం కావు. ఋణాల వత్తిడి తగ్గును. కుటుంబ అన్యోన్యత పెరుగును. కార్యభారాన్ని మోస్తారు. ప్రశంసలకు, ఆర్భాటాలకు ప్రాధాన్యత వద్దు. ఆగస్టు 8 సాయంత్రం 4.13 నుంచి 10 రాత్రి 12.06 వరకు ముఖ్య అంశాలలో తొందరపాటు వద్దు.

సెప్టెంబరు : వైరాగ్యపు ధోరణితో సంభాషించవద్దు. స్థిరాస్తి నిర్ణయాలు నిదానంగా చర్చించండి. హడావుడి నిర్ణయాలు కార్యరూపం దాల్చవు. బంధువులతో ప్రీతిగా మాట్లాడండి. నిద్రాసౌఖ్యం ఉండదు. శరీరానికి వైద్యసేవలవసరం. స్పెక్యులేషన్ వద్దు. పిత్రార్జిత సమస్యలు ఓ కొలిక్కి వచ్చును. సోదరమైత్రి పెరుగును. జ్ఞాపకశక్తి పెంచాలి. ఆందోళన, భయం తగ్గును. ఋణవిముక్తికి మార్గం సుగమం. సెప్టెంబరు 4 రాత్రి 11.51 నుంచి 7 ఉదయం 6.57 వరకు ప్రతికూల సమయమని గ్రహించాలి.

అక్టోబరు : ప్రతిబంధక సమస్యలచే శారీరకంగా అలసట చెందుదురు. 2వ వారంలో వాగ్దాన భంగములు. 3వ వారంలో నూతన అంశాలకు తెరతీయవద్దు. మాతృ వర్గీయులచే ఆర్థిక ప్రాప్తి. వివాద అంశాలు సమసిపోవును. సంతాన, కుటుంబ సఖ్యతతో మానసికోల్లాసం. విందు, వినోదాలతో సమయం గడుపుతారు. అక్టోబరు 2 ఉదయం 8.46 నుంచి 4 మధ్యాహ్నం 3.43 వరకు తిరిగి 29 సాయంత్రం 5.53 నుంచి 31 రాత్రి 1.40 వరకు ఆవేశాలకు లోనుకాకుండా నిర్ణయాలు దాటవేసే ధోరణిలో ఉండాలి.

నవంబరు : స్వయంవృత్తుల వారికి కార్యసిద్ధి. జీవనస్థితిపై మార్పులుండును. హామీ సంతకాలలో లోపాలు తలెత్తును. చలాకీతనం తగ్గును. నిర్వహణ బాధ్యతలో లోపాలుండును. ఆరోగ్య నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ వ్యవహారాలలో ఇతరుల జోక్యం ఉండును. మనోనిబ్బరం ఉండును. కోపం, నైరాశ్యం తగ్గును. నవంబరు 25 రాత్రి 1.56 నుంచి 28 మధ్యాహ్నం 11.10 వరకు ప్రతికూల సమయమని గ్రహించాలి.

డిశంబరు : శతృవర్గ వైషమ్యాల ప్రభావం తగ్గును. స్వీయకల్పనాశక్తి పెరుగును. సంతానంచే శుభవార్తలు. మితృత్వ సంభాషణలచే లబ్ధి. వ్యూహాత్మక ఆలోచనలు ఫలించును. ముఖ్య ఒప్పందాలు బుద్ధిబలంతో ఫలించును. అసత్యాలతో కార్యసిద్ధి జరగదని గుర్తిస్తారు. హాస్యవచనాలు వద్దు. వృత్తి ఉద్యోగాలలో శుభవార్తలు. డిశంబరు 23 ఉదయం 8.27 నుంచి 25 సాయంత్రం 6.48 వరకు ప్రతికూల సమయములు.

శుక్ల పాడ్యమి అమావాస్య తిధులలో 'కామేశ్వరి' నిత్యా దేవత పారాయణ నామాలు

ఈ దేవత ఎరుపు మాణిక్యం పొదిగిన కిరీటాన్ని ధరించి, ఎరుపు వస్త్రాలతో కుడికాలు మడిచి, ఎడమకాలు జారవిడిచి పీఠంపై ఆసీనురాలై మూడు కన్నులు, ఆరు చేతులు, శిరస్సుపై చంద్రవంకను కల్గి చిరుమందహాసంతో ఉండును. చెరకు విల్లు, పుష్పబాణాలు, పాశము, అంకుశము, తేనెతో నింపిన బంగారుపాత్ర, వరముద్రను కల్గి ముంజేతికి మెడకు నడుముకు స్వర్ణాభరణాలు ధరించి ఉండును.

సంపద సంతోషాలకు, మానసిక శాంతి కొరకు, కుటుంబ సఖ్యత అభివృద్ధి దిశలో ఉండుటకు, సమంజస మైన కోరికలు తీరుటకై ప్రతి నెలలో వచ్చే శుక్ల పాడ్యమి, అమావాస్య తిధులలో సాయంత్ర సమయాలలో శ్రీలలితాదేవిలోకామేశ్వరీ దేవతను భావిస్తూ ఆరాధించేది.

ఓం శ్రీమత్సింహాసనేశ్వర్యై నమః (03)
ఓం చిదగ్నికుండసమ్భూతాయై నమః (04)
ఓం దేవకార్యసముద్యతాయై నమః (05)
ఓం ఉద్యద్భానుసహస్రాభాయై నమః (06)
ఓం చతుర్బాహుసమన్వితాయై నమః (07)
ఓం రాగస్వరూపపాశాఢ్యాయై నమః (08)
ఓం క్రోధాకారాంకుశోజ్జ్వలాయై నమః (09)
ఓం మనోరూపేక్షుకోదండాయై నమః (10)
ఓం పంచతన్మాత్రసాయకాయై నమః (11)
ఓం మరాళీమందగమనాయై నమః (47)
ఓం మహాలావణ్యశేవధయే నమః (48)
ఓం సర్వాభరణభూషితాయై నమః (51)
ఓం శివకామేశ్వరాంకస్థాయై నమః (52)
ఓం సుమేరుమధ్యశృంగస్థాయై నమః (55)
ఓం శ్రీమన్నగరనాయికాయై నమః (56)
ఓం చింతామణిగృహాంతస్థాయై నమః (57)

శుక్ల విదియ, బహుళ చతుర్దశి తిధులలో 'భగమాలినీ' నిత్యా దేవత పారాయణ నామాలు

ఈ దేవత ఎరుపు వర్ణ దుస్తులు ధరించి, చిరునగు మోముతో ఉన్న సౌందర్యవతి. కుడికాలు మడిచి, ఎడమ కాలు కిందకిఉంచి పద్మంపై ఆసీనురాలై మూడు కన్నులు, ఆరు చేతులు కల్గి ఉండును. అంకుశము, పద్మము, పాశము, చెరకుగడ విల్లు, రాత్రి వికసించే లిల్లీ పుష్పము, పుష్పబాణాలు చేతులలో ధరించి ఉండును.

శతృజయానికి కావాల్సిన శక్తి పొందుటకు, పదిమందిలో ఆకర్షణ శక్తికి, గర్భవతుల పిండసంరక్షణకు తగిన తోడ్పాటుకై, దంపతులు సంతాన భాగ్యముల కొరకు ప్రతి నెలలో వచ్చే శుక్ల విదియ, బహుళ చతుర్దశి తిధులలో సాయంత్ర సమయా లలో శ్రీ లలితాదేవిలో భగమాలినీ దేవతను భావిస్తూ, ఈ క్రింది నామాలతో ఆరాధించాలి.

ఓం పంచబ్రహ్మాసనస్థితాయై నమః (58)
ఓం మహాపద్మాటవీసంస్థాయై నమః (59)
ఓం కదంబవాసిన్యై నమః (60)
ఓం సుధాసాగరమధ్యస్థాయై నమః (61)
ఓం కుళామృతైకరసికాయై నమః (90)
ఓం కులసంకేతపాలిన్యై నమః (91)
ఓం సమయాచారతత్పరాయై నమః (98)
ఓం మూలాధారైకనిలయాయై నమః (99)
ఓం బ్రహ్మగ్రంథివిభేదిన్యై నమః (100)
ఓం మణిపూరాంతరుదితాయై నమః (101)
ఓం విష్ణుగ్రంథివిభేదిన్యై నమః (102)
ఓం ఆజ్ఞాచక్రాంతరాళస్థాయై నమః (103)
ఓం రుద్రగ్రంథివిభేదిన్యై నమః (104)
ఓం సహస్రారాంబుజారూఢాయై నమః (105)
ఓం సుధాసారాభివర్షిణ్యై నమః (106)
ఓం తటిల్లతాసమరుచ్యై నమః (107)

శుక్ల తదియ, బహుళ త్రయోదశి తిధులలో 'నిత్యక్లిన్నా' నిత్యా దేవత పారాయణ నామాలు

ఈ దేవత ఎరుపు వర్ణ మేనిఛాయ కల్గి, ఎర్రచందన లేపనము శరీరమునకు పూసుకుని, మూడు కన్నులు నాల్గు చేతులతో ఎరుపుదుస్తులను ధరించి నుదుటిపైన అర్ధచంద్రాకార చంద్రబింబమును కల్గి ఉండును. ఓ చేతిలో పాయసపాత్ర కల్గి, పాశము, అంకుశాలతో పాటు అభయహస్తంతో ఉండును.

కుటుంబ సభ్యులలో ఒక్కొక్కరి మధ్య ప్రేమాను రాగాలు పరిఢవిల్లి, ఆత్మీయత అనురాగాలతో పాటు కుటుంబంలో కలహాలు లేకుండా ఉండుటకై ప్రతినెలలో వచ్చే శుక్ల తదియ, బహుళ త్రయోదశి తిధులలో వచ్చే సాయంత్ర సమయాలలో శ్రీలలితా పరమేశ్వరిలో నిత్యక్లిన్నా దేవతను భావిస్తూ, భక్తి విశ్వాసాలు కల్గి ఈ క్రింది నామాలతో ఆ దేవిని ఆరాధించాలి.

ఓం షట్చక్రోపరిసంస్థితాయై నమః (108)
ఓం బిసతంతుతనీయస్యై నమః (111)
ఓం భవారణ్యకుఠారికాయై నమః (114)
ఓం భక్తసౌభాగ్యదాయిన్యై నమః (117)
ఓం శరచ్చంద్రనిభాననాయై నమః (129)
ఓం సమానాధికవర్జితాయై నమః (198)
ఓం సర్వమంత్రస్వరూపిణ్యై నమః (204)
ఓం మహాపాతకనాశిన్యై నమః (214)
ఓం మహాయోగీశ్వరేశ్వర్యై నమః (225)
ఓం మహాయాగక్రమారాధ్యాయై నమః (230)
ఓం మహాభైరవపూజితాయై నమః (231)
ఓం మహాకామేశమహిష్యై నమః (233)
ఓం మహాత్రిపురసుందర్యై నమః (234)
ఓం చతుష్షష్ట్యుపచారాఢ్యాయై నమః (235)
ఓం చతుష్షష్టికళామయ్యై నమః (236)
ఓం చంద్రమండలమధ్యగాయై నమః (240)

కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

కాలచక్రం©

జ్యోతిష రెమిడీస్ కేలండర్



పంచాంగకర్త: శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

MOHAN PUBLICATIONS

www.granthanidhi blogspot in.

వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్ కై వీక్షించండి..

www.mohanpublications.com

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైదరాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ హేమలంబ నామ సంవత్సర వైశాఖమాస శుక్ల షష్ఠి సోమవారం నుంచి జ్యేష్ఠమాస శుక్ల షష్ఠి బుధవారం వరకు

2017 MAY మే

ఈ మే నెలలో కూడా ధనస్సురాశి నుంచి వక్రశని వక్ర గురువుపై తీవ్ర వీక్షణలు, కుజ శనుల పరస్పర వీక్షణలున్నవి. పరిహార వివరాలకై www.gargeyam.com చూడండి.

SUN ఆది దుర్ము: సా4.43-5.34 రా.కా: సా4.30-6.00	**పండుగలు** 1. కార్మికదినోత్సవం 4. వాస్తుకర్తరి ప్రారంభం 5. శ్రీవాసవీజయంతి, శ్రీవీరబ్రహ్మేంద్రజయంతి	**7** శు.ద్వాదశి రా9.42 ఉత్తర ఉ7.45 వ.సా4.51-6.34	**14** బ.తదియ ఉ10.17 మూల రా2.08 వ.ఉ8.10-9.58 వ.రా12.21-2.08	**21** బ.దశమి సా4.41 పూర్వాభాద్రమ11.12 వ.రా8.23-9.55	**28** శు.తదియ మ2.04 ఆర్ద్ర మ3.31 వ.రా2.28-3.56
MON సోమ దుర్ము: మ12.29-1.20 మ3.01-3.51 రా.కా: ఉ7.30-9.00	**1** శు.షష్ఠి రా10.31 ఆర్ద్ర ఉ6.37 పునర్వసు తె5.16 వ.సా5.57-7.27	**8** శు.త్రయోదశిరా11.16 హస్త ఉ9.44 వ.సా6.30-8.15	**15** బ.చవితి మ12.38 పూర్వాషాఢ తె4.57 వ.మ12.52-2.39	**22** బ.ఏకాదశి మ2.43 ఉత్తరాభాద్ర ఉ10.10 శేషవర్జ్యఉ7.06వరకు వ.రా9.17-10.46	**29** శు.చవితి మ11.07 పునర్వసు మ1.25 వ.రా8.56-10.26
TUE మంగళ దుర్ము: ఉ8.17-9.07 రా10.56-11.41 రా.కా: మ3.00-4.30	**2** శు.సప్తమి రా8.51 పుష్యమి తె4.33 వ.మ1.02-2.35	**9** శు.చతుర్దశి రా1.07 చిత్ర మ12.02 వ.సా6.13-8.00	**16** బ.పంచమి మ2.46 ఉత్తరాషాఢ పూర్తిగా వ.మ1.46-3.32	**23** బ.ద్వాదశి మ12.03 రేవతి ఉ8.24 వ.రా2.26-3.53	**30** శు.పంచమి ఉ8.47 పుష్యమి మ11.57 వ.రా12.22-1.55
WED బుధ దుర్ము:మ11.39-12.29 రా.కా: మ12.00-1.30	**3** శు.అష్టమి రా7.51 ఆశ్లేష తె4.29 వ.సా5.19-6.54	**10**○ వైశాఖపూర్ణిమరా3.12 స్వాతి మ2.35 వ.రా8.49-10.36	**17** బ.షష్ఠి సా4.31 ఉత్తరాషాఢ ఉ7.26 వ.మ11.46-1.30	**24** బ.త్రయోదశి ఉ8.47 బ.చతుర్దశి తె5.07 అశ్వనిఉ6.02భరణిరా3.14 వ.మ2.31-3.56	**31** శు.షష్ఠి ఉ7.10 ఆశ్లేష మ11.14 వ.రా11.14-12.51
THU గురు దుర్ము:ఉ9.57-10.48 మ3.01-3.52 రా.కా:మ1.30-3.00	**4** శు.నవమి రా7.29 మఘ తె5.02 వ.సా4.46-6.24	**11** బ.పాడ్యమి తె5.28 విశాఖ సా5.19 వ.రా9.48-11.36	**18** బ.సప్తమి సా5.42 శ్రవణం ఉ9.26 వ.మ1.40-3.21	**●25** వైశాఖఅమావాస్యరా1.14 కృత్తిక రా12.11 వ.మ1.42-3.06	5. తిరుచానూర్ శ్రీపద్మావతీ కళ్యాణోత్సవం 6. మోహినీఏకాదశి అన్నవరసత్యదేవకల్యాణం 7. పరశురామద్వాదశి 9. శ్రీ నృసింహజయంతి 10.మహావైశాఖి,బుద్ధపూర్ణిమ, శ్రీఅన్నమయ్యజయంతి మదర్స్‌డే, కూర్మజయంతి
FRI శుక్ర దుర్ము:ఉ8.16-9.07 మ12.29-1.20 రా.కా:ఉ10.30-12.00	**5** శు.దశమి రా7.44 పూర్వఫల్గుణిపూర్తిగా వ.మ1.25-3.05	**12** బ.విదియ పూర్తిగా అనూరాధ రా8.13 వ.రా2.31-4.19	**19** బ.అష్టమి సా6.11 ధనిష్ఠ ఉ10.48 వ.సా6.11-7.49	**26** జ్యేష్ఠ శు.పాడ్యమిరా9.18 రోహిణిరా9.05 వ.మ2.07-3.30 వ.రా1.59-3.24	11.నిజకర్తరి ప్రారంభం 14.సంకష్టహరచతుర్థి వృషభసంక్రాంతి 21.శ్రీ హనుమజ్జయంతి 22.అపరైకాదశి 24.మాసశివరాత్రి
SAT శని దుర్ము:ఉ5.43-7.25 రా.కా:ఉ9.00-10.30	**6** శు.ఏకాదశి రా8.30 పూర్వఫల్గుణి ఉ6.09 వ.మ1.50-3.32	**13** బ.విదియ ఉ7.51 జ్యేష్ఠ రా11.11 వర్జ్యం లేదు	**20** బ.నవమి సా5.51 శతభిషం మ11.24 వ.సా5.45-7.20	**27** శు.విదియ సా5.31 మృగశిర సా6.08 వ.రా1.37-3.02	25.శనిజయంతి 27.జ్యేష్ఠమాసచంద్రోదయం 28.వాస్తుకర్తరిత్యాగం రంజాన్‌నెల ప్రారంభం 29.ఉమాచతుర్థి 30.ఆరణ్యకగౌరీవ్రతం

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

మే శుభసమయములు

శ్రీ హేమలంబ వైశాఖమాసము

01	సోమ శు.షష్ఠి పునర్వసు	ఉ8.35-మ12.28
04	గురు శు.నవమి మఘ	ఉ8.23-9.56
04	గురు శు.నవమి మఘ	ఉ10.50-12.47
04	గురు శు.దశమి మఘ	రా7.30-9.22
06	శని శు.ఏకాదశి ఉత్తర	ఉ8.15-12.39
06	శని శు.ఏకాదశి ఉత్తర	రా7.00-8.30
07	ఆది శు.ద్వాదశి హస్త	ఉ8.11-12.35
07	ఆది శు.ద్వాదశి హస్త	సా6.56-9.10
08	సోమ శు.త్రయోదశి హస్త	ఉ8.07-9.44
08	సోమ శు.త్రయోదశి చిత్ర	ఉ9.45 -12.28
08	సోమ శు.త్రయోదశి చిత్ర	రా8.16-9.06
10	బుధ పూర్ణిమ స్వాతి	ఉ7.59-11.37
11	గురు బ.పాడ్యమి అనూరాధ	సా6.40-8.54
12	శుక్ర బ.విదియ అనూరాధ	ఉ9.06-12.15
12	శుక్ర బ.విదియ అనూరాధ	సా6.36-8.13
14	ఆది బ.తదియ మూల	ఉ7.43-8.09
14	ఆది బ.చవితి మూల	ఉ10.18-12.07
14	ఆది బ.చవితి మూల	సా6.28-8.42
17	బుధ బ.షష్ఠి శ్రవణం	ఉ9.43-11.37
17	బుధ బ.సప్తమి శ్రవణం	సా6.16-8.30
18	గురు బ.సప్తమి ధనిష్ఠ	ఉ10.48-11.51
18	గురు బ.అష్టమి ధనిష్ఠ	సా6.12-8.26
19	శుక్ర బ.అష్టమి ధనిష్ఠ	ఉ7.23 -8.12
19	శుక్ర బ.అష్టమి ధనిష్ఠ	ఉ9.05-9.35
19	శుక్ర బ.నవమి శతభిషం	రా7.50-8.22
20	శని బ.నవమి శతభిషం	ఉ7.22-9.31
21	ఆది బ.ఏకాదశి ఉత్తరాభాద్ర	సా6.00-8.14
22	సోమ బ.ఏకాదశి ఉత్తరాభాద్ర	ఉ7.11-10.10
22	సోమ బ.ఏకాదశి రేవతి	ఉ10.11-11.35

శ్రీ హేమలంబ జ్యేష్ఠమాసము

26	శుక్ర శు.పాడ్యమి రోహిణి	ఉ6.55-8.11
26	శుక్ర శు.పాడ్యమి రోహిణి	ఉ9.07-11.19
26	శుక్ర శు.పాడ్యమి రోహిణి	సా5.40-7.54
27	శని శు.విదియ మృగశిర	ఉ9.03-11.15
28	ఆది శు.చవితి పునర్వసు	మ3.32-4.47
28	ఆది శు.చవితి పునర్వసు	రా9.55-11.47
29	సోమ శు.చవితి పునర్వసు	ఉ8.55-11.07
29	సోమ శు.పంచమి పుష్యమి	మ3.58-5.28
29	సోమ శు.పంచమి పుష్యమి	రా10.27-11.43
31	బుధ శు.సప్తమి మఘ	మ3.11-5.20

Engagements

వివాహ పొంతనలలో పాయింట్ల పట్టిక అశాస్త్రీయం

వధూవరుల జన్మనక్షత్రాలచే వధూవర గుణమేళన పట్టిక ద్వారా వివాహ నిర్ణయాలను చేస్తుంటారు. 18 లేక అంతకంటే అధికంగా, గుణమేళన పట్టికలో పాయింట్లు వస్తే ఇరువురికీ వివాహం అనుకూలమని, 18 కంటే తక్కువ ఉంటే వివాహం చేయకూడదనేది... వధూవర గుణమేళన పట్టిక భావం. అనుభవంలో పరిశీలించగా.... 18 పాయింట్ల కంటే ఎక్కువ వచ్చి వివాహమైన వారిలో అధికులు మనస్పర్ధలు, అభిప్రాయబేధాలు, దాంపత్యభంగములు ఏర్పడి, విడాకులు తీసుకోవటము, ద్వితీయవివాహాలు చేసుకోవటము జరిగింది. 18 కంటే తక్కువ వచ్చి షష్ఠి పూర్తి కార్యములు జరుపుకున్న దంపతులు కూడా ఉన్నారు.

అనుభవంలో వేలాది దంపతుల స్థితిగతులను పరిశీలిస్తే వధూవర గుణమేళన పట్టిక పూర్తి అశాస్త్రీయమని ఋజువైనది. కనుక తల్లిదండ్రులు తమ సంతానానికి వివాహం చేసే సమయంలో వధూవర గుణమేళన పట్టికను చూడవద్దు. యువతీ యువకుల జాతకాలలో సంతాన, కళత్ర, ఆయుస్థాన అధిపతులు మిత్రశత్రుత్వాలు పరిశీలించి, ఇతర దోషాలు లేకుండా చూసుకుని వివాహ నిర్ణయాలను చేసుకోవాలి. వధూవరులిరువురికీ తారాబలం ఎలా ఉందో గమనించాల్సిన అవసరం ఉంది. సహజంగా తారాబలంలో క్షేమతారను శుభకరంగా గుర్తిస్తాం. కానీ.... అమ్మాయికి అబ్బాయికి తారాబలాలు చూస్తుంటే... ఒక వైపు నుంచి క్షేమతారాబలం ఉండి.... మరోవైపు నుంచి ప్రమాదకర నైధనతారాబలం ఉంటుంది. మరి ఇట్టి స్థితిలో క్షేమతార ఉందని స్వీకరించాలా? నైధనతారాబలం ఉందని విసర్జించాలా?

ఇలాంటి అనుమానాలు చాలామందికి వస్తుంటాయి. అనుభవంలో పరిశీలిస్తే... క్షేమతార, నైధనతారలతో చేసిన వివాహాలు.... కొంతకాలానికి అనుకోని కారణాలచే సమస్యలు రావటము, అభిప్రాయబేధాలు వచ్చి విడాకులు తీసుకొనటము జరిగింది. కనుక వివాహ పొంతనకు క్షేమతారాబలాన్ని విసర్జించండి. కేవలం ముహూర్తాలకు మాత్రం క్షేమతారను స్వీకరించండి.

నూటికి 75శాతం వరకు క్షేమతార, నైధనతారలతో ఉన్న జంటలు సమస్యల వలయాల లోనే ఉంటూ... జీవితాలు సాగిస్తున్నారు. 25 శాతం జంటలు కొంత ఆశాజనకమైన పరిస్థితితో ఉంటున్నారు. కనుక 27 నక్షత్రాలలో జన్మించిన వారు వివాహ నిర్ణయాలలో ఏయే నక్షత్రాలలో జన్మించిన వారిని వివాహం చేసుకొనాలని తెల్పే పూర్తి పట్టికలను ఈ క్యాలెండర్‌లోని వెనుక పేజీలలో ఇవ్వటం జరిగింది. పొంతనలలో 27 నక్షత్రాలకు క్షేమతారలు, నైధనతారలు, అష్టమచంద్రదోషాన్నిచ్చే తారలను విసర్జించి పూర్తిగా అనుకూల నక్షత్రాల వివరాలను ఇవ్వటం జరిగింది. కనుక పాఠకులు అవసరమైన నక్షత్రాన్ని ఎంచుకున్నప్పటికీ, ఆ నక్షత్రంతో... ఇరువురి జాతకపొంతన సరిచూసుకోవటం మంచిది.

సింహరాశి

శ్రీ దుర్ముఖి : ఆదాయం:11, వ్యయం:5, రాజ్యపూజ్యం:6, అవమానం:3

శ్రీ హేమలంబ : ఆదాయం:2, వ్యయం:14, రాజ్యపూజ్యం:2, అవమానం:2

జనవరి : నూతన ఒప్పందాలు ఆలస్యంగా ఫలించును. సంతానంచే అమితోత్సాహం. వాగ్దానాలను తగ్గిస్తారు. స్వవృత్తుల వారికి ఆశాజనకం. మేధాశక్తితో అన్వేషణను అధికం చేస్తారు. ముఖ్య విషయాలలో హామీలు తీసుకుంటారు. ప్రశంసలు అధికం. రాజకీయ వర్గీయులకు అనుకూలములు. నమ్మినవారిలో శత్రువులున్నారని గ్రహించాలి. సంతాన ఆలోచనలచే కార్యసిద్ధి. అవివాహితులకు వివాహయోగం. 4 మధ్యాహ్నం 11.15 నుంచి 6 మధ్యాహ్నం 3.45 వరకు వ్యతిరేకరోజులని గ్రహించాలి.

ఫిబ్రవరి : శత్రువర్గీయులను అంచనా వేయగలరు. 2వ పక్షంలో వ్యూహాత్మక పావులు కదుపుదురు. స్నేహసంబంధాలు పెరుగును. నూతన అగ్రిమెంట్లు ఫలించును. సంతానంచే లబ్ధి కలదు. హాస్యంచే గౌరవం తగ్గునని భావించండి. శక్తికి మించిన కార్యాలు వద్దు. మృదువాక్కులతో మాసం చివరలో ఆకట్టుకుంటారు. గతనెల 31 సాయంత్రం 4.50 నుంచి ఫిబ్రవరి 2 రాత్రి 9.12 వరకు తిరిగి 27 రాత్రి 12.10 నుంచి మార్చి 1 అర్ధరాత్రి 3.16 వరకు అనుకూలం కాదు.

మార్చి : వ్యక్తిగత కక్షలను తగ్గిస్తారు. హడావుడి నిర్ణయాలతో ధననష్టం. వివాద విషయాలలో జోక్యం చేసుకుందురు. అవివాహితులకు శుభయోగం. నేత్ర దంత రుగ్మతలు ఏర్పడు సూచన. మాసాం మధ్యలో ఆధిపత్య పోరు తగ్గును. జీవన సరళిలో విజయముండును. ధైర్య సాహసాలు తగ్గిననూ నష్టాలు రావు. మాసాంతంలో సంజాయిషీలు,విమర్శలు అధిక మగును. 27 ఉదయం 9.37 నుంచి 29 మధ్యాహ్నం 11.39 వరకు ప్రతికూలం.

ఏప్రిల్ : ఆశాజనక పరిస్థితులున్ననూ ముఖ్య వ్యవహారాలను వాయిదా వేసుకుందురు. మానసిక దౌర్బల్యాన్ని తగ్గిస్తారు. ఆచితూచి సంభాషించి ఎదుటివారిని ఆకట్టుకుంటారు. ధైర్యం పెరిగిననూ, సమయస్ఫూర్తి లోపించును. కార్యదీక్షా భాధ్యత పెంచుదురు. విలాసాలు, వాహనమరమ్మత్తులకు ఆర్థిక వనరులు కరువగును. దూరప్రయాణాలుండును. ఏప్రిల్ 23 రాత్రి 7.53 నుంచి 25 రాత్రి 9.55 వరకు అనుకూల సమయం కాదు.

మే : కుటుంబకలహం ఉండదు. మాసాంతంలో మనోక్లేశము. వృత్తి ఉద్యోగాదులు తృప్తిగా ఉండును. నిరుద్యోగులకు శుభవార్తలు. ఋణవత్తిడి తగ్గును. ముఖ్య వ్యవహారాలలో శీఘ్రనిర్ణయాలు తీసుకోలేరు. ప్రతిభకు గుర్తింపు ఉన్ననూ మనశ్శాంతి కరువగును. అభివృద్ధి అంశాలపై దృష్టి ఉంచాలి. తోబుట్టువులతో సామరస్య సంభాషణలు. మే 20 రా.తె 5.15 నుంచి 23 ఉదయం 8.24 వరకు వ్యతిరేక సమయమని గ్రహించాలి.

జూన్ : వ్యూహాత్మక శక్తులను పెంచుకుంటారు. ఆర్థికంగా బలం పెరుగును. మనశ్శాంతి లాభించును. ఇష్టకార్యసిద్ధి. సుఖసంతోషాదులు. శుభకార్యాచరణకు సిద్ధం. సోమరితనం తగ్గించాలి. వ్యాపారవర్గీయులకు అనవసర కాలయాపన. కళత్ర సలహాలను పెడచెవిన పెడతారు. దీర్ఘాలోచనలు అధికము. విమర్శల జోలికి వెళ్లకండి. జూన్ 17 మధ్యాహ్నం 12.41 నుంచి 19 సాయంత్రం 5.27 వరకు ప్రతికూల సమయం.

జూలై : ఈర్ష్యాద్వేషాలు తగ్గును. సాహసంతో ప్రతిపని చేయుదురు. పాతమిత్రత్వంచే నిర్ణయాలలో మార్పులు కల్గును. కుటుంబ అంశాలలో రాజీపోకడలు నెరవేరును. ఆరోగ్య విషయంలో జాగ్రత్త తప్పదు. అసత్య ఆరోపణలు అధికము. స్థిరాలోచనలకై దృష్టి ఉంచండి. నిద్రాసౌఖ్యంచే 2వపక్షంలో ఉల్లాసంగా ఉంటారు. ప్రాధాన్యత వ్యక్తులను గౌరవించలేరు. క్షణికావేశంతో ధనవ్యయం. జూలై 14 సాయంత్రం 6.30 నుంచి 16 రాత్రి 12.20 వరకు ప్రతి విషయంలోను జాగ్రత్తలు అవసరం.

ఆగస్టు : వివాదాస్పద అంశాలు సమసిపోవును. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండాలి. స్థిరాదాయం తగ్గును. వృధా ప్రయాణాలు. స్త్రీ మూలక సమస్యలు, మానసిక శారీరక చిక్కులు తగ్గును. మనోవాంఛలు నెరవేరును. సంతాన విజయాలతో సౌఖ్యం. రోగబాధలు ఉపశమనం. 2వ పక్షంలో పరనిందారోపణలచే సమస్యలున్నవి. విధాన పాలనా నిర్ణయాలు సజావుగా సాగును. స్థానచలన అవకాశాలు లేవు. ఆగస్టు 10 రాత్రి 12.06 నుంచి 12 రా.తె 5.50 వరకు ప్రతికూల సమయమని గ్రహించాలి.

సెప్టెంబరు : స్పెక్యులేషన్ స్వల్పంగా లబ్ధి. కీలక నిర్ణయాలలో జాగ్రత్తలు తీసుకుందురు. వ్యవహారశైలిలో మార్పులు చేయుదురు. స్వయంవృత్తుల వారికి లబ్ధి చేకూరును. సమయస్ఫూర్తి సంయమనం అవసరం. ఆశలు నిరాశలు కావు. హామీలు ఇవ్వవద్దు. ఋణవిషయంలో అప్రమత్తత అవసరము. స్థిరాస్తి అంశాలలో జాప్యం. కుటుంబసఖ్యత తగ్గును. సెప్టెంబరు 7 ఉదయం 6.57 నుంచి 9 మధ్యాహ్నం 11.43 వరకు అనుకూల సమయం కాదు.

అక్టోబరు : వినోదకాలక్షేపాలున్ననూ ధర్మకార్యాలలో పాల్గొందురు. ఋణసేకరణ అనుకూలించును. స్థిరాస్తి నిర్ణయాలలో వాయిదా. గౌరవ,ప్రతిష్ఠలు పెరుగును. నిర్ణయాలను నిర్భయంగా చెప్పగలరు. శత్రువర్గ ప్రభావం తగ్గును. శారీరక అలసట పెరుగును. రాజీ ప్రయత్నాలను విరమిస్తారు. కుటుంబ పరిస్థితులు చక్కబడును. అక్టోబరు 4 మధ్యాహ్నం 3.43 నుంచి 6 రాత్రి 7.31 వరకు సమయం వ్యతిరేకమని గ్రహించాలి.

నవంబరు : ఉద్యోగవ్యాపారాదులలో నూతన నిర్ణయాలు. శత్రువుల పోకడలను గమనిస్తూ సరియైన నిర్ణయాలు తీసుకోండి. భయాందోళనలు విడనాడండి. 2,3వారాలలో ఆశాభావంతోనే గడపండి. సోదరవ్యతిరేకం తగ్గును. ప్రతిబంధక వ్యవహారాలపై చర్చలు వద్దు. మనోసంకటం సడలును. ముంజేతి సమస్య తీరును. దైవకార్యాలపై శ్రద్ధ అధికము. గతనెల 31 రాత్రి 1.40 నుంచి 2 రా.తె5.29 వరకు అనుకూల సమయం కాదు.

డిశంబరు: శరీర అలసత్వం తగదు. రహస్యచర్చలకు దూరం కావాలి. శీఘ్రనిర్ణయాలు తగ్గును. మార్పులకై అన్వేషణ. సాహసప్రయత్నాలు వద్దు. మిత్రబేధాలుండును గాన జాగ్రత్త. అవివాహితులకు శుభవార్తలు. భాగస్వామ్య నిర్ణయాలలో మార్పులు. సమయస్ఫూర్తితో ఉన్ననూ విమర్శలు కలవు. గతమాసం కంటే అధికలాభం. తోబుట్టువులతో సహకరించండి. దూరప్రయాణాలచే శారీరక అలసట. 3వవారంలో వైద్యసేవలను జాప్యం చేయవద్దు. డిశంబరు 25 సాయంత్రం 6.48 నుంచి 27 రాత్రి 1.37 వరకు సమయం వ్యతిరేకము.

శుక్ల చవితి, బహుళ ద్వాదశి తిథులలో 'భేరుండా' నిత్యా దేవత పారాయణ నామాలు

ఈ దేవత మూడు కనులు, ఎనిమిది చేతులతో పోతపోసిన బంగారు విగ్రహం వలె ప్రకాశవంతంగా ఉండి, చిరుమంద హాసంతో ఉండును. పాశ అంకుశాలు, కవచము, గద, ధనస్సు, బాణాలు, కత్తి, వజ్రాయుధములను ధరించి ఉండును.

భక్తి విశ్వాసాలతో ఈదేవత ఆరాధనచే విషప్రాణులు, విషజంతువుల కాటు నుంచి, మూలికా విషం నుంచి మరియు కృత్రిమ ఆయుధాల ద్వారా కల్గే ప్రమాదముల నుంచి రక్షణ కల్గుతుంది (మనము చేయవలసినవి ఆచరిస్తూ, భారాన్ని దేవతపై ఉంచాలి). ప్రతినెలలో వచ్చే శుక్ల చవితి, బహుళ ద్వాదశి తిథుల సాయంత్ర సమయాలలో శ్రీ లలితాపరమేశ్వరిలో భేరుండా దేవతను భావిస్తూ, ఈ క్రింది నామాలతో ఆరాధించేది.

ఓం చారుచంద్రకళాధరాయై నమః (243)
ఓం చక్రరాజనికేతనాయై నమః (245)
ఓం పద్మరాగసమప్రభాయై నమః (248)
ఓం పంచప్రేతాసనాసీనాయై నమః (249)
ఓం పంచబ్రహ్మస్వరూపిణ్యై నమః (250)
ఓం విజ్ఞానఘనరూపిణ్యై నమః (253)
ఓం ధ్యానధ్యాతృధ్యేయరూపాయై నమః (254)
ఓం ధర్మాధర్మవివర్జితాయై నమః (255)
ఓం సర్వావస్థావివర్జితాయై నమః (263)
ఓం పంచకృత్యపరాయణాయై నమః (274)
ఓం భానుమండలమధ్యస్థాయై నమః (275)
ఓం పద్మనాభసహోదర్యై నమః (280)
ఓం సహస్రశీర్షవదనాయై నమః (282)
ఓం ఆబ్రహ్మకీటజనన్యై నమః (285)
ఓం వర్ణాశ్రమవిధాయిన్యై నమః (286)
ఓం నిజాజ్ఞారూపనిగమాయై నమః (287)

శుక్ల పంచమి, బహుళ ఏకాదశి తిథులలో 'వహ్నివాసినీ' నిత్యా దేవత పారాయణ నామాలు

ఈ దేవత బంగారువర్ణ మేనిఛాయ కల్గి పసుపురంగు పట్టు పీతాంబరాలను ధరించిన యవ్వనవతి. మూడు కన్నులు, ఎనిమిది చేతులు కల్గి చిరుమందహాసంతో ఉండును.

ఈ దేవత చేతిలో పద్మము, శంఖము, చెరకుగడ, విల్లు, పూర్ణకలశము, తెల్ల లిల్లీపుష్పము, బంగారుకొమ్ము, పుష్పబాణాలు, దబ్బ పండును కల్గి ఉండును.

ఈ దేవతను ప్రార్థించినచో బాధోపశమనంకల్గి, ప్రాపంచికవిజయాల వైపు అడుగిడే విధంగా శక్తిని అందించును. ప్రతినెలలో వచ్చే శుక్ల పంచమి, బహుళ ఏకాదశి తిథుల సాయంత్ర సమయాలలో ఈ దేవతను ఆరాధించాలి. తిథి విషయంలో పూర్వగణిత పంచాంగాన్ని చూడకుండా దృగ్గణిత పంచాంగ తిథుల ప్రకారంగా పారాయణం చేసేది.

ఓం పుణ్యాపుణ్యఫలప్రదాయై నమః (288)
ఓం హరిబ్రహ్మేంద్రసేవితాయై నమః (297)
ఓం నామరూపవివర్జితాయై నమః (300)
ఓం హేయోపాదేయవర్జితాయై నమః (304)
ఓం రణత్కింకిణిమేఖలాయై నమః (312)
ఓం కదంబకుసుమప్రియాయై నమః (323)
ఓం కరుణారససాగరాయై నమః (326)
ఓం వారుణీమదవిహ్వలాయై నమః (333)
ఓం వింధ్యాచలనివాసిన్యై నమః (336)
ఓం క్షేత్రక్షేత్రజ్ఞపాలిన్యై నమః (343)
ఓం క్షయవృద్ధివినిర్ముక్తాయై నమః (344)
ఓం క్షేత్రపాలసమర్చితాయై నమః (345)
ఓం వందారుజనవత్సలాయై నమః (349)
ఓం వహ్నిమణ్డలవాసిన్యై నమః (352)
ఓం భక్తిమత్కల్పలతికాయై నమః (353)
ఓం పశుపాశవిమోచన్యై నమః (354)

శుక్ల షష్ఠి, బహుళ దశమి తిథులలో 'మహావజ్రేశ్వరీ' నిత్యా దేవత పారాయణ నామాలు

మహావజ్రేశ్వరీ దేవత ఎరుపు వర్ణంతో ఉండి, ఎరుపు రంగు దుస్తులను ధరించి, రక్త సముద్రంలో పయనించే స్వర్ణపడవలోని సింహాసనంపై స్థిరాసనంతో ఉండును. కెంపులు పొదిగిన కిరీటమును, రత్నాలు పొదిగిన నగలను ధరించి 3 కన్నులతో, 4 చేతులు కల్గి ఉండును. పాశము, అంకుశము, చెరకువిల్లు, దానిమ్మపండు ఒక్కో చేతిలో ఉండును.

ఈ దేవతను శుక్ల షష్ఠి, బహుళ దశమి తిథులలో సాయంత్ర సమయంలో ప్రార్థించి, పారాయణం చేసేది. ఈమె చూపే దయ, దాక్షిణ్యాలు చాలా చల్లగా ఉంటాయి. ఎంతో తెలివి ఉండి అయోమయంలో ఉండేవారికి భూత, పిశాచ, భయాందోళనలతో ఈ తల్లి నుంచి ఉపశమనం కల్గును. ఖచ్చిత తిథులను అందించే దృగ్గణిత పంచాంగ సమయాల ప్రకారం పారాయణం చేయండి.

ఓం సంహృతాశేషపాషండాయై నమః (355)
ఓం సదాచారప్రవర్తికాయై నమః (356)
ఓం చిదేకరసరూపిణ్యై నమః (364)
ఓం భక్తమానసహంసికాయై నమః (372)
ఓం కామేశ్వరప్రాణనాడ్యై నమః (373)
ఓం శృంగారరససంపూర్ణాయై నమః (376)
ఓం ఓడ్యాణపీఠనిలయాయై నమః (379)
ఓం బిందుమండలవాసిన్యై నమః (380)
ఓం రహోయాగక్రమారాధ్యాయై నమః (381)
ఓం రహస్తర్పణతర్పితాయై నమః (382)
ఓం షడంగదేవతాయుక్తాయై నమః (386)
ఓం షాడ్గుణ్యపరిపూరితాయై నమః (387)
ఓం నిర్వాణసుఖదాయిన్యై నమః (390)
ఓం నిత్యాషోడశికారూపాయై నమః (391)
ఓం శ్రీకంఠార్ధశరీరిణ్యై నమః (392)
ఓం వ్యక్తావ్యక్తస్వరూపిణ్యై నమః (399)

కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

mohan PUBLICATIONS

www.granthanidhi blogspot in.

వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్‌కై వీక్షించండి..

www.mohanpublications.com

కాలచక్రం©

జ్యోతిష రెమిడీస్ కేలండర్



పంచాంగకర్త:

శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైద్రాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ హేమలంబ నామ సంవత్సర జ్యేష్ఠమాస శుక్ల సప్తమి గురువారం నుంచి ఆషాఢమాస శుక్ల సప్తమి శుక్రవారం వరకు

2017 JUNE జూన్

జూన్ 21 వరకు వక్రశనిచే రవి, కుజులకు వీక్షణలతో పాటు జూన్ 21 శని వృశ్చికరాశి లోనికి ప్రవేశం జరుగును. రాశులపై దీని ప్రభావం కొరకై www.gargeyam.com వీక్షించండి.

పండుగలు

2. త్రిలోచనాష్టమి, ధూమవతీజయంతి
4. దశపాపహరదశమి
5. నిర్జలేకాదశి శ్రీశంకర కైలాసగమనం
6. చంపకద్వాదశి
9. ఏరువాకపున్నమి, భౌచ్యమన్వాది మహాజ్యేష్ఠి పూరీ జగన్నాధుని పున్నమిస్నానం
13. సంకష్టహరచతుర్థి
15. మిధునసంక్రమణం
17. శీతలాష్టమి
20. యోగిన్యేకాదశి
22. మాసశివరాత్రి
23. వటసావిత్రీవ్రతం
25. ఆషాఢచంద్రోదయం పూరీజగన్నాధ రధయాత్ర
26. షవ్వాల్‌నెల ప్రారంభం రంజాన్‌పండుగ
28. స్కంధపంచమి
29. తెలంగాణా బోనాలారంభం, కుమారషష్ఠి
30. వివస్వతసప్తమి

SUN ఆది దుర్ము: సా4.50-5.42 రా.కా: సా4.30-6.00		**4** శు.దశమి ఉ8.03 హస్త మ3.25 వ.రా12.12-1.58	**11** బ.విదియ రా11.15 మూల ఉ8.05 వ.ఉ6.18-8.05 వ.సా6.47-8.34	**18** బ.నవమి రా3.16 ఉత్తరాభాద్ర సా6.29 వ.శేషంఉ5.51వరకు	**25** శు.విదియ రా1.01 పునర్వసు రా11.26 వ.మ12.42-2.08
MON సోమ దుర్ము: మ12.32-1.23 మ3.07-3.59 రా.కా: ఉ7.30-9.00		**5** శు.ఏకాదశి ఉ9.42 చిత్ర సా5.48 వ.రా12.01-1.48	**12** బ.తదియ రా1.18 పూర్వాషాఢ ఉ10.51 వ.రా7.41-9.27	**19** బ.దశమి రా1.11 రేవతి సా5.27 వ.ఉ5.58-7.30	**26** శు.తదియ రా10.12 పుష్యమి రా9.23 వ.ఉ6.45-8.12
TUE మంగళ దుర్ము: ఉ8.13-9.04 రా11.00-11.44 రా.కా: మ3.00-4.30		**6** శు.ద్వాదశి మ11.42 స్వాతి రా8.28 వ.రా2.44-4.31	**13** బ.చవితి రా3.02 ఉత్తరాషాఢ మ1.22 వ.సా5.44-7.29	**20** బ.ఏకాదశి రా10.28 అశ్వని మ3.44 వ.మ12.01-1.30 వ.రా12.25-1.52	**27** శు.చవితి రా8.00 ఆశ్లేష రా7.58 వ.ఉ9.26-10.56
WED బుధ దుర్ము:మ11.40-12.32 రా.కా: మ12.00-1.30		**7** శు.త్రయోదశిమ1.56 విశాఖ రా11.19 వ.రా3.48-5.36	**14** బ.పంచమి తె4.22 శ్రవణం మ3.33 వ.రా7.50-9.33	**21** బ.ద్వాదశి రా7.14 భరణి మ1.27 వ.రా12.06-1.31	**28** శు.పంచమి సా6.33 మఘ రా7.17 వ.ఉ7.38-9.11 వ.రా3.19-4.56
THU గురు దుర్ము:ఉ9.56-10.47 మ3.06-3.58 రా.కా:మ1.30-3.00	**1** శు.సప్తమి ఉ6.20 మఘ మ11.15 వ.రా7.31-9.10	**8** శు.చతుర్దశి సా4.16 అనూరాధ రా2.15 వర్జ్యం లేదు	**15** బ.షష్ఠి తె5.08 ధనిష్ఠ సా5.15 వ.రా12.47-2.28	**22** బ.త్రయోదశి మ3.38 కృత్తిక ఉ10.45 వ.రా12.48-2.17	**29** శు.షష్ఠి సా5.53 పూర్వఫల్గుణిరా7.24 వ.రా2.51-4.31
FRI శుక్ర దుర్ము:ఉ8.12-9.04 మ12.31-1.23 రా.కా:ఉ10.30-12.00	**2** శు.అష్టమి ఉ6.14 పూర్వఫల్గుణిమ12.01 వ.రా7.39-9.21	○ **9** జ్యేష్ఠ పూర్ణిమ సా6.39 జ్యేష్ఠ తె5.12 వ.ఉ8.32-10.20	**16** బ.సప్తమి తె5.15 శతభిషం సా6.22 వ.రా12.53-2.31	**23** బ.చతుర్దశి మ11.49 రోహిణి ఉ7.49 మృగశిర తె4.49 వ.మ12.43-2.07	**30** శు.సప్తమి సా6.00 ఉత్తర రా8.16 వ.తె5.13 లగాయితు
SAT శని దుర్ము:ఉ5.37-7.21 రా.కా:ఉ9.00-10.30	**3** శు.నవమి ఉ6.51 ఉత్తర మ1.27 వ.రా10.32-12.16	**10** బ.పాడ్యమి రా9.00 మూల పూర్తిగా వ.మ2.10-3.57	**17** బ.అష్టమి తె4.38 పూర్వాభాద్ర సా6.48 వ.తె4.16లగాయితు	● **24** జ్యేష్ఠఅమావాస్య:ఉ8.00 ఆషాఢ శు.పాడ్యమి తె4.21 ఆర్ద్ర రా1.58 వ.మ12.13-1.38	జూన్ 21న శనిగ్రహం వృశ్చికరాశిలో ప్రవేశిస్తాడు. అక్టోబరు 26 వరకు వృశ్చిక రాశిలోనే ఉండి తదుపరి ఋజుగమనంతో ధనస్సురాశి ప్రవేశం.

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

జూన్ శుభసమయములు

శ్రీ హేమలంబ జ్యేష్ఠమాసము

01	గురు శు.అష్టమి మఘ	ఉ8.43-9.55
02	శుక్ర శు.నవమి ఉత్తర	మ3.03-5.12
03	శని శు.దశమి ఉత్తర	ఉ8.35-10.47
15	శుక్ర	బ.దశమి	పునర్వసు	ఉ5.58-8.20	
15	శుక్ర	బ.దశమి	పునర్వసు	ఉ8.25-10.13	
15	శుక్ర	బ.ఏకాదశి	పునర్వసు	సా6.30-9.27	
16	శని	బ.ఏకాదశి	పుష్యమి	ఉ7.37-9.52	

శ్రీ హేమలంబ ఆశ్వీజమాసము

21	గురు	శు.విదియ	హస్త	సా5.43-11.04
22	శుక్ర	శు.తదియ	చిత్ర	మ11.59-12.23
22	శుక్ర	శు.తదియ	చిత్ర	రా7.13-11.00
23	శని	శు.తదియ	స్వాతి	ఉ8.20-9.41
23	శని	శు.చవితి	స్వాతి	మ11.55 -2.04
23	శని	శు.చవితి	స్వాతి	రా7.09-10.56
25	సోమ	శు.పంచమి	అనూరాధ	ఉ7.23 -8.51
25	సోమ	శు.పంచమి	అనూరాధ	మ11.47 -12.21
25	సోమ	శు.షష్ఠి	అనూరాధ	సా5.27-7.01
25	సోమ	శు.షష్ఠి	అనూరాధ	రా8.47 -10.48
27	బుధ	శు.సప్తమి	మూల	సా5.19-6.57
28	గురు	శు.అష్టమి	మూల	ఉ7.11-9.21
29	శుక్ర	శు.నవమి	ఉత్తరాషాఢ	సా5.11-8.31
30	శని	శు.దశమి	ఉత్తరాషాఢ	ఉ7.36-9.13
30	శని	శు.దశమి	శ్రవణం	సా6.17-10.28

Engagements

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

ఆశ్లేష నక్షత్రంలో సర్ప శాప భయ నివృత్తికై జ్యోతి ప్రజ్జ్వలన

పలు కుటుంబాలలోని పెద్దలు, ఏవో కారణాలచే సర్పాలను చేధించినందున, తమ సంతతి శాపఫలితాలను అనుభవిస్తుంటారని, ఇవి ఎంతకాలం ఉంటాయో తెలియదని భయపడుతుంటారు. చాలామందికి భయంకర సర్పాలు స్వప్నాలలో వచ్చి హింసిస్తున్నాయని చెబుతుంటారు. ఇట్టి వారందరూ ఈ అద్భుత పరిహారాన్ని పాటించండి.

ప్రతిమాసంలో ఆశ్లేష నక్షత్రం ఏదో ఒకవారం వస్తుంటుంది. ఈ ఆశ్లేష నక్షత్రానికి ముందు వచ్చే ఆదివారం అవసరం. ఆపై ఆశ్లేష నక్షత్రం ఏ వారం ఉందో ఆనాటి రాహుకాల సమయము అవసరం. ఆశ్లేష నక్షత్రంతో కూడిన ఆదివారం వచ్చిననూ, దాని ముందు ఆదివారం అవసరం. ఇక వివరాలలోకి వెళ్దాం. ఆశ్లేషా నక్షత్రానికి ముందు వచ్చిన ఆదివారం నాడు పావుకిలో గోధుమలను తీసుకోండి. నిమ్మకాయను కోసి ఆ రసాన్ని గోధుమలపై పిండండి. బాగా కలపండి. నీడలో గోధుమలను ఆరబెట్టండి. రెండు మూడు రోజులైననూ ఫరవాలేదు. బాగా ఆరిన గోధుమలను పిండి పట్టించండి. జల్లించవద్దు.

ఆశ్లేష నక్షత్రం రోజున ఏ వారం వస్తుందో, ఆనాటి రాహుకాల సమయంలో ఈ గోధుమ పిండితో దీప ప్రజల్వన చేయాలి. దీపాన్ని సింహద్వారానికి రెండు వైపులా అలంకరించు కోవటం. ఆశ్లేష సోమవారం వస్తే ఉ7.30 నుంచి 9.00 లోపు, శనివారం వస్తే ఉ9.00 నుంచి 10.30 లోపు, శుక్రవారం వస్తే 10.30 నుంచి 12.00 మధ్య, బుధవారమైతే 12.00 నుంచి 1.30 లోపు, గురువారం 1.30 నుంచి 3.00 మధ్యలో, మంగళ వారమైతే 3.00 నుంచి 4.30 లోపు, ఆదివారమైతే 4.30 నుంచి 6.00 మధ్య దీపప్రజ్వలన చేయండి.

పావుకిలో గోధుమపిండిలో మూడవవంతు పిండిని నీటితో ముద్దగా కలిపి, ప్రమిదలుగా చేసకుని, మధ్య వత్తులు వేసి, కొబ్బరినూనెతో మాత్రమే సింహద్వారమునకు రెండువైపులా దీపాలను ఉంచండి. సహజంగా రాత్రి సమయాలలోనే దీపాలను సింహద్వారం ముందు అలంకరిస్తుంటాం. కానీ ఆశ్లేష నక్షత్రం ఏ వారం వస్తుందో, ఆనాటి రాహుకాలం పూర్తయ్యే వరకు దీపాలు వెలుగుతుండాలి. ఈ ప్రకారంగా పావుకిలో పిండితో 3 పర్యాయాలు ఆచరించండి. మూడు పర్యాయాల కంటే అధికంగా చేసిన ఫలమధికమే.

కుటుంబ సభ్యులలో పెద్దవారు మాత్రమే ఈ దీపాన్ని వెలిగించాలి. గోధుమలలో నిమ్మరసం కలపటం, పిండితో ప్రమిదలు చేయటం... ఎవరైననూ చేయవచ్చును. సర్పశాప ఫలితాలు తొలగిపోతాయి. ప్రత్యేకనియమాలు, ఉపవాసాలు, తలంట్లు ఏమీ లేవని గమనించండి.

ధనూరాశి

శ్రీ దుర్ముఖి : ఆదాయం:5, వ్యయం:14, రాజ్యపూజ్యం:4, అవమానం:5

శ్రీ హేమలంబ: ఆదాయం:11, వ్యయం:5, రాజ్యపూజ్యం:7, అవమానం:5

జనవరి: ముఖ్య ఒప్పందాలు రద్దగును. ఆరోగ్య భంగములు, సంతానఅవాంతరములు తగ్గును. కీలక నిర్ణయాలచే ఆర్థిక మాంద్యం ఏర్పడును. స్త్రీలకు శుభకరం. నిర్మాణాత్మక శక్తులు పెరుగును. ఋణదాతల వత్తిడి తగ్గను. పరిశోధనాత్మక శక్తి పెరుగును. కార్యదీక్షా బాధ్యత అనవసరం. భూగృహ మార్పులు అధికం. జనవరి రాత్రి 7.49 నుంచి 14 రాత్రి 10.55 వరకు అనుకూలరోజులు కాదు.

ఫిబ్రవరి: పోటీలను ఎదుర్కొంటారు. నూతన ప్రణాళికలు సిద్ధం చేస్తారు. ఆవేశాలకు వెళ్లి ధనవ్యయం చేస్తారు. స్థానచలన సూచన కలదు. జూదనష్టములు ఎక్కువ. జీర్ణాశయ లోపముంది. భాగస్వామ్య చిక్కులు మాసాంతంలో తగ్గును. న్యాయనిర్ణయాలకై సమయం వృధా చేస్తారు. సొంతవారితో విభేదించవద్దు. ఫిబ్రవరి 9 ఉదయం 5.09 నుంచి 11 ఉ 8.55 వరకు ప్రతికూలమని భావించాలి.

మార్చి : వాగ్ధోరణిని అదుపుచేస్తారు. శతృవర్గ వైషమ్యాల బెడద తగ్గును. ధర్మావేశం అనుకూలం కాదని తెలుసుకుంటారు. స్థిరాదాయం తగ్గును. శుభవార్తాశ్రవణం కలదు. స్వార్థబుద్ధిని తగ్గిస్తారు. నూతన అగ్రిమెంట్లు లాభించును. వృధా ప్రయాణాలచే అనారోగ్య మేర్పడును. ధనం మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు. మార్చి 8 మధ్యాహ్నం 11.58 నుంచి 10 సాయంత్రం 4.59 వరకు వ్యతిరేకతేదీలు.

ఏప్రిల్ : మనోసంకటాలు మటుమాయం. గృహనిర్మాణ పనులు శ్రద్ధగా ఆచరిస్తారు. వాహనచోదకంలో జాగ్రత్త. సంతానరీత్యా ఖర్చులు పెరుగును. మాసం మధ్యలో లోపాలు తలెత్తును. మిత్రబేధాలుండును. బంధువులతో శతృత్వాలు వద్దు. అనవసర ఆవేశాలకు వెళ్లకండి. సెటిల్‌మెంట్ వ్యవహారంలో సమస్య ఉన్ననూ ఆర్థికంగా లాభిస్తారు. ఏప్రిల్ 4 సాయంత్రం 5.24 నుంచి 6 రాత్రి 11.00 వరకు అనుకూల సమయం కాదు.

మే : ఖచ్చిత నిర్ణయాలు తీసుకుందురు. తల్లి ప్రేమచే నిర్ణయాలలో మార్పులుం డును. కీర్తి ప్రతిష్ఠలు పెరిగినందున మధ్య మధ్యలో ఆర్థిక జాగ్రత్తలు. శుభవార్తలు తరచూ వింటారు. శత్రుభయం ఉండదు. రాజీ ధోరణికి కట్టుబడరు. సంతానంపై శ్రద్ధ చూపిస్తారు. పరనింద ఆరోపణలను దూరం చేస్తారు. కీలక నిర్ణయాలు మాసాంతంలో తీసుకోలేరు. వాహన మరమ్మత్తులకు ధనవ్యయం. మే 1 రాత్రి 11.36 నుంచి 3 రా.తె4.29 వరకు తిరిగి 29 ఉదయం 7.56 నుంచి 31 మధ్యాహ్నం 11.14 వరకు ప్రతికూల సమయం.

జూన్ : శుభకార్య నిర్వహణ చర్చలు ఫలించును. విమర్శలుండవు. పూర్తిగా అనుకూల స్థితిగతులు. జాయింట్ వ్యాపారాలలో పురోగతి. అధర్మకార్యాలను ఆపుదురు. శరీరానికి వైద్యసేవలు. ఊహించని ఖర్చులు వచ్చిననూ వెనుకంజ వేయరు. భూలావాదేవీలు సాధారణ స్థితి. రహస్యనిర్ణయాలు బాహాటం చేయవద్దు. చలాకీతనం కళాకాంతులు పెరుగును. జూన్ 25 సాయంత్రం 6.04 నుంచి 27 రాత్రి 7.58 వరకు సమయం వ్యతిరేకం.

జూలై : వాహనసౌఖ్యం లాభించును. కపట స్వభావులు ఎదురగుదురు. వారిని ఆర్థికంగా ఆదుకోవద్దు. శుభచర్చలు కలసివస్తాయి. 3వ వారంలో మానసిక చింతలచే రహస్యాలను బయటపెట్టకండి. ఆత్మవిశ్వాసంతో ఉండండి. సంజాయిషీలు ఇవ్వవద్దు. ఆవేశం వద్దు. కీలక నిర్ణయాలలో బంధువుల పాత్ర అధికము. స్వయంరంగాలలో విజయప్రాప్తి. జూలై 22 రా.తె 4.29 నుంచి 25 ఉదయం 6.01 వరకు ప్రతి అంశంలో జాగ్రత్త వహిస్తూ నిర్ణయాలు తీసుకుంటూ ఉండాలి.

ఆగస్టు : ఆర్థికమాంద్యం, ఋణబాధలు అధికం. హడావుడి నిర్ణయాలచే నష్టం. వ్యాపారాలలో ముందంజ. రాబడి విషయంలో ఖచ్చిత నిర్ణయం తీసుకోలేరు. ఉద్యోగ నిర్వహణలో సమస్యలు 3వ వారంలో ఉంటాయి. స్నేహ సంబంధాలు పెంచుకుంటారు. మాసం మధ్యనుంచి హడావుడి ప్రయాణాలు, అకాలభోజనాదులు. ఆకస్మిక విజయప్రాప్తి. సంతానసౌఖ్యం. ఆగస్టు 19 మధ్యాహ్నం 1.37 నుంచి 21 మధ్యాహ్నం 3.51 వరకు ప్రతికూల సమయమని భావించాలి.

సెప్టెంబరు : మనోసంకటాలు ఉండవు. వ్యూహాత్మక శక్తి పెరుగును. ఆర్థికమాంద్యం ఉండదు. సాహసకృత్యములకు దూరమగుదురు. వివాద అంశాలు ఉండవు. శస్త్రచికిత్సకు అవకాశముంది. ఆత్మవిశ్వాసంతో ఉండండి. స్వయం రంగాల వారికి స్వల్పంగా నష్ట సూచన. శతృవర్గీయుల బెడదను ఎదుర్కోవాలి. మాసాంతంలో మనఃక్లేశములు. దైవ కార్యాలపై ఆసక్తి. సెప్టెంబరు 15 రాత్రి 8.36 నుంచి 17 రాత్రి 12.07 వరకు ముఖ్య అంశాలలో జాగ్రత్తలు అవసరం.

అక్టోబరు : కృతనిశ్చయం బలంగా ఉండదు. బుద్ధిబలంతో నిర్ణయాలు ఉంటాయి. వాదనా శక్తి వృద్ధి. స్పెక్యులేషన్ ఆశాజనకం. తోబుట్టువులతో మాటపట్టింపులు. కుటుంబ కలతలు తగ్గుముఖం. భాగస్వామ్య నిర్ణయాలలో మార్పులు. మాసాంతంలో ఆర్థిక పరిపుష్టి. వాగ్దాన నిర్ణయాలు మారును. ఆశ్రిత పక్షపాతం పెరుగును. దాయాదులతో కలహాలు ఉ ండవు. ఆర్థిక అంచనాలు సిద్ధం. అక్టోబరు 12 రాత్రి 2.04 నుంచి 15 ఉదయం 6.21 వరకు అనుకూల సమయం కాదని గ్రహించాలి.

నవంబరు : సాధారణంగానే గడుచును.తోబుట్టువులతో అంగీకారముంది. ఉపాధి రంగాల వారికి అనుకూలం. శరీరానికి వైద్య సేవలు అవసరం. కుటుంబ వాతావరణంలో వ్యతిరేకతలు. ధర్మావేశం అనుకూలం కాదు. వాహన నిర్ణయం వాయిదా వేయండి. న్యాయ అంశాలపై పట్టుదలకు పోవద్దు. కృతనిశ్చయంతో ధైర్యంగా ఉంటారు. నవంబరు 9 ఉ దయం 8.04 నుంచి 11 మధ్యాహ్నం 11.43 వరకు వ్యతిరేక సమయంగా గ్రహించాలి.

డిశంబరు: కుటుంబ సమస్యలు గట్టెక్కును. అకారణ విరోధాలుండవు. నీలాపనిందలు తగ్గును. గురుతర బాధ్యతను స్వీకరించలేరు. బుద్ధిబల నిర్ణయాలతో పూర్ణలబ్ధి. రహస్య అంశాలపై చర్చలు వద్దు. సంజాయిషీలు, క్షమాపణలు మామూలే. భాగస్వామ్య నిర్ణయాలు నెరవేరును. బంధువుల ఆదరణ సంపాదిస్తారు. అవివాహితులకు వివాహయోగం. నూతన నిర్ణయాలు తీసుకుంటారు. డిశంబరు 6 సాయంత్రం 4.34 నుంచి 8 సాయంత్రం 6.28 వరకు నిర్ణయాలు తీసుకోవటంలో తొందరపాటు వద్దు.

ఆర్థిక సుస్థిరతకై సప్త నక్షత్రాలలో జ్యోతి ప్రజ్జ్వలన

లలితాత్రిశతి కామరాజ ఖండమునందున్న హ్రీంకార నామాలలో 16వ నామం హ్రీంకారాంగణ దీపిక. హ్రీంకారమనే ఇంటిముందు దీపమని భావం. ఇట్టి హ్రీంకారాంగణ దీపాన్ని ప్రత్యేక రోజులలో ఇంటి గడపమీద సాయంసంధ్యా సమయంలో ప్రజ్జ్వలించి శ్రీ మహాలక్ష్మి దేవిని ప్రార్థించాలి.

అయితే ఈ దీప ప్రత్యేకత ఏమిటంటే... ప్రతినెలలో వచ్చే స్వాతి, శతభిషా నక్షత్ర మధ్యరోజులలో....అనూరాధ నక్షత్రం శనివారం వస్తే... ఆనాటి మధ్యాహ్నం 11.45 నుంచి 12.30 గంటలలోపల సముద్రకెరటం ద్వారా వచ్చే నురగతో కలిసిన నీటిని 2 లేక 3 సీసాలలోనికి తీసుకోండి. భద్రపరుచుకుని ఇంటికి రండి.

అశ్వని, భరణి, రోహిణి, పుష్యమి, ఆశ్లేష, శ్రవణం, రేవతి అనే 7 నక్షత్రదినాలలో సాయంసంధ్యా సమయాలలో సింహద్వారం గడపపై మట్టి ప్రమిదలో ఉగ్గుగిన్నెడు మాత్రమే (20కు మించవద్దు) సముద్ర నీటిని పోసి, చిటికెడు పసుపును కలిపి, ఆ నీటిప్రమిదలో ఇమిడే ఇత్తడి దీపపుకుందిని ఉంచి ఆవునెయ్యి లేక కొబ్బరినూనెతో రెండువత్తులతో జ్యోతిని ప్రజ్జ్వలన చేయండి.

సింహద్వారం నుంచి లోపలికి మీరు వెళుతుంటే.... మీకు కుడివైపున ... గడపమీద ప్రజ్జ్వలన చేయండి. శ్రీ మహాలక్ష్మి అనుగ్రహ ప్రీతికై మీకు వచ్చిన స్తోత్రకదంబాన్ని భక్తి విశ్వాసాలతో జ్యోతికి చేరువగా కూర్చుని పఠించి, ఆపైన పటికబెల్లాన్ని జ్యోతికి నివేదన ఇవ్వండి. రెండవరోజు ఉదయం ఇత్తడి దీపపుకుంది దిగువన ఉంచిన మట్టి ప్రమిదలోని నీటితో సింహద్వారం ముందు ప్రోక్షించండి.

అనగా ముందుగా సింహద్వారం ముందు చీపురుతో చిమ్ముకుంటారు, మామూలు నీటితో శుద్ధి చేసుకుంటారు. శుద్ధి చేసుకున్న తదుపరి మట్టి ప్రమిదలోని పసుపు కలిపిన సముద్రనీటిని ప్రోక్షించేది. ఈ ప్రోక్షణ చేయువారు స్త్రీలై ఉండాలి. అనగా ఇంటి యజమానురాలు లేక ఇతర కుటుంబ సభ్యులలో స్త్రీలై ఉండాలి. వైధవ్యస్త్రీలు కూడా చేయవచ్చు.

శనివారం అనూరాధ నక్షత్రం మధ్యాహ్న సమయంలో సముద్రం నుంచి తెచ్చిన నీటిని ఎంతకాలమైననూ ఉపయోగించుకోవచ్చును. ఇతరులు తీసుకువచ్చిన సముద్ర జలాన్ని స్వీకరించవచ్చు. అలాగే ఈ నీటిని ఇతరులకు ఉచితంగా ఇవ్వటానికి ప్రయత్నం చేయండి. 'జ్యోతిషామపి తజ్జ్యోతిః తమసః పరముచ్యతే'... అనగా ఈ జ్యోతి వెలుగుతున్నంత సేపు ఆత్మవిమర్శనా శక్తి చేతనే మీ జీవిత ఆర్థిక పూర్వాపరాలను పలుమార్లు మనఃస్ఫూర్తిగా మననం చేసుకుంటూ లక్ష్మీదేవి అనుగ్రహం ఉండాలని కోరుకోండి. ఇట్టి విమర్శనా శక్తి చేతనే మీలో హ్రీంకార జ్యోతి ఆవిర్భవించి తగిన రీతిలో ముందుకు వెళ్లటానికి, ఆర్థిక స్థితిని ఓ సరైనబాటలో ఉంచటానికి అవకాశాలు వస్తాయి. పై 7 నక్షత్రాలు సూర్యోదయం నుంచి లేకున్నప్పటికీ జ్యోతి ప్రజ్జ్వలన సమయంలో నక్షత్రం ఉంటే చాలని గమనించాలి.

రాహునక్షత్రాల మధ్య పూర్ణిమన సంతానాభివృద్ధి

మాసంలో తులారాశిలోని స్వాతి నక్షత్రం నుంచి, కుంభరాశిలోని శతభిషా నక్షత్రం వరకు గల రోజులలో పూర్ణిమ తిథి వచ్చిన రోజున సంతానాన్ని అభివృద్ధి దిశలో తీసుకుని వెళ్లుటకు అద్భుతమైన పరిహారం కలదు. దీనిని ప్రతి కుటుంబం వారు ఎన్ని మార్లయిననూ ఆచరించవచ్చును. కేవలం వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణమాసాల పూర్ణిమ తిథి స్వాతి మరియు శతభిషా నక్షత్రాల మధ్యన వస్తుంది.

కానీ ఈ పూర్ణిమ తిథి స్వాతితో ఉండకూడదు, శతభిషంతో ఉండకూడదు. ఈ రెండింటి మధ్యనే రావాలి. ఒక్కోసారి వైశాఖమాసం రావచ్చును. రాకపోవచ్చును. స్వాతి రాహునక్షత్రమై ఒకే నక్షత్రంతో కూడి ఇంద్రనీలమణి వలె ఉంటుంది. అలాగే శతభిషం రాహునక్షత్రమై వందనక్షత్రాల కలయికతో పుష్పాకారంతో ఉంటుంది. శతభిషం ఉండే కుంభరాశి శని యొక్క స్వక్షేత్రం. స్వాతి ఉండే తులారాశి శని ఉచ్ఛ క్షేత్రం. కుంభరాశి నుంచి తులకు, తులారాశి నుంచి కుంభానికి నవపంచక స్థానాలతో ఉన్నది. ఈ రెండు రాశులు శనిగ్రహానికి సంబంధించి, ఒక్కోరాశిలో 3 గ్రహ నక్షత్రాలు ఉంటూ... ఆయా రాశులకు అటువైపు, ఇటువైపు రాశులతో సంబంధం ఉన్న రాశులు ఈ రెండు మాత్రమే. ఈ రెండురాశులకు మధ్య స్థానంలో నాల్గు పాదాలతో విరాజిల్లే నక్షత్రాలే స్వాతి, శతభిషం. తమ బిడ్డలు దిన దిన ప్రవర్ధమానమై నీలమణివలె ప్రకాశిస్తూ వందతారలు కలిసిన పుష్పంలా వికసించాలని కోరుకుంటారు.

అట్టివారలకు ఈ దిగువన ఓ అద్భుత పరిహారం ఉన్నది. ఈ పరిహారాన్ని ప్రతి సంవత్సరం ఉత్తరాయనానికి చివరలో దక్షిణాయనానికి ముందుగా ఉంటూ వసంత, గ్రీష్మ, వర్షఋతువులలో వచ్చే పూర్ణిమలు అవసరం. అవే వైశాఖంలో మహావైశాఖి, జ్యేష్ఠ మాసంలో మహాజ్యేష్ఠి, ఆషాఢంలో మహాషాఢి, శ్రావణంలో మహాశ్రావణం. ఈ నాల్గు పర్వదినాలలో వారం ఏదైనప్పటికీ, ఆనాటి రాహుకాలాలను తీసుకొనండి. ముఖ్యంగా తల్లితండ్రులలో ఒకరు ఆచరించాలి.

ఈ రాహుకాలాలలో పూర్తి సమయం మౌనంగా ఉండాలి. ఈ రాహుకాలం మధ్యలో కాఫీ, టీ ఇతర ఘనపదార్థాలు ఏమి తినకుండా ఉండాలి. మంచి నీరు తాగవచ్చును. రాహుకాలం మధ్యలో 9 నిమిషాల పాటు తేనె కలిపిన గోరువెచ్చని కప్పు పాలపై కుడి అరచేతిని మూసి శ్రీ లలితా సహస్రనామ స్తోత్రంలోని 179వ శ్లోకాన్ని 16 పర్యాయాలు పఠించి, చేయితీసి, అదే సమయంలోనే మౌనం పాటించేవారే త్రాగి... మౌనాన్ని కొనసాగించాలి. ఇతర నియమాలు ఏమీ లేవు. అన్నీ పనులు చేసుకుంటూ మౌనం పాటించ వచ్చును. మధ్యాహ్నం తదుపరి వచ్చే రాహుకాల సమయాలలో కూడా ముందు భోజనం చేయవచ్చును.

MOHAN PUBLICATIONS

www.granthanidhi blogspot in.

వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్‌కై వీక్షించండి..

www.mohanpublications.com

కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

కాలచక్రం©

జ్యోతిష రెమిమిడీస్ కేలండర్



శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైద్రాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ హేమలంబ నామ సంవత్సర ఆశ్వీజమాస శుక్ల ఏకాదశి ఆదివారం నుంచి కార్తికమాస శుక్ల ఏకాదశి మంగళవారం వరకు

2017 OCTOBER అక్టోబరు

మాసంలో శని, కుజుల పరస్పర వీక్షణలు అధికంతో పాటు 5 రాశులలో గ్రహ ఆచ్ఛాదనలు అధికం. పూర్తి వివరాలకై www.gargeyam.com

SUN ఆది దుర్ము: సా4.18-5.05 రా.కా: సా4.30-6.00	**1** శు.ఏకాదశి రా2.44 శ్రవణం రా8.10 వ.రా12.22-2.03	**8** బ.తదియ సా4.58 భరణి మ3.58 వ.రా3.00-4.28	**15** బ.ఏకాదశి రా1.05 ఆశ్లేష ఉ6.21 వ.సా6.14-7.49	**22** శు.తదియ తె4.51 విశాఖ మ12.23 వ.సా4.48-6.34	**29** శు.నవమి సా6.20 ధనిష్ఠ ఉ6.44 వ.మ2.12-3.52
MON సోమ దుర్ము:మ12.20-1.07 మ2.42-3.30 రా.కా:ఉ7.30-9.00	**2** శు.ద్వాదశి రా3.08 ధనిష్ఠ రా9.23 వ.తె4.43లగాయితు	**9** బ.చవితి మ2.16 కృత్తిక మ2.02 వ.తె4.47లగాయితు	**16** బ.ద్వాదశి రా12.26 మఘ ఉ6.07 వ.మ2.09-3.45	**23** శు.చవితి పూర్తిగా అనూరాధ మ2.54 వ.రా9.10-10.57	**30** శు.దశమి రా7.03 ధనిష్ఠ ఉ6.44 వ.మ2.12-3.52
TUE మంగళ దుర్ము: ఉ8.23-9.10 రా10.43-11.32 రా.కా: మ3.00-4.30	**3** శు.త్రయోదశి రా2.49 శతభిషం రా9.52 శేష వర్జ్యఉ6.21వరకు వ.తె4.13-5.48	**10** బ.పంచమి మ11.38 రోహిణి మ12.09 వ.సా5.21-6.50	**17** బ.త్రయోదశిరా12.08 పూర్వఫల్గుణి ఉ6.12 వ.మ1.32-3.10	**24** శు.చవితి ఉ7.06 జ్యేష్ఠ సా5.45 వ.రా2.46-4.35	**31** శు.ఏకాదశి సా6.55 శతభిషం ఉ7.38 వ.మ2.03-3.39
WED బుధ దుర్ము:మ11.32-12.19 రా.కా: మ12.00-1.30	**4** శు.చతుర్దశి రా1.47 పూర్వాభాద్ర రా9.40 వర్జ్యం లేదు	**11** బ.షష్ఠి ఉ9.09 మృగశిర ఉ10.26 శేషవర్జ్య ఉ6.15వరకు వ.సా6.19-7.49	**18** బ.చతుర్దశి రా12.13 ఉత్తర ఉ6.39 వ.మ3.19-4.59	**25** శు.పంచమి ఉ9.37 మూల రా8.49 వ.రా7.01-8.49	
THU గురు దుర్ము:ఉ9.57-10.44 మ2.41-3.28 రా.కా:మ1.30-3.00	○ **5** ఆశ్వీజపూర్ణిమరా12.09 ఉత్తరాభాద్ర రా8.50 వ.ఉ6.56-8.29	**15** బ.సప్తమి ఉ6.55 బ.అష్టమి తె4.59 ఆర్ద్ర ఉ8.58 వ.రా8.22-9.53	● **19** ఆశ్వీజఅమావాస్యరా12.41 హస్త ఉ7.27 వ.మ3.51-5.32	**26** శు.షష్ఠి మ12.17 పూర్వాషాఢరా11.52 వ.ఉ7.38-9.27	
FRI శుక్ర దుర్ము:ఉ8.23-9.10 మ12.19-1.06 రా.కా:ఉ10.30-12.00	**6** బ.పాడ్యమి రా10.03 రేవతి రా7.31 వ.ఉ8.11-9.42	**13** బ.నవమి రా3.21 పునర్వసు ఉ7.46 వ.మ3.29-5.01	**20** కార్తికమాసారంభం శు.పాడ్యమి రా1.37 చిత్త ఉ8.39 వ.మ2.38-4.21	**27** శు.సప్తమి మ2.44 ఉత్తరాషాఢరా2.42 వ.ఉ8.49-10.36	
SAT శని దుర్ము:ఉ6.01-7.36 రా.కా:ఉ9.00-10.30	**7** బ.విదియ రా7.36 అశ్వని సా5.51 వ.మ2.08-3.37 వ.రా2.42-4.10	**14** బ.దశమి రా2.03 పుష్యమి ఉ6.54 వ.రా7.24-8.58	**21** శు.విదియ రా3.00 స్వాతి ఉ10.18 వ.సా4.23-6.07	**28** శు.అష్టమి సా4.51 శ్రవణం రా.తె5.03 వ.ఉ7.05-8.51	

పండుగలు

1. పాశాంకుశ ఏకాదశి మొహరం పండుగ
2. గాంధీజయంతి
5. వాల్మీకిజయంతి
8. అట్లతద్దె సంకష్టహరచతుర్థి
12. గురుమౌఢ్యారంభం
15. రమాఏకాదశి
17. ధనత్రయోదశి, ధన్వంతరీ జయంతి
17. తులాసంక్రాంతి
18. నరకచతుర్దశి యమదీప ప్రజల్వన మాసశివరాత్రి
19. దీపావళీ, లక్ష్మీపూజ కేదారవ్రతం
20. బలిపాడ్యమి కార్తికస్నానారంభం, ఆకాశదీపారంభం
21. కార్తికచంద్రోదయం, భగినీ హస్తభోజనం, సఫర్‌నెల ప్రారంభం
22. త్రిలోచనగౌరీ వ్రతం
23. నాగచతుర్థి
28. కార్తవీర్యజయంతి, తిరుమల పుష్పయాగం
30. యాజ్ఞవల్క్యజయంతి
31. ప్రభోదినీ ఏకాదశి

అక్టోబరు శుభసమయములు

శ్రీ హేమలంబ ఆశ్వీజమాసము

01	ఆది శు.ఏకాదశి శ్రవణం ఉ6.59-9.09
01	ఆది శు.ఏకాదశి శ్రవణం మ11.23-1.32
01	ఆది శు.ఏకాదశి శ్రవణం సా5.06-8.10
01	ఆది శు.ఏకాదశి ధనిష్ఠ రా8.23-10.24
02	సోమ శు.ద్వాదశి ధనిష్ఠ ఉ6.55-9.05
02	సోమ శు.ద్వాదశి ధనిష్ఠ మ11.19-12.19
02	సోమ శు.ద్వాదశి ధనిష్ఠ సా5.00-9.23
05	గురు పూర్ణిమ ఉత్తరాభాద్ర మ11.07-1.16
05	గురు పూర్ణిమ ఉత్తరాభాద్ర సా4.48-8.50
06	శుక్ర బ.పాడ్యమి రేవతి ఉ6.40-8.10
06	శుక్ర బ.పాడ్యమి రేవతి మ11.03-12.15
06	శుక్ర బ.పాడ్యమి రేవతి సా4.43 -7.30
06	శుక్ర బ.పాడ్యమి అశ్వని రా8.03-10.04
07	శని బ.విదియ అశ్వని ఉ10.59-1.08
07	శని బ.విదియ అశ్వని సా4.40-5.50
09	సోమ బ.పంచమి రోహిణి సా4.31-9.52
11	బుధ బ.షష్ఠి మృగశిర ఉ6.19 -8.29
12	గురు బ.అష్టమి పునర్వసు ఉ10.45-12.48
12	గురు బ.అష్టమి పునర్వసు సా5.53-8.20
13	శుక్ర బ.నవమి పునర్వసు ఉ6.11-7.46
13	శుక్ర బ.నవమి పుష్యమి సా5.49-9.36
15	ఆది బ.ఏకాదశి మఘ ఉ6.22 -8.13
15	ఆది బ.ఏకాదశి మఘ ఉ10.27 -12.36
15	ఆది బ.ఏకాదశి మఘ సా5.00-6.13
15	ఆది బ.ఏకాదశి మఘ రా7.50-9.28

శ్రీ హేమలంబ కార్తికమాసము

20	శుక్ర శు.పాడ్యమి స్వాతి ఉ10.08-12.14
20	శుక్ర శు.పాడ్యమి స్వాతి సా5.22-9.09
22	ఆది శు.తదియ అనూరాధ రా7.02-11.15
23	సోమ శు.చవితి అనూరాధ ఉ9.58-12.07
25	బుధ శు.షష్ఠి మూల ఉ9.50-11.27
25	బుధ శు.షష్ఠి మూల సా5.04-6.50
27	శుక్ర శు.సప్తమి ఉత్తరాషాఢ ఉ7.28-8.23
27	శుక్ర శు.అష్టమి ఉత్తరాషాఢ సా4.56 -8.43
28	శని శు.అష్టమి శ్రవణం ఉ8.52-9.38
28	శని శు.నవమి శ్రవణం సా4.52-8.39
29	ఆది శు.నవమి ధనిష్ఠ ఉ7.20-9.19
29	ఆది శు.నవమి ధనిష్ఠ సా4.49-6.20
29	ఆది శు.దశమి ధనిష్ఠ సా6.35-10.47
30	సోమ శు.దశమి శతభిషం ఉ7.16 -9.30
30	సోమ శు.దశమి శతభిషం సా4.44-6.30
30	సోమశు.ఏకాదశి శతభిషం రా7.04-10.43

Engagements

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

చివరి క్షణాల్లో వివాహ అవాంతరాలకు పరిహారం

వివాహ నిర్ణయాలలో జాతకాలు చూసుకొని మంచి చెడులు,ఇచ్చిపుచ్చుకోవటాలు, ఇతర లాంఛనాలు అన్నీ మాట్లాడుకుంటారు. ఇక నిశ్చితార్థమే తరువాయి. ఈ లోపలే హఠాత్తుగా తమ నిర్ణయాలకు బ్రేకులు పడతాయి. కథ మొదటికొస్తుంది. ఇది మొదటి క్యాటగిరి. అలా కాక మాట మంచి, లాంఛనాలు పూర్తిచేసి నిశ్చితార్థానికి ముహూర్తం సిద్ధమవుతుంది. నిశ్చితార్థానికి ముందో లేక మరికొద్ది గంటల ముందో నిశ్చితార్థం భంగమైపోతుంది. ఇది రెండవ క్యాటగిరి. నిశ్చితార్థం కూడా పూర్తయి, వివాహ ముహూర్తాలు సిద్ధం చేసుకొని కల్యాణఘట్టపు రోజుకు ముందే... ఇరువర్గాలలో ఎవరికో ఒకరికి... ఏదో సమస్య వచ్చి వివాహమే నిలిచిపోతుంది. కుటుంబసభ్యులలో ఎవరైనా అనివార్య కారణాలచే మరణించినచో ఈవిధంగా వివాహాలు ఆగిపోవటం మనం చూస్తుంటాం. ఆ తదుపరి కొంత కాలానికి మరల మరో ముహూర్తంలో వివాహం జరుగుతుంది. ఇక్కడ కుటుంబసభ్యులకు సమస్య వచ్చి వివాహం ఆగిపోయింది. అలాకాక శాశ్వతంగా అవసరం లేదు అనుకొని వివాహం కాకుండా నిర్ణయాలన్నీ రద్దు చేసుకున్నాం అనుకున్నవారు ఉంటారు. ఇది మూడవ క్యాటగిరి.

సరిగ్గా వివాహ శుభముహూర్తానికి ముందుగా.... సినిమాలలో చూపించే విధంగా వివాహం ఆగిపోవటం అంటే పీటల మీద పెండ్లి ఆగిపోవటం అంటారు. ఈవిధంగా వివాహం ఆగిపోయినవారు కూడా ఉంటారు. ఇది నాల్గవ క్యాటగిరి. పైన చెప్పిన నాల్గు క్యాటగిరిలలో మాత్రమే సమస్యలు వచ్చినటువంటి వారు ఈ పరిహారమును ఆచరించి తదుపరి దోషము తగ్గించుకోవచ్చు. ఈ నాల్గు సందర్భాలలో కాకుండా కేవలం వివాహం మాత్రం ఆలస్యమవు తున్న వారికి ఈ పరిహారం తగదని తెలుసుకోవాలి.

ఈ పరిహారానికి ముఖ్యంగా కర్కాటక సంక్రాంతి, వృశ్చిక సంక్రాంతి, మీన సంక్రాంతి పర్వదినాలే అవసరము. కర్కాటక సంక్రాంతి అంటే.... కర్కాటకరాశిలోనికి సూర్యుడు ప్రవేశించే దినమని భావము. ఈరోజు నుంచే దక్షిణాయనము ప్రారంభమవుతుంది. ఈ కర్కాటక సంక్రమణం ప్రతి సంవత్సరం జూలై 16,17 తేదీలలోనే ప్రారంభమగును. వృశ్చిక సంక్రాంతి అంటే వృశ్చికరాశిలోనికి సూర్యుడు ప్రవేశించే దినమని అర్థము. ఈ వృశ్చిక సంక్రమణం ప్రతి సంవత్సరం నవంబర్ 17,18 తేదీలలో వస్తుంటుంది. ఇక మూడవదైన మీన సంక్రాంతి అనగా మీనరాశిలోనికి సూర్యుడు ప్రవేశించే దినము. ఈ మీనసంక్రమణం ప్రతి సంవత్సరం మార్చి నెల 14,15 తేదీలలో ప్రారంభమవుతుంటుంది. (మిగిలింది వెనుక పేజీలో)



మకరరాశి



శ్రీ దుర్ముఖి : ఆదాయం:8, వ్యయం:8, రాజ్యపూజ్యం:7, అవమానం:5

శ్రీ హేమలంబ : ఆదాయం:14, వ్యయం:14, రాజ్యపూజ్యం:3, అవమానం:1

జనవరి : విజయపంథాలో నడుస్తారు. నూతన పథకాలను అన్వేషిస్తారు. అగ్రిమెంట్లు లాభిస్తాయి. కళత్రయోగం కలదు. స్థానచలన ఆశలు చిగురిస్తాయి. శతృవైషమ్యాలు తగ్గును. కపటస్వభావులను దూరంగా ఉంచుదురు. స్పెక్యులేషన్ దూకుడు తగ్గిస్తారు. జనవరి 14 రాత్రి 10.55 నుంచి 17 ఉదయం 5.38 వరకు వ్యతిరేక సమయము.

ఫిబ్రవరి : వివాద వ్యాఖ్యలపై మౌనం వహిస్తారు. కంఠం లేక ఉదర సమస్యలున్నవి. పరోపకారం, సత్సాంగత్యం పెరుగును. అవివాహితులకు అనవసర ప్రయాణాలు. వ్యక్తిగత కక్షలను తగ్గిస్తారు. కుటుంబ కలతలు తగ్గుముఖం. భాగస్వామ్య నిర్ణయాలు వాయిదా పడును. ఫిబ్రవరి 11 ఉదయం 8.55 నుంచి 13 మధ్యాహ్నం 3.13 వరకు అనుకూలం కాదు.

మార్చి: ధర్మావేశం ప్రతికూలమగును. వ్యాపారాదులలో లోపాలు సర్దుకుంటాయి. శుభవార్తాశ్రవణం. వాగ్ధోరణిని అదుపుచేస్తారు. కళత్రంచే ఖర్చులధికం. హామీ ప్రయత్నాలు విరమిస్తారు. ఆస్తి ఒప్పందాలు ఫలించవు. కీలక నిర్ణయాలు వాయిదా. మాసాంతంలో పరువు, ప్రతిష్ఠలకు భంగకరం కాగల సూచన. మార్చి 10 సా 4.59 నుంచి 12 రా11.56 వరకు ప్రతికూలం.

ఏప్రిల్ : దినచర్యలో తరచూ మార్పులుండును. సమయస్ఫూర్తి, సంయమనం పాటించ లేరు. శుభకార్య చర్చలు వాయిదా. స్వవృత్తుల వారికి ఆశాభంగములున్నవి. సహాయ సహకారాలపై ఆలోచనలు అధికం చేయాలి. ముఖ్య కారణాలచే ప్రయాణాల రద్దు. వివాద విషయాలలో తలదూర్చవద్దు. కార్యసిద్ధి మాసాంతంలో కల్గును. ఇరుగు, పొరుగుతో సయోధ్యతగా ఉండాలి. ఏప్రిల్ 6 రాత్రి 11.00 నుంచి 9 ఉదయం 6.53 వరకు ముఖ్య విషయాలలో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి.

మే : ఆర్థిక నష్టం పూడ్చుకుంటారు. వాస్తవ విషయాలలో గోప్యం ఉండును. ఋణ సమస్యలు స్వల్పంగా పెరుగును. హామీలకై సమయం వృధా చేయాలి. నిస్వార్థ సేవను అందించినందున ధనవ్యయం. స్పెక్యులేషన్ లబ్ది కాదు. ఆదాయగండిని ఇతర మార్గాలలో పూడ్చుకుంటారు. అకాల భోజనాదులు తప్పవు. మాసాంతంలో స్థానచలన అవకాశములు. మే 3 రా.తె 4.29 నుంచి 6 మధ్యాహ్నం 12.33 వరకు తిరిగి 31 మధ్యాహ్నం 11.14 నుంచి జూన్ 2 సాయంత్రం 6.22 వరకు ప్రతికూల సమయాలుగా భావించాలి.

జూన్ : సంతానసౌఖ్యముండును. ఆర్థిక స్థితి పెరుగును. న్యాయనిర్ణయాలు అవసరము. విమర్శలకు అపనిందలకు దూరంగా ఉంటారు. వివాద వ్యాఖ్యలపై మౌనం వహించండి. ఆత్మవిశ్వాసం పెరుగును. హామీ ప్రయత్నాలు చేయరు. అవివాహితులకు యోగం కలదు. శరీర అలసట అధికము. నమ్మినవారిలో నిజమైన శతృవులున్నారని ఆలస్యంగా గ్రహిస్తారు. స్వీయకల్పనా శక్తి పెంచాలి. స్పెక్యులేషన్ లాభించును. చంచలత్వం తగ్గును. జూన్ 27 రాత్రి 7.58 నుంచి 29 రాత్రి 1.37 వరకు అనుకూల సమయం కాదని గ్రహించాలి.

జూలై : విజయవార్తా శ్రవణం. స్తంభించిన వ్యవహారాలు లాభించును. సోదర సంఘీభావం పెరుగును. దైవ కార్యాలపై శ్రద్ధ చూపిస్తారు. వివాదాలు సర్దుమణుగును. ఆర్థిక ఇక్కట్లు తగ్గును. ముఖ్య వ్యక్తికి పెద్దపీట వేయుదురు. అకాల భోజనాదులుండును. ఆచితూచి సంభాషిస్తారు. మాతృవర్గీయులతో నూతన నిర్ణయాలు. శుభకార్య ప్రయత్నాలు ప్రారంభం చేస్తారు. జూలై 25 ఉదయం 6.01 నుంచి 27 ఉదయం 10.28 వరకు వ్యతిరేక సమయమని భావించాలి.

ఆగస్టు : స్థానచలన అవకాశములు కలవు. పంతాలకు పట్టింపులకు వెళ్లవద్దు. రోగ బాధలకు ఉపశమనం. పాలనా నిర్ణయాలలో లోపాలను సరిచేసుకుంటారు. భయాందోళనలు విడనాడుదురు. కుటుంబ నిర్ణయాలు లాభించును. భాగస్వామ్య చర్చలు నెరవేరును. మానసిక సంఘర్షణలకు దూరంగా ఉండండి. ఎదుటివారిపై విమర్శలు చేయవద్దు. ఆగస్టు 21 మధ్యాహ్నం 3.51 నుంచి 23 రాత్రి 8.03 వరకు ప్రతికూల సమయం.

సెప్టెంబరు : మాసం మధ్య నుంచి ఆర్థిక లావాదేవీలలో పెను మార్పులుండును. ఉద్యోగ అంశాలలో సంజాయిషీలుండును. అవివాహితులకు అనవసర ప్రయాణాలు. హడావుడి నిర్ణయాలతో ధననష్టం. స్వయంవృత్తుల వారికి పూర్తి ఆశాజనక స్థితి. నూతన ప్రణాళికలను సిద్ధం చేయవద్దు. వివాద విషయాలలో జోక్యం వద్దు. హామీ సంతకాలకు దూరం కావాలి. సెప్టెంబరు17 రాత్రి 12.07 నుంచి 19 రా.తె 5.01 వరకు నిదానమే ప్రధానంగా భావిస్తూ ఉండాలి.

అక్టోబరు : సాహసకార్యాలపై దృష్టి పెంచుదురు. రహస్య సమాలోచనలు సాగిస్తారు. ముఖ్యవిషయాలలో హామీలు తీసుకుంటారు. చేదు అనుభవాలను తిప్పి కడుదురు. మేధాశక్తితో నూతన మార్గాలను అన్వేషిస్తారు. మానసిక వత్తిడి తగ్గును. అనవసర ఖర్చు తగ్గి ఆదాయం పెరుగును. అమావాస్యకు ముందు వెనుకలలో స్వల్పంగా వాగ్దాన భంగములు. అక్టోబరు 15 ఉదయం 6.21 నుంచి 17 మధ్యాహ్నం 12.18 వరకు ప్రతికూల సమయమని గ్రహించాలి.

నవంబరు : ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. ధైర్య సాహసాలతో లబ్ది కల్గును. అనవసర సంజాయిషీలు ఇవ్వవద్దు. భేషజాలకు వెళ్లవద్దు. వాగ్దానాల జోరును పెంచవద్దు. ఋణభారం తగ్గును. శాంత స్వభావంతో అనుకూలత లభించును. చర్మ సంబంధ సమస్య రాగల సూచన. కళత్ర విభేదములున్నవి. అకాలభోజనాదులచే అనారోగ్యం. వివాద అంశాలపై దృష్టి వద్దు. నవంబరు 11 మధ్యాహ్నం 11.43 నుంచి 13 సాయంత్రం 6.02 వరకు అనుకూలం కాదు.

డిశంబరు : బుద్ధిబలంతో నిర్ణయాలు తీసుకుని విమర్శలను తట్టుకుంటారు. ఆర్భాట వ్యవహారాలకు దూరంగా ఉండాలి. జీవనసరళిపై నూతన ఆలోచనలు. కుటుంబ కలతలుండవు. వ్యక్తిగత ప్రతిష్ఠలను పెంచుకుంటారు. మానసిక చింతలు తొలగును. శుభవార్తా శ్రవణం. రాజకీయ వాసులకు అనుకూలం. నూతన అగ్రిమెంట్లు ఫలిస్తాయి. స్వార్థ బుద్ధిని తగ్గిస్తారు. డిశంబరు 8 సాయంత్రం 6.28 నుంచి 10 రాత్రి 11.43 వరకు ప్రతికూల సమయంగా గ్రహించాలి.

చివరి క్షణాల్లో వివాహ అవాంతరాలకు పరిహారం

జాతక పొంతనలలో దోషాలు జరిగాయని ఆగిపోయినందువల్ల గానీ లేక వ్యక్తిగత అంశాలలో సమస్యల వలన గానీ... కారణం ఏదైనా నాల్గు క్యాటగిరిల ద్వారా నష్టపోయిన వారు మాత్రమే స్వాతి, శతభిష నక్షత్రాల మధ్యలో కర్కాటక, వృశ్చిక, మీన సంక్రాంతి రోజులలోనే పరిహారమును పాటించాలి. ఒకసారి పాటిస్తే చాలు.

అయితే స్వాతి నక్షత్రంతో గానీ, శతభిషా నక్షత్రంతో గానీ కూడిన కర్కాటక, వృశ్చిక, మీన సంక్రమణములు పనికిరావు. అందుకే సశాస్త్రీయంగా గణితం ఉన్న పంచాంగం ద్వారానే తెలుసుకొని పరిహారం పాటించండి.

సశాస్త్రీయ గణితమంటే... భారతప్రభుత్వం ఆమోదించిన దృక్ సిద్ధాంత పంచాంగము. ఈ దృక్సిద్ధాంత పంచాంగాలలో ఉండే సమయాలు ఖచ్చితములు, సశాస్త్రీయములు, ప్రామాణికములు. కనుక ఈ పంచాంగ సమయాల ప్రకారం చూసుకొనండి. మా కాలచక్రం, గ్రహభూమి, శ్రీచక్ర పంచాంగము మరియు ప్రస్తుత మీరు చూసే క్యాలండర్ దృక్సిద్ధాంత ప్రకారమే గణితము చేయబడినవని తెలియజేయు చున్నాము.

స్వాతి, శతభిషా నక్షత్రాల మధ్యలో వచ్చిన కర్కాటక లేక వృశ్చిక లేక మీనసంక్రమణ దినమున గోధుమపిండిలో(మార్కెట్‌లో లభించే గోధుమపిండి చాలు) బెల్లం కలిపిన నీటిని పోసి బాగా పిసికి పెద్ద పెద్దవిగా ఉండే ఏడు గుండ్రని రొట్టెల మాదిరిగా తయారుచేసుకోండి. ఆనాడు ఏ సమయంలో తయారుచేసిననూ ఫర్వాలేదు.

సమస్య ఉన్న వ్యక్తి మాత్రమే రొట్టెలు తయారుచేయాలని లేదు. కుటుంబ సభ్యులలో ఎవరైననూ తయారు చేయవచ్చును. ఈ రొట్టెలను కాల్చవద్దు. ఈ రొట్టెల పిండిలో నూనె, నెయ్యి, పాలు, పెరుగులాంటివి కలపవద్దు. 49 మంచి తమలపాకులను, 49 మంచి వక్కలను తీసుకొనండి. తమలపాకులకు తొడిమలను తీసివేసి ఆకులను శుభ్రం చేసుకోండి.

ప్రతి ఒక్క రొట్టెలో ఏడు తమలపాకులు ఉంచి అందులో ఏడు వక్కలు ఉంచి... రొట్టెను చాప చుట్టినట్లుగా చుట్టివేయండి. రెండువైపులా కొసలు మడవండి. ఈవిధంగా తయారైన రొట్టె పైన ఒక పేపరును చుట్టి దారంతో ప్యాక్ చేయండి. (హోటల్‌లో దోశలను ప్యాక్ చేసినవిధంగా) ఏడు రొట్టెలు 7ప్యాకింగ్‌లుగా తయారగును.

ఈ విధంగా తయారైన 7 రొట్టెలను కర్కాటక లేక వృశ్చిక లేక మీన సంక్రమణాలకు రెండవరోజు ఉదయం సముద్రానికి సమస్య ఉన్న వ్యక్తి తీసుకుని వెళ్లాలి. ఈ వ్యక్తితో పాటు తన కుటుంబసభ్యులను వెంట తీసుకుని వెళ్లవచ్చును. తనపై నిజమైన ప్రేమ, అభిమానం చూపించే వారినెవరినైననూ తీసుకుని వెళ్లవచ్చును. ఆనాడు తానుగానీ, తనవెంట వచ్చిన ఎవరూ సముద్రస్నానాలు ఆచరించవద్దు. సూర్యోదయం నుంచి మొదటి రెండు లగ్నాలలోనే అనగా మొదటి రెండుగంటలలోనే పరిహారం సముద్రంలో పాటించాలి. రెండవరోజు సముద్రానికి వెళ్లేటప్పుడు చిన్న తేనె సీసా, ఓగ్లాసు, చెంచా, మంచినీరు కూడా 7 ప్యాకెట్‌లతో పాటు తీసుకునివెళ్లేది. అనగా ఉదయం 10 గంటలలోపే ఈ పరిహారం పాటించాలని భావము. పరిహారం పాటించే స్త్రీలు ఋతుసమయంలో ఉంటే రొట్టెలు చేసే నాటికి 6వరోజుగా ఉండాలి. రొట్టెలు చేసే రోజున ప్రత్యేక ఉపవాసాలు ఏమీ లేవు. రెండవరోజున పరిహారం పూర్తయ్యేంత వరకు వ్యక్తి ద్రవపదార్థాలు మాత్రమే తీసుకొనేది. ఘనపదార్థాలు వద్దు. ఈ సముద్రానికి వెళ్లిన రోజున ప్రత్యేక శిరస్నానాలు ఏమీ అవసరం లేదు.

ఓ సంచిలో 7 రొట్టెల ప్యాకెట్‌లను ఉంచుకుని సముద్రంలో పాదాలు తడిసే నీటిలోనే తూర్పుముఖంగా నిలబడాలి. నిలబడిన తదుపరి కొన్ని అలలు వచ్చి తన పాదాలకు తగిలి వెళ్లిన తర్వాతనే సంచిలో నుంచి 1వ ప్యాకెట్‌ను తీసుకుని రెండు చేతుల మధ్య ఉంచుకొని అల కోసం ఎదురుచూస్తుండాలి.

అల వచ్చే సమయంలో ముందుకు వంగి ఆ వచ్చే నీటిలో దోసిలిని ముంచి ప్యాకెట్‌తో మరల పైకి తీసుకుని నిలబడాలి. తిరిగి అదే అల వెనుకకు పోయే సమయంలోనే చేతిలో ఉన్న ఈ ప్యాకెట్‌ను కొద్దిగా వంగి నీటిలో వేయండి. ఒకవేళ ప్యాకెట్ వేయటానికి ముందే నీరు వెనుకకు పోయిందనుకోండి ఫర్వాలేదు. రెండవ అల వచ్చి, వెనుకకు వెళ్లే సమయంలో ప్యాకెట్‌ను సముద్రనీటిలో వదలండి.

ఈవిధంగా ఒక ప్యాకెట్‌ను దోసిలిలో ఉంచుకొని తిరిగి నీటిలో నిమజ్జనం చేసే వరకు షుమారు మూడు లేక నాలుగు నిమిషాల వరకు సమయం పడుతుంది. ఆవిధంగా ఒకదాని తదుపరి ఒకటి... వరుసగా 7 ప్యాకెట్‌లను.... ఇదే పద్ధతిలోనే... అలవచ్చే సమయంలో నీటముంచి.... తిరిగి అల వెనుకకు వెళ్లేటప్పుడు నీటిలో నిమజ్జనం చేయండి.

పైవిధంగా 7 ప్యాకెట్‌లను నిమజ్జనం చేయుటకు షూమారు 20 నుంచి 30 నిముషాలు సమయం పడుతుంది. ఇంకా సమయం కూడా తగ్గవచ్చును. నిమజ్జనం చేసే సమయంలో మౌనం పాటించటం ప్రధానం. అంతేకాక నిమజ్జనం భక్తి విశ్వాసాలతోనే ఆచరించేది.

7 ప్యాకెట్‌లను నిమజ్జనం చేసిన తదుపరి.... సముద్రనీటిలోనే ఉండి భక్తితో, మనస్ఫూర్తిగా చేతులు జోడించి ఆ సముద్రునికి నమస్కరించేది. తదుపరి తూర్పుదిశలోనే ఉండి సంచిలోని గ్లాసు తీసుకుని అందులో కొద్దినీరు, తేనె వేసి చెంచాతో కలుపుకుని, ఆగ్లాసును రెండు చేతుల మధ్య దోసిలిలో ఉంచుకొని మరల జగద్రక్షకుడైన శ్రీ సూర్యనారాయణ స్వామికి వినయంతో, విధేయతతో సూర్యదేవునకు నమస్కరించి... తన భవిష్య జీవితంలో వివాహ ఘట్టం చక్కగా... సమస్యలు లేకుండా ముందుకు సాగాలని కోరుకుంటూ.... గ్లాసులోని తేనె కలిపిన నీటిని త్రాగివేసి గ్లాసును తిరిగి తెచ్చుకొనేది. గమనిక పొరపాటున చెంచాగానీ, తేనె సీసాగానీ, గ్లాసుగానీ చేయిజారి నీటిలో పడి.... తిరిగి వాటిని తీసుకొనటానికి అవకాశం ఉన్నపటికి తీసుకొనవద్దు. ఆమధ్యాహ్నం చక్కగా భోజనం చేసేది.



mohan PUBLICATIONS
www.granthanidhi blogspot in.
వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్‌కై వీక్షించండి..
www.mohanpublications.com

కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

కాలచక్రం©

జ్యోతిష రెమిడీస్ కేలండర్

పంచాంగకర్త:
శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైద్రాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ హేమలంబ నామ సంవత్సర కార్తికమాస శుక్ల ద్వాదశి బుధవారం నుంచి మార్గశిరమాస శుక్ల ఏకాదశి గురువారం వరకు

2017 NOVEMBER నవంబరు

మాసంలో అధికంగా కుజ, శనుల పరస్పర వీక్షణలున్నవి. దీని ప్రభావం ఎలా ఉంటుందో తెలుసుకోవటానికి పరిహారాలు ఆచరించటానికి www.gargeyam.com చూడండి.

పండుగలు

1. క్షీరాబ్దిద్వాదశి
2. చుల్కద్వాదశి వైకుంఠచతుర్దశి
3. త్రిపురోత్సవం, జ్వాలాతోరణం (ప్రదోషవ్యాపినీ)
4. మహాకార్తీకి
5. భానుకృత్తిక దీపపూజ
7. సంకష్టహరచతుర్ధి
9. గురుమౌఢ్యత్యాగం
14. ఉత్థానఏకాదశి
16. వృశ్చికసంక్రాంతి మాసశివరాత్రి
19. కోటిసూర్యగ్రహణ పుణ్యస్నాన ఫలదినం

SUN ఆది దుర్ము: సా4.00-4.46 రా.కా: సా4.30-6.00		**5** బ.పాడ్యమి ఉ7.39 బ.విదియ తె4.18 కృత్తిక రా10.31 వ.మ11.49-1.14	**12** బ.నవమి మ12.42 మఘ మ11.33 వ.రా7.39-9.16	**19** మార్గశిరమాసారంభం శు.పాడ్యమి రా7.14 అనూరాధ రా9.58 వ.తె4.13-6.01	**26** శు.సప్తమి ఉ9.50 ధనిష్ఠ మ3.04 వ.రా10.44-12.26
MON సోమ దుర్ము:మ12.13-12.59 మ2.29-3.15 రా.కా:ఉ7.30-9.00		**6** బ.తదియ రా12.58 రోహిణి రా7.56 వ.మ12.48-2.13 వ.రా12.58-2.24	**13** బ.దశమి మ12.25 పుబ్బ మ11.51 వ.రా7.17-8.56	**20** శు.విదియ రా9.36 జ్యేష్ఠ రా12.48 వర్జ్యం లేదు	**27** శు.అష్టమి మ11.02 శతభిషం సా4.38 వ.రా11.13-12.52
TUE మంగళ దుర్ము: ఉ8.27-9.12 రా10.35-11.25 రా.కా: మ3.00-4.30		**7** బ.చవితి రా9.51 మృగశిర సా5.30 వ.రా1.09-2.37	**14** బ.ఏకాదశి మ12.35 ఉత్తర మ12.37 వ.రా9.25-11.06	**21** శు.తదియ రా12.11 మూల రా3.51 వ.ఉ9.49-11.37 వ.రా2.03-3.51	**28** శు.నవమి మ11.24 పూర్వాభాద్ర సా5.21 వ.రా2.54-4.29
WED బుధ దుర్ము:మ11.28-12.13 రా.కా: మ12.00-1.30	**1** శు.ద్వాదశి సా5.56 పూర్వాభాద్ర ఉ7.41 వ.సా4.59-6.32	**8** బ.పంచమి రా7.03 ఆర్ద్ర మ3.22 వ.రా2.30-4.00	**15** బ.ద్వాదశి మ1.10 హస్త మ1.46 వ.రా10.17-11.59	**22** శు.చవితి రా2.54 పూర్వాషాఢ పూర్తిగా వ.మ2.42-4.31	**29** శు.దశమి ఉ10.51 ఉత్తరాభాద్ర సా5.13 వే.తె4.43-6.15
THU గురు దుర్ము:ఉ9.56-10.42 మ2.30-3.16 రా.కా:మ1.30-3.00	**2** శు.త్రయోదశి సా4.11 ఉత్తరాభాద్ర ఉ6.56 రేవతి తె5.29 వ.సా6.13-7.43	**9** బ.షష్ఠి సా4.41 పునర్వసు మ1.39 వ.రా9.14-10.46	**16** బ.త్రయోదశి మ2.09 చిత్ర మ3.18 వ.రా9.21-11.04	**23** శు.పంచమి తె5.34 పూర్వాషాఢ ఉ6.59 వ.సా4.01-5.49	**30** శు.ఏకాదశి ఉ9.26 రేవతి సా4.13 వర్జ్యం లేదు
FRI శుక్ర దుర్ము:ఉ8.25-9.11 మ12.13-12.59 రా.కా:ఉ10.30-12.00	**3** శు.చతుర్దశి మ1.46 అశ్వని రా3.29 వ.రా11.49-1.17	**10** బ.సప్తమి మ2.50 పుష్యమి మ12.26 వ.రా12.51-2.24	**17** బ.చతుర్దశి మ3.29 స్వాతి సా5.11 వ.రా11.18-1.03	**24** శు.షష్ఠి పూర్తిగా ఉత్తరాషాఢ ఉ10.03 వే.మ2.31-4.18	20. మార్గశిరమాస చంద్రోదయం 21. రబ్బీలవ్వల్‌నెలారంభం 24. సుబ్రహ్మణ్యషష్ఠి 28. శుక్రమౌఢ్యారంభం 30. మోక్షదాఏకాదశి
SAT శని దుర్ము:ఉ6.09-7.40 రా.కా:ఉ9.00-10.30	○ **4** పూర్ణిమ ఉ10.52 భరణి రా1.06 వ.మ12.08-1.34	**11** బ.అష్టమి మ1.30 ఆశ్లేష మ11.43 వ.రా11.38-1.13	● **18** కార్తికఅమావాస్యసా5.11 విశాఖ రా7.25 వ.రా11.50-1.36	**25** శు.షష్ఠి ఉ7.57 శ్రవణం మ12.49 వ.సా5.11-6.57	నవంబరు 9/10 రాత్రి 12.30గం॥లకు గురు మౌఢ్యమి త్యాగమగును. ఈ నెల 28/29 రాత్రి 12.42 గం॥లకు శుక్ర మౌఢ్యమి ప్రారంభం

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

నవంబరు శుభసమయములు

శ్రీ హేమలంబ కార్తికమాసము

01 బుధ శు.ద్వాదశి ఉత్తరాభాద్ర ఉ7.42-9.22
01 బుధ శు.త్రయోదశి ఉత్తరాభాద్ర సా6.35 -10.35
02 గురు శు.త్రయోదశి రేవతి ఉ7.04-9.18
02 గురు శు.చతుర్దశి రేవతి రా7.44-10.31
03 శుక్ర శు.చతుర్దశి అశ్వని ఉ7.00-8.24
03 శుక్ర పూర్ణిమ అశ్వని సా6.14-10.27
06 సోమ బ.తదియ రోహిణి ఉ6.48-9.02
06 సోమ బ.తదియ రోహిణి సా4.16-7.56
08 బుధ బ.పంచమి పునర్వసు సా4.08-7.03
08 బుధ బ.షష్ఠి పునర్వసు రా7.55-10.07
09 గురు బ.షష్ఠి పునర్వసు ఉ8.05 -8.51
09 గురు బ.సప్తమి పుష్యమి సా4.45-9.10
10 శుక్ర బ.సప్తమి పుష్యమి ఉ6.34-8.26
11 శని బ.నవమి మఘ సా5.45-9.58
12 ఆది బ.నవమి మఘ ఉ6.27-8.41
13 సోమ బ.ఏకాదశి ఉత్తర మ3.51-7.15
13 సోమ బ.ఏకాదశి ఉత్తర రా8.57-9.50

శ్రీ హేమలంబ మార్గశిరమాసము

19 ఆది శు.పాడ్యమి అనూరాధ సా5.13-7.14
19 ఆది శు.విదియ అనూరాధ రా7.14-9.26
23 గురు శు.పంచమి ఉత్తరాషాఢ మ1.37-2.29
23 గురు శు.పంచమి ఉత్తరాషాఢ సా5.50-6.58
24 శుక్ర శు.షష్ఠి శ్రవణం సా4.20-6.54
25 శని శు.సప్తమి ధనిష్ఠ మ1.20-5.10
26 ఆది శు.అష్టమి ధనిష్ఠ మ1.25-3.04
26 ఆది శు.అష్టమి శతభిషం సా4.45-8.58
27 సోమ శు.నవమి శతభిషం మ1.21-2.29
27 సోమ శు.నవమి శతభిషం మ3.16-4.38
29 బుధ శు.ఏకాదశి ఉత్తరాభాద్ర మ1.13-5.13
29 బుధ శు.ఏకాదశి రేవతి సా5.14-8.46
30 గురు శు.ద్వాదశి రేవతి మ11.50-1.09
30 గురు శు.ద్వాదశి అశ్వని సా4.29-8.42

Engagements

ప్రేమానురాగ బంధం పరిఢవిల్లుటకు

భార్యాభర్తలు, అన్నదమ్ములు, అక్కచెల్లెంద్రు, సంతానంతో తల్లితండ్రుల మధ్య ప్రేమానురాగ బంధం అభివృద్ధిలో ఉండి, ఎట్టి కలహాలకు దారితీయకుండా, విడిపోకుండా ఉండటానికి పాటించదగిన పరిహారముంది. ఒక గరిటెలో, ఒక చెంచా పంచదార వేసి, తక్కువ సెగతో ఉన్న పొయ్యిమీద ఉంచితే చక్కెర మాడిపోతుంది. వైజ్ఞానిక పరిభాషలో దీనినే క్యారమెల్ అంటారు. ఎక్కువగా మద్యపాన పరిశ్రమలలో ఈ క్యారమెల్‌ను ఉపయోగిస్తారు. అనగా మద్యానికి రంగు రావటానికై వాడే పదార్థాన్నే క్యారమెల్ అంటారు. ఇట్టి క్యారమెల్‌తో విజయాలను సాధించే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి.ఇట్టి అవకాశాలు ప్రత్యేక నక్షత్రాలు కలిసిన ప్రత్యేక వారాలలోనే ఉంటాయి. మరి ఆయా రోజులలో ఎలా పాటించాలో తెలుసుకోవటానికి ప్రయత్నం చేయండి. ఈ క్యారమెల్ తిలకాన్ని ఏరోజైనా, ఏ సమయంలోనైనా తయారుచేసుకోవచ్చు.

తక్కువ సెగమీద ఉంచిన పంచదార మాడిపోయే సమయంలో దించేయండి. దానిలో కొన్ని చుక్కలు నీటిని వేయండి. మాడిన పదార్థాన్ని చూపుడువ్రేలుతో త్రిప్పండి. చేతికి తిలకం లాగా అంటుకుంటుంది. ఇలా అంటుకున్న తిలకాన్ని కంఠానికి పెట్టుకోవాలి. ఎప్పుడు?

బుధవారం నాడు రాహుకాలం మధ్యాహ్నం 12గంటల నుంచి 1గంట30నిముషాల వరకు ఉంటుంది. ఈ రాహుకాల సమయంలో స్వాతి నక్షత్రం ఉండాలి. కనుక స్వాతి నక్షత్రంతో కూడిన బుధవార రాహుకాల సమయంలోనే కంఠానికి క్యారమెల్ తిలకాన్ని ధరించండి.

శుక్రవారం నాడు రాహుకాలం ఉదయం 10గంటల 30 నిముషాల నుంచి 12 గంటల వరకు ఉంటుంది. ఈ రాహుకాల సమయంలో జ్యేష్ఠ నక్షత్రం ఉండాలి. కనుక జ్యేష్ఠ నక్షత్రంతో కూడిన శుక్రవార రాహుకాల సమయంలో క్యారమెల్ తిలకాన్ని కంఠానికి పెట్టుకోండి.

శనివారం నాడు రాహుకాలం ఉదయం 9గంటల నుంచి 10గంటల 30నిముషాల వరకు ఉంటుంది. ఈ రాహుకాల సమయంలో విశాఖ నక్షత్రం ఉండాలి. కనుక విశాఖ నక్షత్రంతో కూడిన శనివార రాహుకాల సమయంలో క్యారమెల్ తిలకాన్ని కంఠానికి ధరించండి.

పై నక్షత్రాలు, పై వారాలలోని రాహుకాలలో వస్తేనే క్యారమెల్ తిలకాన్ని ధరించండి. లేనిచో ధరించవద్దు. ఒకసారి క్యారమెల్ తయారుచేసుకుంటే ఎంతకాలమైనా దాని ప్రభావం పోదు. ఎండిపోయిననూ, ఒకటి లేక రెండు నీటి బిందువులు వేసి చూపుడువ్రేలుతో రంగరిస్తే తిరిగి క్యారమెల్ తిలకం చేతికంటుకుంటుంది. ఆచరించాల్సిన ఎట్టి నియమాలు లేవు. ఉపవాస దీక్షలు లేవు. ఋతుస్త్రీలు ధరించకూడదు. ధరించిన పిదప ఋతుమతైనచో కడిగేసుకోండి.



కుంభరాశి



శ్రీ దుర్ముఖి : ఆదాయం:8, వ్యయం:8, రాజ్యపూజ్యం:3, అవమానం:5

శ్రీ హేమలంబ: ఆదాయం:14, వ్యయం:14, రాజ్యపూజ్యం:6, అవమానం:1

జనవరి : తోబుట్టువులతో మాటపట్టింపులు. అవినీతి కార్యాలను వ్యతిరేకించలేరు. ఆహారవిహారాలలో ఆనందంగా సాగుదురు. మాసాంతంలో సంకటాలు అధికము. నిందలు, విమర్శలు పెరుగును. వ్యూహాత్మక ఆలోచనలు చేయలేరు. భూలావాదేవీలు వాయిదా పడును. సంతాన సమస్యలు తగ్గును. ఆదాయం పెరుగును. ప్రశంసలకు, ఆర్భాటాలకు ప్రాధాన్యత వద్దు. జనవరి 15 ఉదయం 5.38 నుంచి 19 మధ్యాహ్నం 3.54 వరకు వ్యతిరేకము.

ఫిబ్రవరి: శరీరానికి వైద్యసేవలవసరము. మాసం మధ్యలో మిత్రబేధములు కలవు. హామీలు నెరవేర్చగలరు. వివాదాంశాలు తొలగును. స్పెక్యులేషన్ రాణించును. ఋణదాతల నిర్ణయాలను శిరసావహిస్తారు. మాసాంతంలో ఊహించని ఖర్చులు పెరుగును. కీలక నిర్ణయాలలో ప్రధానపాత్ర పోషిస్తారు. ఫిబ్రవరి 13 మధ్యాహ్నం 3.13 నుంచి 15 అర్ధరాత్రి 12.36 వరకు అనుకూల సమయం కాదని భావించాలి.

మార్చి : వ్యక్తిగత ప్రతిష్ఠలకు వెళ్లుటచే ఖర్చులు పెరుగును. మాసం మధ్యలో మనఃక్లేశములు. తోబుట్టువులు సహకరించలేరు. కుటుంబ నిర్ణయాలు వ్యతిరేకములు. భాగస్వామ్య నిర్ణయాలలో లోపాలు. అవివాహితులకు స్వల్ప సమస్యలు. 3వవారంలో క్షమాపణలు అధికము. సంయమనం పాటించి మాసాంతంలో విజయం సాధిస్తారు. మార్చి 12 రాత్రి 11.56 నుంచి 15 ఉదయం 9.11 వరకు ప్రతికూల సమయం.

ఏప్రిల్ : స్వయంరంగాల వారికి విజయప్రాప్తి. అలౌకిక విషయాలపై ఆసక్తి పెరుగును. శుభకరచర్చలచే లబ్ధి. వ్యక్తిగత ప్రతిష్ఠలచే ధనవ్యయం. కళత్రభోగం పరిధ విల్లును. స్పెక్యులేషన్‌లో స్వల్ప లాభం. భాగస్వామ్య నిర్ణయాలలో మార్పులధికం. మనో సంకటాలు తగ్గును. అంచనాలు వాస్తవరూపం దాల్చవు. ఏప్రిల్ 9 ఉదయం 6.53 నుంచి 11 సాయంత్రం 4.40 వరకు ముఖ్యఅంశాలలో జాగ్రత్తలు తీసుకోవాలి.

మే : రహస్య మంతనాలు తగ్గించాలి. సంతానానికి సహాయం అందిస్తారు. మాసం మధ్యలో హడావుడి ప్రయత్నాలు. రాజీధోరణితో వెళ్లుట ఉత్తమం. పరిష్కారం కాని సమస్యకు మోక్షం కల్గును. సోదరులతో చికాకులున్నవి. చంచలత్వం తగ్గించుకోండి. ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాలి. మే 6 మధ్యాహ్నం 12.33 నుంచి 8 రాత్రి 10.53 వరకు కీలకనిర్ణయాలలో ఆచితూచి వ్యవహరించాలి.

జూన్ : విశేష వ్యక్తుల పరిచయాలు పెరుగును. అవివాహితులకు శుభవార్తలు. బంధువులతో ఐక్యత పెరిగి ఆదాయం పెరుగును. శత్రువర్గీయులను తక్కువ అంచనా వేయవద్దు. శారీరక అలసట పెరుగును. నేత్ర దంత రుగ్మతలు ఏర్పడు సూచన. రెండవ పక్షంలో వ్యూహాత్మకంగా పావులు కదపాలి. జూన్ 2 సాయంత్రం 6.22 నుంచి 4 రా.తె 4.36 వరకు తిరిగి 29 రాత్రి 1.37 నుంచి జూలై 2 ఉదయం 10.55 వరకు ప్రతికూల సమయమని భావించాలి.

జూలై : కీలక నిర్ణయాలలో ముఖ్య పాత్రధారిగా వద్దు. గౌరవమర్యాదలను కాపాడు కుంటారు. సాత్వికత్వం, చలాకీతనం, చిరుమందహాసాలతో ఇతరులను ఆకర్షి స్తారు. ఋణ బాధలుండవు. పెద్ద వ్యక్తుల పరిచయాలకై శ్రద్ధ చూపిస్తారు. రహస్య సమాచారాన్ని సేకరిస్తారు. ఎదుటివారిపై ఆగ్రహావేశాలు తగ్గిస్తారు. కళత్రంచే ఖర్చులధికం. స్థానచలన ఆశలు నిరాశలగును. జూలై 27 ఉదయం 10.28 నుంచి 29 సాయంత్రం 6.32 వరకు అనుకూల సమయం కాదు.

ఆగస్టు : భూ లావాదేవీలు ఫలించను. శత్రుపీడ తగ్గును. ఆర్థిక విషయాలలో హామీలు ఇవ్వవద్దు. కార్యసిద్ధికి ఆటంకములున్నవి. దూర ప్రయాణాలు రద్దగును. పరనిందారోపణలచే సమస్యలున్నవి. కల్మష అంశాలకు దూరంగా ఉండాలి. అనవసర పైరవీలచే లబ్ధి తగ్గును. రాజకీయ వాసులకు సమస్యలు పెరుగును. స్వవృత్తుల వారికి మేలైన వార్తలచే విజయప్రాప్తి. ఆగస్టు 23 రాత్రి 8.03 నుంచి 25 రాత్రి 3.14 వరకు అన్నీ అంశాలలో జాగ్రత్తలు తీసుకోవాలి.

సెప్టెంబరు : కపటస్వభావులు తరచూ ఎదురగుదురు. ధర్మావేశం అనుకూలం కాదు. విధి విధానాలలో అధిక మార్పులు. వ్యూహాత్మక నిర్ణయాలను తీసుకోలేరు. వాగ్ధోరణిని అదుపు చేయండి. సంతానసౌఖ్యం కల్గును. స్నేహసంబంధాలు పెరుగును. ఆర్థిక చిక్కులు తగ్గును. ఆచితూచి సంభాషించినందున ముఖ్య వ్యవహారాలలో కార్యసిద్ధి. సెప్టెంబరు 19 రా.తె 5.01 నుంచి 22 మధ్యాహ్నం 12.06 వరకు వ్యతిరేక సమయంగా భావించాలి.

అక్టోబరు: ఆర్థికచిక్కులు, విసుగు, ఆందోళన పెరుగును. దైవకార్యాచరణపై ఆసక్తి చూపుదురు. పరుపు, ప్రతిష్ఠలకు భంగకరం. ఉద్యోగాదులలో ప్రతికూలతలు స్వల్పంగా పెరుగును. స్థిరాదాయం మందగించును. మాసాంతంలో కుటుంబకలతలు సర్దుమణుగును. వివేకంతో అన్నీ అంశాలు గమనిస్తూ, పిత్రార్జిత అంశాలపై దృష్టి అధికం చేయాలి. పాలనా శక్తులు తగ్గును. అక్టోబరు 17 మధ్యాహ్నం 12.18 నుంచి 19 రాత్రి 8.03 వరకు ఆవేశాలకు లోనుకాకుండా నిర్ణయాలు దాటవేసే ధోరణిలో ఉండాలి.

నవంబరు : శత్రువర్గ వైషమ్యాల బెడద ఉంది. అసత్య ఆరోపణలు చేయవద్దు. శుభకార్యా చరణకు అనుకూలం. చేసిన తప్పును కప్పిపుచ్చవద్దు. ప్రధాన శత్రువులు ఆరాతీసి పరువు తీస్తారు. కంఠం నుంచి ఉదరం వరకు సమస్యలున్నవి. మిత్ర శత్రుత్వాలు గమనించి రెండవ పక్షంలో నిర్ణయాలు తీసుకోవాలి. సాహస ప్రయత్నాలతో ధననష్టం. స్వీయకల్పనాశక్తి పెంచండి. నవంబరు 13 సాయంత్రం 6.02 నుంచి 15 రాత్రి 2.32 వరకు ప్రతికూల సమయమని గ్రహించాలి.

డిశంబరు : గుప్త సమాచారాన్ని సేకరిస్తారు. శుభసంకేతాలు అందును. ఆర్థికమాంద్యం ఉండదు. ఆత్మవిశ్వాసం పెరుగును. శత్రువులపై విజయం సాధిస్తారు. ముఖ్య ప్రయాణాలు లాభించును. స్వవృత్తుల వారికి ఆశాజనకం. ఉద్రిక్తతలకు వెళ్లకండి. కాలిపిక్కలకు రుగ్మత ఏర్పడును. మాసాంతంలో చేదు అనుభవాలుండి సృజనాత్మక శక్తి తగ్గును. నూతన ఆలోచనలు చేయవద్దు. డిశంబరు 10 రాత్రి 11.43 నుంచి 13 ఉదయం 8.08 వరకు సమయం వ్యతిరేకమని భావించాలి.

వధూవరుల వివాహ పొంతనలకు జన్మనక్షత్ర ప్రకారం అనుకూలమైన నక్షత్రాలు

అశ్వని	భరణి	★ కృత్తిక 1వపాదం	మఘ	పుబ్బ	★ ఉత్తర 1వపాదం
భరణి పుబ్బ పూర్వాషాఢ కృత్తిక ఉత్తర1(సింహం) ఉత్తరాషాఢ మృగశిర అశ్వని చిత్ర3,4 (తుల) ధనిష్ఠ ఆర్ద్ర స్వాతి శతభిషం పుష్యమి ఉత్తరాభాద్ర ఆశ్లేష రేవతి	కృత్తిక ఉత్తర1(సింహం) ఉత్తరాషాఢ రోహిణి శ్రవణం ఆర్ద్ర స్వాతి శతభిషం పునర్వసు విశాఖ 1,2,3 (తుల) పూర్వాభాద్ర ఆశ్లేష రేవతి అశ్వని మఖ మూల	రోహిణి శ్రవణం మృగశిర చిత్ర3,4 (తుల) ధనిష్ఠ పునర్వసు విశాఖ 1,2,3 (తుల) పూర్వాభాద్ర పుష్యమి ఉత్తరాభాద్ర అశ్వని మఖ మూల భరణి పుబ్బ పూర్వాషాఢ	భరణి పుబ్బ పూర్వాషాఢ కృత్తిక ఉత్తర ఉత్తరాషాఢ1 (ధనస్సు) ఆర్ద్ర మృగశిర చిత్ర స్వాతి ధనిష్ఠ3,4 (కుంభం) శతభిషం పుష్యమి అనూరాధ ఆశ్లేష జ్యేష్ఠ రేవతి	ఉత్తర కృత్తిక రోహిణి హస్త ఉత్తరాషాఢ1(ధనస్సు) శతభిషం ఆర్ద్ర స్వాతి అశ్వని పునర్వసు విశాఖ జ్యేష్ఠ పూర్వాభాద్ర1,2,3(కుంభం) మూల ఆశ్లేష మఘ పుబ్బ	హస్త రోహిణి మృగశిర చిత్ర ధనిష్ఠ3,4 (కుంభం) మూల పునర్వసు విశాఖ అశ్వని పుష్యమి పూర్వాభాద్ర1,2,3 (కుంభం) అనూరాధ మఖ భరణి పుబ్బ పూర్వాషాఢ
★ కృత్తిక 2,3,4 పాదాలు	**రోహిణి**	**★ మృగశిర 1,2 పాదాలు**	**★ ఉత్తర 2,3,4 పాదాలు**	**హస్త**	**★ చిత్ర 1,2 పాదాలు**
రోహిణి హస్త శ్రవణం మృగశిర చిత్ర1,2 (కన్య) ధనిష్ఠ పునర్వసు విశాఖ4 (వృశ్చికం) పూర్వాభాద్ర పుబ్బ పుష్యమి అనూరాధ భరణి ఉత్తరాభాద్ర అశ్వని మఖ	మృగశిర చిత్ర1,2(తుల) ధనిష్ఠ ఆర్ద్ర శతభిషం కృత్తిక పుష్యమి అనూరాధ రోహిణి ఉ.భాద్ర రేవతి ఆశ్లేష జ్యేష్ఠ భరణి పుబ్బ ఉత్తర ఉత్తరాషాఢ 2,3,4 (మకరం)	ఆర్ద్ర శతభిషం పునర్వసు విశాఖ4 (వృశ్చికం) శ్రవణం పూర్వాభాద్ర ఆశ్లేష జ్యేష్ఠ రేవతి అశ్వని మఖ ఉత్తర కృత్తిక ఉత్తరాషాఢ2,3,4 (మకరం) రోహిణి హస్త	హస్త రోహిణి శ్రవణం మృగశిర చిత్ర పునర్వసు ధనిష్ఠ1,2 (మకరం) విశాఖ పూర్వాభాద్ర4 (మీనం) పుబ్బ పుష్యమి మఖ అనూరాధ మూల ఉత్తరాభాద్ర పూర్వాషాఢ	మృగశిర చిత్ర ధనిష్ఠ1,2 (మకరం) ఆర్ద్ర స్వాతి హస్త పుష్యమి అనూరాధ రేవతి ఉత్తరభాద్ర ఆశ్లేష జ్యేష్ఠ పుబ్బ పూర్వాషాఢ ఉత్తర ఉ.షాఢ కృత్తిక2,3,4 (వృషభం)	స్వాతి ఆర్ద్ర విశాఖ పునర్వసు పూర్వాభాద్ర4 (మీనం) రేవతి ఆశ్లేష జ్యేష్ఠ మూల మఖ ఉత్తర ఉత్తరాషాఢ కృత్తిక2,3,4 (వృషభం) రోహిణి హస్త శ్రవణం చిత్ర
★ మృగశిర 3,4 పాదాలు	**ఆర్ద్ర**	**★ పునర్వసు 1,2,3 పాదాలు**	**★ చిత్ర 3,4 పాదాలు**	**స్వాతి**	**★ విశాఖ 1,2,3 పాదాలు**
ఆర్ద్ర స్వాతి శతభిషం పునర్వసు విశాఖ1,2,3(తుల) పూర్వాభాద్ర ఆశ్లేష రేవతి అశ్వని మఖ మూల ఉత్తర కృత్తిక ఉత్తరాషాఢ1 (ధనస్సు) రోహిణి హస్త	పునర్వసు విశాఖ1,2,3(తుల) ఆర్ద్ర పూర్వాభాద్ర పుష్యమి ఉత్తరాభాద్ర అశ్వని మృగశిర మఖ మూల భరణి పుబ్బ హస్త పూర్వాషాఢ రోహిణి చిత్ర ధనిష్ఠ3,4 (కుంభం)	పుష్యమి ఉత్తరాభాద్ర ఆశ్లేష రేవతి భరణి పుబ్బ పూర్వాషాఢ కృత్తిక ఉత్తర ఉత్తరాషాఢ1 (ధనస్సు) చిత్ర మృగశిర ధనిష్ఠ3,4(కుంభం) ఆర్ద్ర స్వాతి శతభిషం	స్వాతి ఆర్ద్ర శతభిషం పునర్వసు ఆశ్లేష విశాఖ పూర్వాభాద్ర1,2,3 (కుంభం) జ్యేష్ఠ అశ్వని మఖ మూల ఉత్తర ఉత్తరాషాఢ కృత్తిక1 (మేషం) హస్త శ్రవణం చిత్ర	విశాఖ పునర్వసు హస్త ధనిష్ఠ మృగశిర3,4 (మిధునం) పూర్వాభాద్ర1,2,3 (కుంభం) పుబ్బ అశ్వని పుష్యమి మఖ అనూరాధ శ్రవణం మూల పూర్వాషాఢ భరణి చిత్ర	పుష్యమి అనూరాధ ఆశ్లేష జ్యేష్ఠ భరణి పుబ్బ స్వాతి పూర్వాషాఢ కృత్తిక1 (మేషం) ఉత్తర ఉత్తరాషాఢ ధనిష్ఠ చిత్ర మృగశిర3,4 (మిధునం) శతభిషం ఆర్ద్ర
★ పునర్వసు 4వ పాదం	**పుష్యమి**	**ఆశ్లేష**	**★ విశాఖ 4వ పాదం**	**అనూరాధ**	**జ్యేష్ఠ**
పుష్యమి అనూరాధ స్వాతి ఉత్తరాభాద్ర ఆశ్లేష జ్యేష్ఠ రేవతి భరణి పుబ్బ కృత్తిక ఉత్తర ఉత్తరాషాఢ2,3,4 (మకరం) మృగశిర చిత్ర ధనిష్ఠ1,2 (మకరం) ఆర్ద్ర	ఆశ్లేష జ్యేష్ఠ రేవతి అశ్వని మఘ కృత్తిక ఉత్తర పుష్యమి ఉత్తరాషాఢ 2,3,4 (మకరం) రోహిణి హస్త శ్రవణం ఆర్ద్ర స్వాతి పునర్వసు విశాఖ పూర్వాభాద్ర4 (మీనం)	మఘ అశ్వని భరణి పుబ్బ రోహిణి హస్త శ్రవణం చిత్ర పునర్వసు విశాఖ పుష్యమి పూర్వాభాద్ర4 (మీనం) మృగశిర ధనిష్ఠ1,2(మకరం) అనూరాధ ఉత్తరాభాద్ర	అనూరాధ పుష్యమి రేవతి ఉత్తరాభాద్ర పుబ్బ ఆశ్లేష చిత్ర జ్యేష్ఠ పూర్వాషాఢ ఉత్తర స్వాతి విశాఖ ఉత్తరాషాఢ శతభిషం ధనిష్ఠ కృత్తిక2,3,4 (వృషభం) మృగశిర1,2 (వృషభం)	ఆశ్లేష జ్యేష్ఠ రేవతి మఖ మూల కృత్తిక2,3,4(వృషభం) స్వాతి ఉత్తర ఉత్తరాషాఢ రోహిణి హస్త విశాఖ శ్రవణం శతభిషం పూర్వాభాద్ర పునర్వసు (కర్కా) అనూరాధ	మూల మఖ పుబ్బ అనూరాధ పూర్వాషాఢ రోహిణి హస్త చిత్ర శ్రవణం మృగశిర1,2 (వృషభం) ధనిష్ఠ విశాఖ పుష్యమి పునర్వసు4 (కర్కాటకం) పూర్వాభాద్ర ఉత్తరాభాద్ర

రోహిణి, ఆర్ద్ర, పుష్యమి, మఘ, విశాఖ, శ్రవణం, ఉత్తరాభాద్ర, రేవతి అను 8 నక్షత్రములు వివాహాలలో స్త్రీ, పురుషులకు ఒకే నక్షత్రమైనచో శుభప్రదమే కానీ అశుభము కాదు. కనుక పై 8 నక్షత్రముల వారు ఆ నక్షత్ర జాతకులని వివాహం చేసుకొనవచ్చును. అశ్వని, కృత్తిక, మృగశిర, పునర్వసు, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్ర, అనూరాధ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ అను 11 నక్షత్రములు స్త్రీ, పురుషులకు ఒకే నక్షత్రమైనచో మధ్యమ ఫలప్రదమే కానీ నింద్యము కాదు. భరణి, ఆశ్లేష, స్వాతి, జ్యేష్ఠ, మూల, ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర అను 8 నక్షత్రములు స్త్రీ, పురుషులకు ఒకటైనచో వివాహము చేయరాదు.

కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

MOHAN PUBLICATIONS

www.granthanidhi blogspot in.

వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్‌కై వీక్షించండి..

www.mohanpublications.com

కాలచక్రం©

జ్యోతిష రెమిడీస్ కేలండర్



పంచాంగకర్త:

శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైదరాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ హేమలంబ నామ సంవత్సర
మార్గశిరమాస శుక్ల ద్వాదశి
శుక్రవారం నుంచి పుష్యమాస
శుక్ల త్రయోదశి ఆదివారం వరకు

2017
DECEMBER డిశంబరు

మాసమంతా తులారాశిలో కుజ,గురుల కలయిక... ధనస్సు రాశిలో 2వ పక్షం రవి,శనుల కలయికతో గ్రహస్థితులు వ్యతిరిక్తంగా ఉన్నవి. వివరాలకై www.gargeyam.com చూడండి

SUN ఆది దుర్ము: సా4.01-4.45 రా.కా: సా4.30-6.00	31 శు.త్రయోదశి మ3.28 రోహిణి సా5.54 వ.ఉ10.49-12.14 వ.రా10.48-12.12	○ 3 పూర్ణిమ రా9.17 కృత్తిక ఉ9.21 రోహిణి తె6.22 వ.రా11.22-12.46	10 బ.అష్టమి రా1.11 పూర్వఫల్గుణిసా5.35 వ.రా12.57-2.36	17 బ.చతుర్దశి ఉ9.29 జ్యేష్ఠ పూర్తిగా వ.ఉ10.30-12.17	24 శు.షష్ఠి రా1.54 శతభిషం రా11.46 శేషవర్జ్య ఉ7.16వరకు వ.తె6.32 లగాయితు
